వాస్తు
నీ వాకిటిలోనికి వచ్చేస్తా!
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 3 పేజీలు: 8+16 వెల: 6.50



హైకోర్టు పిపిగా పల్లె నాగేశ్వరరావు 3లో

ఇడి సమన్లను మళ్లీ తిరస్కరించిన కేజ్రీవాల్ 5లో




## కేన్సర్ కలవరం.. భారత్‌లో 14 లక్షలు పైగా కొత్త కేసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** భారత్‌లో 2022 క్యాన్సర్‌కు సంబంధించిన 14 లక్షలకు పైగా కొత్త కేసులు నమోదైనట్లు 'డబ్ల్యూహెచ్‌వో' గణాంకాలు చెబుతున్నాయి. అదే ఏడాదిలో ఈ వ్యాధి కారణంగా 9లక్షల మంది పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తేలింది. మెత్తం కేసుల్లో రొమ్ము క్యాన్సర్లు ఎక్కువగా(1.92)గా వెలుగు చూశాయి. మరోవైపు ..ప్రపంచవ్యాప్తంగా రెండు కోట్ల కేసుల నమోదు కాగా, 97 లక్షల మరణాలు సంభవించాయి. భారత్‌లో పురుషుల్లో పెదవి,నోరు, ఊపిరి తిత్తులు అన్నవాహిక క్యాన్సర్లు ఎక్కువగా నమోదయ్యాయి. మహిళల విషయంలో రొమ్ము, గర్భాశయ ముఖద్వారా (సర్వైకల్), అండాశయానికి సంబంధించినవి అధికంగా వెలుగు చూశాయి. అత్యధిక మరణాలకూ ఈ రకాలే కారణమైనట్లు డబ్ల్యూహెచ్‌వోకు చెందిన 'ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్‌రీసెర్చ్ ఆన్ కాన్సర్ అంచనావేసింది. దేశంలో 75 ఏళ్లలోపు వారు ఈ వ్యాధి బారిన పడే ప్రమాద 10.6 శాతంగా తేలింది. మరణాల ముప్పు7.2గా నమోదైంది. ప్రపంచ వ్యాప్తంగా 20 శాతం, 9.6శాతంగా ఉన్నాయి.ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురిలో ఒకరు దీని బారిన పడే అవకాశం ఉంది. తొమ్మిది మంది పురుషుల్లో ఒకరు ,12 మంది మహిళల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా మూడింట రెండొంతుల కొత్త కేసులకు, మరణాలకు ప్రధానంగా 10రకాలే కారణమయ్యాయి. మొత్తం దేశాల్లో 185దేశాల్లో 36 రాకల కాన్సర్ల డేటాను ఐఏఆర్‌సీ విశ్లేషించింది. ప్రపంచ వ్యాప్తంగా ఊపిరి తిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా సంభవించాయి. మొత్తం కొత్త కేసుల్లో ఇవే 12.4 శాతం మరణంలో 19శాతం. కొత్త కేసులో 11.6శాతం తో రెండోస్థానం రొమ్ము క్యాన్సర్ ఉంది.

## 8నుంచి అసెంబ్లీ!



### ఆదివారం జరిగే కేబినెట్ భేటీలో నిర్ణయం

### మరో రెండు గ్యారెంటీలు, కులగణనను కూడా ఆమోదించే అవకాశం

### 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్!

**హైదరాబాద్,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఆదివారం నాడు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు మంత్రి మండలి డేట్ ఫిక్స్ చేయనున్నది. అదేవిధంగా మరో రెండు గ్యారెంటీలపై క్యాబినెట్ ఆమోదం తెలపనున్నది. ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం కానున్నది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం 6వ అంతస్థులోని సమావేశ మందిరంలో జరగనున్న సమావేశాల్లో శాసనసభ బడ్జెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకోను న్నారు. అయితే ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావే శాలకు వీలుగా ఈనెల 8నుంచి ఐదారు రోజుల పాటు సమావేశాలను నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నది. 8న తొలిరోజు ఉభయ సభల నుద్దేశించి గవర్నర్ ప్రసంగం, మరునాడు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చ జరపనున్నారు. 10న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి మరునాడు సెలవును ఇవ్వనున్నట్లు సమాచారం. కులగణనకు వీలుగా బిల్లుతోపాటు పలు ఆర్డినెన్‌లకు అవకాశం ఉంది. ఆ తర్వాత ఐదారు రోజులు సభను నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉంది. ఆదివారం క్యాబినెట్ సమావేశమై తాత్కాలిక బడ్జెట్‌కు ఆమోదంతోపాటు కులగణనకు ఆమోదం తెలపనుంది. సామాజిక, ఆర్థిక, విద్య, కుల సర్వే పేరుతో నిర్వహించాలని భావిస్తున్న ఈ గణనకు మంత్రిమండలి ఆమోదం తప్పనిసరి. ఆ తర్వాత అసెంబ్లీలో ప్రకటన చేయనున్నారు. ఈ సర్వేకు కమిటీ ఏర్పాటు, విధివిధానాలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. తద్వారా బీసీల రిజర్వేషన్లు 23నుంచి 42 శాతం పెంచేలా ప్రభుత్వం కార్యాచరణ చేయనుంది.
పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ఈనెల రెండో వారం తర్వాత ఎప్పుడైనా విడుదల కావొచ్చున్న ఊహాగానాల నేపథ్యంలో >>2

# మా సర్కార్‌ను కూల్చలేరు



శుక్రవారం ఇంద్రవెల్లి సభలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

### ఇంద్రవెల్లి ఎన్నికల శంఖారావ సభలో సిఎం రేవంత్

### గత ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్ల అప్పు మిగిల్చింది

### 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం

### రాంజీగోండ్ పోరాట స్ఫూర్తి మాకు ఆదర్శం: సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఫిబ్రవరి2:** త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంద్రవెల్లినుంచి ఎన్నికల శంఖారావం పూరించారు. పార్లమెంట్ నియోజకవర్గాల పర్యటనలో భాగంగా తొలి సభను ఇంద్రవెల్లి నుంచే రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ పునర్నిర్మాణ సభ'లో రేవంత్‌రెడ్డి పాల్గొని సమర శంఖం పూరించారు. ఇంద్రవెల్లి సభా వేదికగా ప్రసం గించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. అందినకాడికి దోచుకుని... కాంగ్రెస్ ప్రభుత్వానికి నిధులు లేకుండా చేశారని ఆరోపించారు. రూ.7లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా కెసిఆర్ కుటుంబం మిగిల్చిందని దుయ్యబట్టారు.
కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణను విధ్వంస రాష్ట్రంగా మార్చారని, బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు తెచ్చిందన్నారు. కెసిఆర్ కుటుంబం కోసమే రాష్ట్రం వచ్చిందా? అని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పేరుతో రూ.40వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యోగులకు మాత్రం మొండిచేయి చూపిన కెసిఆర్... తన బిడ్డ కవితను ప్రజలు ఓడించినా ఎమ్మెల్సీతో ఉద్యోగం ఇచ్చారంటూ తీవ్ర విమర్శలు చేశారు. మూడు నెలల్లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సిఎం అవుతారని కొందరు అంటున్నారని, ఎవడ్రా ప్రభుత్వాన్ని కూల్చేది? ఇదేమైనా మీరు దోపిడి చేసిన లక్ష కోట్ల కాళేశ్వరం కూలినట్లు అనుకున్నారా? ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తే ప్రజలు బోర్లా పడుకోబెట్టి తొక్కుతరు అని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలను నట్టేట ముంచిన కెసిఆర్‌కు ముఖ్యమంత్రి పదవి కాదు కదా... మంత్రి పదవి కూడా రాదన్నారు.
'ఇంద్రవెల్లి మట్టికి గొప్పదనం ఉంది. ఇక్కడ వేసే ప్రతి అడుగులో పోరాట పటిమ ఉందని, చరిత్ర పుటలో పౌరుషం గురించి చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నామన్నారు. అమరవీరుల స్థూపం సాక్షిగా కెసిఆర్ పాలనను అంతం చేశామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలను దత్తత తీసుకుంటామన్నారు. >>2

## మేడిగడ్డ బ్యారేజిపై హైకోర్టులో విచారణ

### రాష్ట్ర ప్రభుత్వానికి రెండు వారాల గడువిచ్చిన కోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 , ప్రభాతవార్త :** మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు రెండు వారాలు గడువు ఇచ్చింది. తదుపరి విచారణను 2 వారాలు వాయిదా వేసింది. రూ. వేల కోట్లు వెచ్చించి నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)తో విచారణకు ఆదేశించాలని అభ్యర్థిస్తూ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి నిరంజన్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై శుక్ర వారం ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా కౌంటర్ విషయం ధర్మాసనం ప్రభుత్వాన్ని >>2

## నాణ్యతాలోపం.. బాధ్యతారాహిత్యం!

# మేడిగడ్డ లో 'గుట్టు'!



### అసెంబ్లీకి నివేదిక సమర్పించనున్న విజిలెన్స్ అధికారులు

### కాఫర్‌డ్యామ్ శిథిలాలు ఎందుకు తొలగించలేదు?

### కొట్టుకువచ్చిన ఆ సిమెంట్ దిమ్మలేమిటి?

### ఉపగ్రహ ఛాయా చిత్రాలతో సిద్ధమవుతున్న నివేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ వైఫల్యాలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారగణం మధ్యంతర నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టడానికి వీలుగా తయారు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. నేషనల్ రిమోట్ సైన్సింగ్ సహకారంతో ఉపగ్రహ ఛాయా చిత్రాలతో కాఫర్ డ్యామ్ శిథిలాలు తొలగించకుండా నిర్మాణ సంస్థ బాధ్యతరాహిత్యంగా వ్యవహరించడం నీటి పారుదల శాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే భారీ లిఫ్ట్ ఇరిగేషన్ పేకమేడలా కుప్పకూలిపోయే దశకు వచ్చిందని విజిలెన్స్ అధికారులు మధ్యంతర నివేదిక సిద్ధంచేసి అసెంబ్లీకి అందించబోతున్నారని విశ్వసనీయంగా తెలిసింది. 2023 అక్టోబర్ 21 సాయంత్రవేళలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో భాగమైన మేడిగడ్డ లక్ష్మీబ్యారేజిలో ఒక్కసారి ప్రేళ్ళుతో ఏడోబ్లాక్‌లోని 19పియర్ కుంగిపో యింది. ఏడో బ్లాక్‌లోని 19,20,21 పియర్స్‌కు పగుళ్లు వచ్చాయని దీనికి కారణం ఏదైనా విద్రోహ చర్యకావ్చొని కాళేశ్వరం ఇంజనీర్లు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్టోబర్ 24 జాతీయ ఆనకట్టల భద్రతల ప్రాధికార సంస్థ అధికారులు సందర్శించి నిర్మాణ, నిర్వహణ వైఫల్యం కారణంగానే బ్యారేజిలో ఏడో బ్లాక్‌లో కుంగుబాటు జరిగిందని డ్యామ్ డిజైన్ 18రకాల అంశాలు కావాలని కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్ అధికారులను కోరారు. కానీ తెలంగాణ ఇరిగేషన్ శాఖ అధికారులు అరకొర సమాచారం కేంద్రప్రభుత్వ ఏజన్సీ ఎన్‌డిఎస్‌ఏకు అందజే సింది. ఎన్‌డిఎస్‌ఏ అధికారులు నవంబర్ 1తేదిన ఇచ్చిన నివే >>2



## హైదరాబాద్‌లో జార్ఖండ్ ఎమ్మెల్యేలు

### కాంగ్రెస్ క్యాంప్ రాజకీయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి2:** జార్ఖండ్ కొత్తముఖ్యమంత్రిగా చంపాయ్ సోరెన్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఈనెల ఐదో తేదీన అక్కడ అసెంబ్లీలో బల పరీక్షను ఎదుర్కోనున్నారు. ఈ నేపథ్యంలో జెఎంఎం, కాంగ్రెస్‌కు చెందిన 43 మంది ఎమ్మెల్యేలతో చంపాయ్ క్యాంప్ రాజకీయాలకు తెరతీశారు. అధికార జెఎంఎం కూటమిలో కాంగ్రెస్ కూడా ఉండటంతో ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు తరలించారు. ఎమ్మెల్యేలు బేగంపేట ఎయిర్‌పోర్టులో దిగారు. రెండు ప్రత్యేక విమానాల్లో బేగంపేటకు చేరుకున్నారు. జార్కండ్ ఎమ్మెల్యేలు వీరికి తెలంగాణ కాంగ్రెస్ నేతలు, మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ స్వాగతం పలికారు. అనంతరం జార్కండ్ ఎమ్మెల్యేలను బేగంపేటనుంచిశామీర్‌పేటలోని రిసార్ట్స్‌కు తరలించారు. శామీర్‌పేట్‌లోని లియోనియో హోటల్, గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో జార్ఖండ్ ఎమ్మెల్యేలకు వసతి ఏర్పాటు చేశారు. కాగా, ఇక్కడకు వచ్చిన ఎమ్మెల్యేలు చేజారకుండా కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసు >>2


ఢిల్లీలో ఆప్, బిజెపి పోటాపోటీ నిరసనలు 5


## ఎసిబి కస్టడీలో శివబాలకృష్ణ

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన నేరంపై అరెస్టయిన హెచ్‌ఎండిఎ మాజీ అధికారి శివ బాలకృష్ణ మూడవ రోజు ఎసిబి కస్టడీ శుక్రవారం ముగిసింది. ఉదయం పది గంటల సమయంలో ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైల్లో వున్న శివబాలకృష్ణను తమ అదుపులోకి తీసుకుని ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించిన తరువాత బంజారా హిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి తరలించారు. అనంతరం అతన్ని సాయంత్రం ఐదు గంటల వరకు ఎసిబి అధికారులు నిందితుడి న్యాయవాది సమక్షంలో విచారించారు. దీని తరువాత తిరిగి వైద్య పరీ >>2



శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన సిపిఐ జాతీయ సభలో ప్రసంగిస్తున్న డి. రాజా

## అధ్యక్ష తరహా పాలనకు ప్రధాని మోడీ కుట్ర

### కార్పొరేట్ కంపెనీల కోసమే కేంద్రం పనిచేస్తోంది..

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని అంతమొందించి, ఏకస్వామ్య ఫాసిస్టు, నియంతృత్వ వ్యవస్థను తీసుకువచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా విమర్శించారు. అధ్యక్ష తరహా పరిపాలన దిశగా ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే నినాదాన్ని తెరపైకి తీసుకువస్తున్నారని కొందరు సందేహిస్తున్నారని అన్నారు. త్వరలోనే జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారతదేశాన్ని ఇజెపి ప్రభుత్వం నుండి విముక్తి కల్పించడమే లక్ష్యమని ప్రకటించారు. మరోసారి మోడీ అధికారంలోకి వస్తే దేశం, దేశ భవిష్యత్తు ఏమవుతుందో అనే ఆందోళన నెలకొందని.. అందుకే ఇండియా కూటమిలో సిపిఐ భాగస్వామిగాఉన్నదని రాజా స్పష్టంచేశారు. భారత దేశాన్ని రక్షించేం >>2

## 'సిఎస్' హోదాతో అన్నీ అక్రమాలే!



### తెలంగాణలోనే కాదు, దేశంలోని అనేక ప్రాంతాల్లో ఆస్తులు..

### సోమేష్‌పై ఫిర్యాదుల పరంపర

### నేడు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై సిఎం సమీక్ష

**హైదరాబాద్,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో జరిగిన భూ దోపిడీపై ప్రభుత్వానికి సమాచారం అందజేతలో జాప్యం నెలకొంటోందని సమాచారం. ఈ వ్యవహారంలో గతంలో ప్రభుత్వంలో ఉన్నత పదవుల్లో ఉన్న అధికారుల ప్రమేయం ఉండటంతో ఇడి, సిబిఐకి ఫిర్యాదు దిశగా కొందరు సిద్ధమవుతున్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లి గ్రామం సర్వే నెంబర్ 242లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుకు అప్పట్లో కిందిస్థాయి అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అయితే అప్పుడు సీఎస్‌గా ఉన్న సోమేష్‌కుమార్ స్వార్థంతో తన భార్య పేరుతో ఉన్న భూమితోపాటు తన మిత్రుడికి చెందిన 150 ఎకరాలకు ఇబ్బంది కల్గుతుందనే నెపంతో ఈ ప్రతిపాదనలను తిరస్కరించినట్లు సమాచారం. దీంతో యాచారం మండలంలో ప్రతిపాదిత కొత్తపల్లిలో 242 సర్వే నెంబర్‌లో 197 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీని పక్కనే సోమేస్ భార్యకు 15 ఎకరాలు, అతని మిత్రుడికి 150 ఎకరాలు ఉందని ఆరోపణలు వినిపిస్తున్నారు. ఫార్మాసిటీ వస్తుందనే సమాచారంతోనే తన సన్నిహితులతో భూములను కొనుగోలు చేయించారని అనుమానిస్తున్నారు. దీని వెనుక సోమేష్‌కుమార్ హస్తం ఉందని చెబుతున్నారు. అధికారం అడ్డుపెట్టుకొని ఈ దందాకు తెరలేపారని అంటున్నారు. వాసుదేవరెడ్డి పేరుతో ఈ భూములు కొన్నారని, ఆ తర్వాత >>2


నేటి ఇంటర్ పర్యావరణ పరీక్ష వాయిదా 3



శుక్రవారం హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో హస్తకళల మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ముకు పుష్పగుచ్ఛం బహూకరిస్తున్న గవర్నర్ దత్తాత్రేయ

# అన్నీ అక్రమాలే!

>> ఆయన కొడుకు శ్రీనివాసరెడ్డి, కుమార్తె వసుధ పేరుతో కొన్నారని చెబుతున్నారు. దీనికంతటికీ నాలుగైదేళ్లుగా ధరణి సాయం అందుతోంది. ఇవన్నీ ఇడికి, సిబిఐకి వెళ్లాయి. దీని వెనుక ఫార్మాసిటీ పేరుతో రైతులకు తక్కువ ధర ఇచ్చి నిలువునా మోసం చేసి ప్రభుత్వ సాయం పొందాలని ఇలా వ్యవహరించినట్లు చెబుతున్నారు. మరో 200 ఎకరాల కొనుగోలుకు కూడా ప్రయత్నించినట్లు ఆరోపిస్తున్నారు. సాగర్ రహదారినుంచి రహదారి నిర్మాణానికి కూడా గతంలో వీరంతా ప్రయత్నించినట్లు చెబుతున్నారు. ఇందులో బ్లాక్ మనీ భారీగా చేతులు మారాయని ఆధారాలు చూపిస్తున్నారు. రూ. 2 లక్షలకు ఎకరం చూపుతూ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నా మిగతా మొత్తం బ్లాక్ మనీ చెల్లించినట్లు ఆరోపిస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని భారీగా ఆస్తులు కూడబెట్టారని ఈడీకి ఫిర్యాదు చేస్తున్నారు. బినామీల పేరుతో ఆస్తులు రిజిస్ట్రేషన్లు చేయించారని ఆరోపిస్తున్నారు. నోయిడాలోనూ ఆస్తులు కూడబెట్టినట్లుగా ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిసింది. ఎసిబితో పాటు సిబిఐ, ఇడిలకు ఫిర్యాదులు చేరుతున్నాయి. గురుగావ్‌లో షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉన్నాయని ఆరోపణల్లో పేర్కొంటున్నారు.

257 సర్క్యులర్ తీసుకొచ్చి పేదల ప్లాట్లు రిజిస్ట్రేషన్లు జరగకుండా సోమేష్‌పాత్ర ఉండగా, ఈ వ్యవహారం పెద్దల రియల్ దందా కోసమేనని ఆధారాలు చూపిస్తున్నారని సమాచారం. రెరాలో ఇచ్చిన అనుమతులు, కేసుల విత్‌డ్రా వంటి వాటిపై విచారణ జరపాలని కోరుతున్నారు. అనేక పెద్ద పెద్ద సంస్థలకు ప్రయోజనం కలిగేలా వ్యవహరించిన అన్ని దస్త్రాలను పరిశీలించాని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వం ఏదేనా ప్రాజెక్టు, సెజ్‌లు, సంస్థలు ఏర్పాటు చేయదలిస్తే ఆయా ప్రతిపాదనలు ముందుగా తెలిసేది సీఎస్ వంటి పెద్దలకే కావడంతో ఈ దందా వెనుక ఆయనను సిఎస్ పోస్టు బాగా కలిసి వచ్చిందని చెబుతున్నారు. గతంలో ఏ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా నేరుగా కిందిస్థాయి అధికారులు ఫోన్లు చేసి బెదిరించిన సందర్భాలు లేవని, కానీ సీఎస్‌గా సోమేష్‌కుమార్ వ్యవహరించిన సందర్భంలో అనేక శాఖలకు చేరుగా ఫోన్లుచేసేవారని, ధరణిలో కీలకమైన ఒక మహిళా అధికారిని ఇలాగే ఆయన సొంత ఫైళ్లు క్లియర్ చేయలేక బదలీ చేయించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా అమోయ్‌కుమార్ నియామకం కూడా నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని, సూర్యాపేట కలెక్టర్‌గా ఉన్న ఆయనపై ఈసీ కీలక చర్యలు తీసుకోవాలని, పనిష్మెంట్ ఇవ్వాలని ఆదేశించిన సమయంలో అమోయ్‌ను అప్పటి సీఎస్ సోమేష్‌కుమార్ తన సొంతపనుల కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నియమించారని పలు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**రిజిస్ట్రేషన్ శాఖపై నేడు సిఎం సమీక్ష....**

శనివారంనాడు సీఎం రేవంత్‌రెడ్డి స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్రంలో నెలకొన్న భూముల వ్యవహారాల అంశంతోపాటు, ధరణిలో జరిగిన అవకతవకలు, గతంలో ధరణి ఫిర్యాదుల పరిష్కారంలో కీలకంగా ఉన్న ఈ శాఖను ఎందుకు పక్కకు తప్పించారు. దీని వెనుక పాత్ర దారులెవరు...22ఏ ప్రకారం నిషేదిత ఆస్తులు, భూముల జాబితా, ధరణిలో ఎందుకు పలు నిషేధిత భూములను ఎవరుతొలగించారు... వారికున్న అధికారాలు..డిజిటల్‌కీ, ఏ కంప్యూటర్ ద్వారా మార్చివేశారు. రిజిస్ట్రేషన్లకు సహకరించిందెవరు...ధరణి అక్రమాలు ఎలా జరిగాయి... ఎన్ని రూపాల్లో అవకాశం ఉందనే కోణంలో సమగ్ర వివరాలను సమీక్షంచనున్నారు.

# మా సర్కార్‌ను కూల్చలేరు

>>గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు.

**ఇంద్రవెల్లి దారుణంపై ఆనాడే క్షమాపణ చెప్పా**

1981లో కాంగ్రెస్ వాళ్లే ఇంద్రవెల్లిలో ఆదివ బిడ్డలను పొట్టన పెట్టుకున్నారని కొందరు విమర్శిస్తారు. ఇంద్రవెల్లి దారుణంపై నేను ఆనాడే క్షమాపణ చెప్పా. సీమాంధ్ర పాలకుల హయాంలో ఆ తప్పు జరిగింది. అప్పుడు జరిగిన తప్పులు సరి చేసేందుకే సోనియా తెలంగాణ ఇచ్చారని తెలిపారు. ఆ కృతజ్ఞతతోనే తెలంగాణ ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారని అన్నారు. పదేళ్లలో ఏనాడైనా ఇంద్రవెల్లి అమరవీరుల గురించి ఆలోచించారా? సమస్యల పరిష్కారం కోసం ప్రజాగాయకుడు గద్దర్ ప్రగతి భవన్‌కు వెళ్తే గేటు బయట నిలబెట్టారు. కెసిఆర్‌కు గద్దర్ ఉసురు తగిలిందన్నారు. కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పి రూ.వేల కోట్లు దోచుకున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా చర్యలు తీసుకుంటామని, అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని చెప్పారు. జల్,జమీన్,జంగల్ నినాదంతో కొమురంభీం పోరాటం చేశారని, ఆ స్ఫూర్తితోనే తాము పని చేస్తామన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్థూపం సాక్షిగా ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటామని మాట ఇచ్చామని, ఖచ్చితంగా ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటామన్నారు.

**15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేస్తాం**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాలేదని, అప్పుడే బిఆర్ఎస్ నేతలు శాపనార్థాలు పెడుతున్నారని, కెసిఆర్ పదేళ్లలో ఏమీ చేయలేదన్నారు. మేము 2 నెల్లలో ఎలా చేయగలం? అని ప్రశ్నించారు. 15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత మంత్రివర్గం తీసుకుంటుందని హామీ ఇస్తున్నామన్నారు. త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంకగాంధీ ప్రారంభిస్తారని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో 2లక్షల పోస్టులు భర్తీ చేసే బాధ్యత మాది అని చెప్పారు. ఇప్పటికే 7వేల ఉద్యోగాలు ఇచ్చామని, తెలంగాణ ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో.. ఎవరు అభివృద్ధి పథంలో నడిపిస్తారో ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ దేశంలో ఉన్నవి రెండే కూటములు... ఒకటి ఎన్డీఏ, రెండోది ఇండియా కూటమి, బిఆర్ఎస్ ఎంపీలు గెలిస్తే మోడీ దగ్గర తాకట్టు పెట్టి కెసిఆర్ గులాంగిరి చేస్తారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# ప్రధాని మోడీ కుట్ర

>>దుకు 'దేశ్ బచావోన.. బీజేపీ హఠావో'.. ఇండియా కూటమి నినాదం ఇచ్చిందని పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగానికి అనుగుణంగా లౌకిక, ప్రజాస్వామ్య విలువలతో పనిచేసే పార్టీలు గెలవాలన్నారు. సిపిఐ జాతీయ సమితి సమావేశాలు మూడు రోజులపాటు హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో జరుగనున్నాయి. ఈ సమావేశాల్లో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతోపాటు జాతీయ సమితి సభ్యులు పాల్గొన్నారు. అందులో భాగంగా శుక్రవారం సమావేశాల ప్రారంభం సందర్భంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా మాట్లాడారు. దేశంలో ఉన్న క్లిష్టపరిస్థితుల్లో బిజెపిని ఓడించడం, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలనే అంశాలపై సమావేశాల్లో చర్చించనున్నట్టు తెలిపారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నుండి దేశాన్ని విముక్తి చేయాలని, ఇందుకు వామపక్ష, ప్రజాస్వామ్య లౌకిక పార్టీలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ రాముని పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని రాజా మండిపడ్డారు. మోడీ చెప్పే రాముడు.. గాంధీ చెప్పే రాముడికి తేడా ఉందన్నారు. కానీ మోడీ హయంలో మతతత్వ రాజ్యంగా మారుస్తోందని, రాజ్యాంగాన్ని అందులోని మౌలిక సిద్ధాంతాలను కాలరాస్తోందని రాజా మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం పార్లమెంట్ కళ్లలాంటివని అలాంటి ప్రతిపక్ష సభ్యులను గత పార్లమెంట్ సమావేశంలో సస్పెండ్ చేశారని విమర్శించారు. పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఉంటుందని పార్లమెంట్ పనిచేయకపోతే ప్రజాస్వామ్యం మరణిస్తుందనే అంబేద్కర్ ఆనాడే చెప్పారని రాజా గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యంలో ఎలాంటి పాత్రలేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కబంధహస్తాల నుంచి దేశాన్ని కమ్యూనిస్టులు విముక్తి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పేదల కోసం ఏమీ ప్రకటించకపోగా.. కార్పొరేట్ సంస్థలకు విధించే పన్నులను 32 శాతం నుంచి 27 శాతానికి తగ్గించినట్టు ప్రకటించారని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా విమర్శించారు.



శుక్రవారం సిఎం రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి సభకు అసంఖ్యాకంగా హాజరైన ప్రజలు

# 8నుంచి అసెంబ్లీ!

>> త్వరగా బడ్జెట్ సమావేశాలను ముగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే ఈ సమావేశాల్లో రెండు గ్యారెంటీలపై కీలక ప్రకటనతోపాటు 1931లో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం దేశంలో జనగణన చేసిన సమయంలో తీసిన కులాలవారీ లెక్కలు మళ్లీ ఇప్పుడు తీసేలా బిల్లుకు ఆమోదం తెలపనున్నది. కుల గణనకు చట్టబద్ధత కల్పించే అంశంపై క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకోనున్నది. ముసాయిదా బిల్లును బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో రూపొందించినట్లు సమాచారం. కులగణనకువీలుగా షెడ్యూల్‌ను కూడా కేబినెట్‌లో ఖరారు చేసి వ్యయంపై కూడా నిర్ణయం తీసుకోనున్నారు. ఇక గత ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలు, ఇరిగేషన్ అవకతవకలు, భూ వ్యవహారాలు, కేటాయింపులు, ఫార్మాసిటీ భూముల ఉదంతం, ఇతర టేబుల్ అంశాలపై క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలున్నాయి.

# శివబాలకృష్ణ

>> క్షలు నిర్వహించి భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా మూడవ రోజు విచారణలో ప్రధానం గా శివబాలకృష్ణను రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు, రియల్టర్లతో వున్న లింకుల గురించి ఎసిబిఅధికారులు ప్రశ్నించారని తెలిసింది. రెరా విభాగంలో అధికార హోదాలో వున్న సమయంలో శివబాలకృష్ణ ఏఏ ఫైళ్లపై సంతకాలు చేశాడు..? వాటి గురించి కూడా ఎసిబి అధికారులు నిందితుడిని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు హెచ్‌ఎండిఏ విభాగంలో అధికార హోదాలో క్లియర్ చేసిన ఫైళ్ల గురించి కూడా ఎసిబి అధికారులు ఆరాతీశారని సమాచారం. రెరా, హెచ్‌ఎండిఎలో శివబాలకృష్ణ క్లియరెన్స్ చేసిన ఫైళ్ల వెనుక వున్న రాజకీయ నేతల ఒత్తిడి, బ్యూరోక్రాట్ల ఒత్తిడి గురించికూడా ఆరా తీశారని తెలిసింది. ఇలా ఒత్తిడి చేసిన నేతలు, బ్యూరోక్రాట్ల పేర్లను శివబాలకృష్ణను ఎసిబి అధికారులు అడిగారని సమాచారం.

# ఎమ్మెల్యేలు

>> కుంది. ఈ క్యాంప్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్, సంపత్‌కుమార్‌లకు కోఆర్డినేషన్ బాధ్యతలు అప్పగించారు. మరోవైపు సిఎంగా ఉన్న హేమంత్ సోరెన్‌ను ఈడీ ఆరెస్ట్ చేయడంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో అధికార జెఎంఎం కూటమి శాసనసభా పక్ష నేతగా చంపై సోరేన్ జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా శుక్రవారం(ఫిబ్రవరి 2) ప్రమాణ స్వీకారంచేశారు. రాంచీలోని రాజ్ భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ చంపాయ్‌తో ప్రమాణం చేయించారు. చంపాయ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మరోవైపు కొత్త ప్రభుత్వం బలనిరూపణకు గవర్నర్ రాధాకృష్ణన్ 10 రోజుల గడువుఇచ్చారు. అప్పటి వరకు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోనే బస చేయనున్నారు.

# హైకోర్టులో విచారణ

>> ప్రశ్నించగా, పూర్తి వివరాలు సమర్పించేందుకు కొంత గడువు కావాలని ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు నివేదించారు. ఎన్ని రోజులు కావాలని ధర్మాసనం అడగ్గా ..,రెండు వారాలని ఎఏజి బదులిచ్చారు. దీంతో రెండు వారాలలో పూర్తి వివరాలతో సమగ్ర నివేదికను సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఇదిలా ఉండగా మునుపు జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం ఆదేశిస్తే దర్యాప్తుకు సిద్దంగా ఉన్నామని కోర్టుకు సిబిఐ తెలిపిన విషయం తెలిసిందే.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:02/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 997945
2nd Prize Rs.7000/- 35757
3rd Prize Rs.3500/-
13534 16825 31966 45463 45546
49962 56671 73319 77371 89428
4th Prize Rs.200/-
0812 2750 2984 5211 6175 6787 7355
8407 8959 9050
5th Prize Rs.100/-
1620 2261 3110 6332 6727 7611 7849
9111 9321 9547
6th Prize Rs.50/-
0023 2265 3520 4629 5957 6992 9360
0342 2424 3524 4698 6012 7084 9390
0382 2540 3574 4704 6103 7090 9514
0386 2575 3609 4705 6166 7247 9558
0695 2637 3636 4802 6225 7280 9664
0741 2684 3641 4817 6288 7559 9706
0797 2720 3718 4950 6415 7708 9745
0861 2967 3806 4978 6470 7850 9819
0887 2970 3865 5036 6547 8058 9862
1025 3011 3960 5250 6559 8137 9951
1074 3061 4164 5361 6601 8296
1328 3402 4182 5461 6647 8554
1583 3427 4339 5634 6750 8824
1960 3443 4383 5729 6768 9082
2128 3513 4591 5851 6912 9206

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 148217
2nd Prize Rs.7000/- 52160
3rd Prize Rs.3500/-
14655 32276 44252 50299 53012
74182 79917 89298 93816 95765
4th Prize Rs.200/-
0340 1283 1773 2284 2916 3964 4981
6323 8218 8339
5th Prize Rs.100/-
0085 1314 1497 2183 4522 5570 6008
7049 7150 7594
6th Prize Rs.50/-
0194 1569 3328 4865 6051 7416 9347
0210 1665 3332 4894 6282 7467 9416
0283 1724 3382 5162 6624 7706 9507
0347 1738 3507 5186 6632 7780 9527
0523 1739 3634 5286 6700 8085 9540
0536 2078 3915 5298 6951 8138 9625
0567 2414 3949 5308 6993 8290 9870
0619 2428 4050 5316 7010 8472 9962
0677 2518 4096 5380 7052 8904 9970
0700 2665 4139 5493 7147 8968 9996
0723 2683 4237 5589 7210 9033
0751 2849 4263 5621 7286 9084
0822 2972 4379 5636 7292 9200
0958 3102 4720 5725 7329 9271
1307 3158 4844 5904 7336 9303

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:02/02/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 447671
2nd Prize Rs.7000/- 27171
3rd Prize Rs.3500/-
03149 04431 28980 43031 49371
55726 63569 67355 71763 99482
4th Prize Rs.200/-
0608 1314 1488 3152 3674 3943 4197
7321 7610 9112
5th Prize Rs.100/-
0662 3040 3263 3962 4248 5640 7099
7831 9567 9840
6th Prize Rs.50/-
0122 1823 3151 4789 5873 7871 9252
0143 1841 3472 4805 5879 7889 9495
0343 2129 3496 4827 5919 7911 9556
0586 2155 3501 4974 5956 7921 9641
0783 2171 3581 5095 6021 7942 9798
0819 2310 3640 5120 6165 7999 9808
0856 2387 3849 5157 6183 8231 9833
0904 2425 3890 5254 6214 8293 9897
0953 2427 4028 5295 6405 8297 9934
1100 2505 4203 5328 6409 8389 9981
1435 2734 4474 5379 6647 8401
1569 2839 4577 5522 7125 8681
1618 2912 4622 5621 7197 8986
1752 3004 4642 5733 7712 9105
1758 3070 4659 5775 7856 9156

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 367964
2nd Prize Rs.7000/- 91393
3rd Prize Rs.3500/-
00106 06504 10874 11099 15564
17906 27076 38736 78935 95743
4th Prize Rs.200/-
0349 1337 3014 3492 3564 4692 5436
7932 8031 9441
5th Prize Rs.100/-
1603 2788 3163 4363 5135 6189 7082
8034 8886 8926
6th Prize Rs.50/-
0019 1294 2740 3976 5009 7211 8858
0066 1367 2771 3983 5231 7284 9087
0156 1492 2813 4088 5481 7302 9277
0251 1640 2985 4181 5501 7368 9359
0336 1740 3008 4253 5552 7393 9550
0344 1792 3115 4358 5989 7430 9643
0509 1920 3409 4463 6064 7569 9663
0581 2095 3454 4467 6076 7655 9769
0630 2310 3515 4469 6124 7700 9882
0662 2407 3552 4559 6428 8062 9946
0855 2410 3731 4723 6462 8180
1014 2427 3781 4768 6729 8262
1068 2465 3887 4780 6766 8486
1249 2561 3900 4781 6854 8513
1270 2610 3918 5002 6987 8826

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:02/02/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 221116
2nd Prize Rs.7000/- 77824
3rd Prize Rs.3500/-
11682 25952 28158 38607 45379
70504 70708 71278 73370 90470
4th Prize Rs.200/-
0933 1162 1254 2594 2921 3725 3731
5886 8611 9667
5th Prize Rs.100/-
0364 2666 4518 5152 6058 6200 6946
8347 9216 9876
6th Prize Rs.50/-
0057 1730 2957 4202 5430 7516 8958
0307 1786 3006 4268 5542 7534 9135
0336 1813 3040 4466 5821 7682 9138
0370 2015 3127 4594 6043 7796 9336
0451 2099 3246 4846 6084 8022 9412
0479 2127 3250 4875 6097 8096 9576
0717 2443 3313 5109 6248 8408 9652
0819 2458 3593 5132 6296 8409 9902
0868 2601 3658 5168 6321 8464 9915
1091 2736 3663 5172 6412 8558 9945
1241 2761 3734 5188 6828 8569
1509 2786 3750 5206 7053 8576
1539 2813 3807 5218 7140 8614
1621 2917 4007 5301 7184 8730
1651 2938 4198 5403 7266 8754

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 532304
2nd Prize Rs.7000/- 95934
3rd Prize Rs.3500/-
03682 27901 33970 42991 62810
62878 74350 76100 92727 92752
4th Prize Rs.200/-
0208 0727 1406 1521 6184 6833 7795
7921 9161 9365
5th Prize Rs.100/-
1255 1635 3172 5070 5671 6909 7188
7830 8504 9681
6th Prize Rs.50/-
0141 2029 3292 5109 6865 7873 9001
0144 2247 3366 5302 6900 7893 9011
0262 2289 3399 5391 6993 7955 9038
0391 2403 3414 5431 7006 8021 9057
0417 2444 3686 5556 7024 8238 9230
0656 2449 3813 5647 7220 8252 9267
0714 2506 3946 5698 7365 8426 9598
0954 2639 3988 5764 7480 8438 9727
1068 2737 4071 5943 7481 8543 9863
1073 2916 4454 5987 7556 8622 9926
1197 2938 4607 6004 7649 8670
1554 2941 4625 6162 7666 8673
1710 3002 4778 6208 7746 8690
1796 3108 5072 6413 7765 8770
1959 3157 5096 6544 7802 8973

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:02/02/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 631186
2nd Prize Rs.7000/- 64031
3rd Prize Rs.3500/-
17157 17942 18786 33139 42315
52912 72934 84391 90585 91648
4th Prize Rs.200/-
0882 1143 1578 2308 6342 7340 7371
7628 8617 9039
5th Prize Rs.100/-
0240 0977 1272 2881 4004 5211 8221
8890 9382 9446
6th Prize Rs.50/-
0018 1171 2784 4389 6535 7478 9142
0164 1196 2839 4673 6551 7761 9144
0193 1481 3044 4812 6633 7861 9166
0231 1513 3055 4851 6636 7957 9280
0233 1520 3236 4937 6796 8189 9431
0260 1690 3273 5241 6904 8258 9436
0305 2020 3301 5342 6978 8484 9570
0614 2116 3550 5577 6998 8541 9856
0767 2246 3999 5625 7014 8619 9961
0771 2294 4047 5748 7017 8632 9963
0845 2487 4054 5842 7027 8658
0884 2529 4086 6176 7074 8783
0887 2579 4096 6420 7141 8784
1079 2726 4234 6451 7215 8794
1099 2776 4239 6477 7313 9009

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 735320
2nd Prize Rs.7000/- 34674
3rd Prize Rs.3500/-
20272 37421 40306 50034 60897
66484 72560 77333 88606 89627
4th Prize Rs.200/-
1405 4008 4272 4511 5946 5988 6069
6728 6848 7799
5th Prize Rs.100/-
0356 0519 0535 1981 2545 2688 3006
3513 6408 7041
6th Prize Rs.50/-
0039 0870 2673 4143 6503 7735 9093
0179 0892 3004 4184 6622 7776 9245
0304 0946 3122 4356 6738 7819 9304
0358 0949 3317 4389 6842 7925 9422
0379 1129 3425 4787 6884 7961 9651
0560 1244 3462 4838 6888 8003 9678
0590 1290 3574 4980 6932 8062 9698
0595 1464 3733 5105 6995 8263 9712
0602 1539 3890 5196 7054 8374 9760
0627 1860 3899 5283 7056 8413 9904
0655 1895 3971 5316 7234 8511
0756 2029 3991 5386 7259 8601
0761 2226 3993 5428 7385 8797
0762 2607 3999 5638 7667 9017
0827 2670 4087 5871 7728 9019

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:02/02/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 835400
2nd Prize Rs.7000/- 64810
3rd Prize Rs.3500/-
09319 12001 18938 43073 53614
59349 62073 74283 91618 95904
4th Prize Rs.200/-
1002 1976 2364 2643 4433 5124 5547
7466 7952 8556
5th Prize Rs.100/-
0533 3181 3218 4741 7954 8420 8455
8647 8900 9806
6th Prize Rs.50/-
0143 1708 2927 3814 5231 7240 8632
0180 1734 2950 3955 5453 7254 8639
0194 1842 2976 4262 5488 7584 8644
0251 1853 2983 4268 5533 7633 8757
0383 1937 3149 4357 5582 7738 9314
0455 2133 3190 4422 5707 7886 9386
0487 2192 3404 4435 5735 7958 9466
0552 2228 3443 4441 5789 7973 9601
0678 2554 3487 4539 5833 8014 9698
0707 2556 3551 4585 6205 8040 9998
0782 2557 3559 4803 6405 8132
1020 2581 3600 4852 6406 8258
1164 2839 3660 4924 6763 8396
1317 2845 3741 5195 6833 8541
1645 2909 3755 5207 7061 8555

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 937951
2nd Prize Rs.7000/- 56923
3rd Prize Rs.3500/-
20002 21991 41143 47175 62749
66538 81792 83909 84815 91326
4th Prize Rs.200/-
1621 2006 3334 3581 4982 5890 5954
8279 9117 9180
5th Prize Rs.100/-
0360 1413 3167 5370 6284 6861 7271
8431 8731 9114
6th Prize Rs.50/-
0124 2313 4016 5454 7059 7789 9262
0438 2659 4047 5456 7063 7881 9416
0747 2745 4057 5634 7096 7929 9501
0779 2846 4137 5832 7169 8040 9567
0808 2905 4193 5893 7214 8168 9569
0950 2953 4264 5933 7237 8295 9613
1037 3276 4297 6115 7325 8327 9632
1138 3356 4569 6235 7340 8347 9649
1149 3398 4930 6249 7443 8478 9703
1257 3416 5085 6468 7454 8744 9812
1387 3449 5173 6472 7465 8824
1656 3469 5218 6520 7498 8850
1864 3638 5265 6639 7616 8970
2159 3675 5269 6714 7633 8995
2214 3888 5433 6835 7669 9006

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:02/02/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 824940
2nd Prize Rs.7000/- 57220
3rd Prize Rs.3500/-
13372 24308 35926 46703 57949
68785 79866 81627 81893 92272
4th Prize Rs.200/-
0160 0577 1747 2263 4047 4355 6592
6708 7971 9079
5th Prize Rs.100/-
0928 1334 2095 2530 3796 3817 5238
6638 9134 9851
6th Prize Rs.50/-
0013 1624 2996 4141 5228 7139 8850
0040 1637 3154 4189 5249 7153 8929
0306 1794 3369 4204 5274 7221 9043
0388 1811 3382 4207 5569 7460 9280
0479 1862 3387 4440 5815 7480 9301
0497 1922 3480 4464 5890 7595 9345
0570 2016 3517 4465 6157 7614 9412
0807 2050 3589 4514 6294 8219 9499
0897 2242 3648 4679 6399 8224 9703
0904 2377 3721 4763 6492 8320 9903
1066 2455 3739 4911 6702 8346
1214 2487 3767 5036 6856 8356
1247 2523 3824 5096 6914 8460
1255 2797 3915 5097 6933 8542
1412 2983 3945 5110 7099 8800

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 178282
2nd Prize Rs.7000/- 91974
3rd Prize Rs.3500/-
12160 12977 23657 34785 45233
56119 67988 78509 89398 91426
4th Prize Rs.200/-
0013 0121 2415 2852 2892 6628 6935
7560 8068 9774
5th Prize Rs.100/-
0913 0939 1178 1596 2929 3754 5215
5398 5722 6647
6th Prize Rs.50/-
0109 1637 2859 4770 6485 7468 8758
0315 1641 2881 4901 6540 7582 8789
0317 1701 2971 5008 6661 7916 8942
0390 1813 3043 5065 6847 8034 9091
0440 1827 3050 5081 6855 8187 9110
0733 1849 3577 5174 6903 8202 9211
0783 1863 3642 5352 6909 8335 9572
0817 2007 3847 5357 6923 8398 9735
1073 2009 3940 5690 7112 8412 9790
1130 2272 4246 5765 7121 8421 9897
1132 2464 4300 5845 7154 8662
1272 2522 4523 6007 7175 8679
1449 2579 4566 6078 7337 8736
1494 2590 4665 6159 7377 8738
1630 2696 4742 6330 7441 8747

# కేస్లాపూర్‌లో సిఎం రేవంత్

## నాగోబాకు గిరిజన సాంప్రదాయంలో పూజలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి2:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్ ఆదివాసీల ఇలవేల్పు నాగోబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు. నాగోబా ఆలయం కమిటీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సిఎం... మెస్రం వంశీయులు, మహిళా సంఘాలతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. రూ.5కోట్లతో పూర్తి చేసిన నాగోబా ఆలయ గోపురం, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముట్నూర్ నుంచి కెశ్లాపూర్‌కు 13 కోట్లతో రహదారి పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఆదివాసీల సంస్కృతి గొప్పదని వారి సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రోడ్‌షో ద్వారా ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి నివాళులర్పించారు. తెలంగాణ పునర్నిర్మాణ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఇంద్రవెల్లి ఆదివాసి అమరవీరుల కుటుంబాలను కలుసుకొని వారికి పరిహారం ఆందించారు. నాగోబా దర్బార్ హాల్‌లో స్వయం సహాయక సంఘాలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తుల స్టాల్స్‌ను సిఎం రేవంత్ సందర్శించారు.

# మేడిగడ్డ లో 'గుట్టు'!

>> దికలో లోపభూయిష్టమైన డిజైన్, నాణ్యతలేని నిర్మాణం, బాధ్యతా రాహిత్యమైన నిర్వహణ వెరసి మేడిగడ్డ ఒక పూర్తి వైఫల్యఘట్టంగా మారిందని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు నివేదించింది. రేడియల్ గేట్ వద్ద పగుళ్లు అంతేకాదు ఏడువ బ్లాక్ అనేక పగుళ్లు బారిన పియర్స్ పెరుగుతుండటంతో కొత్తగా వచ్చి తెలంగాణ ప్రభుత్వం జుడిష్యల్ విచారణకు లేఖరాసింది. జుడిష్యల్ విచారణకు ఆలస్యం జరిగే అవకాశం ఉండటంతో ప్రత్యామ్నయంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను విచారణ చేయాలని జనవరి 9న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాజీవ్‌రతన్ క్షేత్రస్థాయికి వెళ్లి మేడిగడ్డ లక్ష్మీ, సుందిల్ల పార్వతి, అన్నారం సరస్వతి బ్యారేజిలను సందర్శించారు. గోదావరి నదీగర్భంలో బ్యారేజి నిర్మాణ ప్రాంతాలలో కాలినడకన వెళ్ళగా ఆరవ బ్లాక్ నుంచి కూడా ఇరువై టన్నులకు పైగా బరువైన సిమెంట్ దిమ్మలు నది ప్రవాహంలో కొట్టుకొని వచ్చి వందమీటర్లకు పైగా దూరంలో పడివున్న గుర్తించి ఆశ్చర్యపోయారు. అంతేకాదు మేడిగడ్డ బ్యారేజి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు అత్యంత కీలకమైనది ఇక్కడ బ్యారేజి నిర్మాణంకు ముందు నిర్మించిన కాఫర్ డ్యామ్ వ్యర్థాలు తొలగించలేదు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ సహకారంతో విజిలెన్స్ అధికారులు సేకరించిన సమాచారం ధృవీకరించుకొని మధ్యంతర నివేదిక తయారీకి సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. కాఫర్ డ్యామ్‌పై నుంచి నీటి ప్రవాహం వెళ్లడం వల్ల కలిగే వేగం, కాపర్ డ్యామ్ కొట్టుకొని పోవడం వల్ల కలిగే వేగం కారణంగా బ్యారేజికి నష్టం జరిగిందని ఇంజనీర్ నిపుణుల అభిప్రాయంను కూడా విజిలెన్స్ అధికారులు పరిగణలోకి తీసుకొన్నారు. ఎల్ అండ్ టి సంస్థ బాధ్యతారహిత్యం నీటిపారుదల అధికారుల నిర్లక్ష్యం భారీ మూల్యంకు కారణమైందని నివేదకిలో పేర్కొనే అవకాశం ఉంది. విజిలెన్స్ అధికారులు కాగ్ ఇచ్చిన నివేదికను కూడా అధ్యయనం చేసి ఆర్థికపరమైన అక్రమాలు, టెండర్ ప్రక్రియలో జరిగిన లోపాలను అధ్యయనం చేస్తున్నారు. కాగ్ ఇటీవల గవర్నర్‌కు సమర్పించిన నివేదికలో అక్టోబర్ 21నాటి కుంగుబాటు వైఫల్యాలలకు కారణమైన సాంకేతిక వైఫల్యాలు ఉండే అవకాశంలేదు. ఇది సాంకేతికపరమైన లోపాలు, మెటిరియల్, డిజైన్‌లో తేడాలు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. బ్యారేజి ప్రారంభం అయ్యాక వచ్చిన మొదటి వరదకే పగుళ్ళు బయటపడ్డాయని పగుళ్ళురిపేర్ చేయాలని ఎల్ అండ్ టికి లేఖరాయగా వారు స్పందించలేదని విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ప్రాజెక్టుకు సంబంధించిన రికార్డులు చాలవరకు అందుబాటోల లేకుండా మాయమైనాయని విజిలెన్స్అధికారులు గుర్తించారు. అంతేకాకుండా పంప్ హౌజ్ ల నిర్మాణంలో జరిగిన పరిపాలన పరమైన అవకతవకలపై కూడా విజిలెన్స్ అధికారులు నివేదికలో పేర్కొనే అవకాశం ఉంది. ఇది ఇలా వుంటే మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం పూర్తి చేసినట్లు ధృవీకరించిన విషయంలో కూడా ఇటుప్రభుత్వం ఒక రకంగా కాంట్రాక్టు సంస్థ మరోరకంగా వాదించడం కూడా విజిలెన్స్‌విచారణలో పేర్కొనడం జరిగింది. 2020 నవంబర్ 11న కాళేశ్వరం ఇంజనీర్ ఇన్ ఛీఫ్ వెంకటేశ్వర్లు రాసిన లేఖలో 2020 ఫిబ్రవరి 29 నుంచి డిఫెక్ట్ లయబులిటీ కాలం ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. 2020 ఫిబ్రవరికి 29కి పని పూర్తయిందని ధృవీకరణ జరిగింది. మరోవైపు సెప్టెంబర్ 2019ల సెప్టెంబర్ 10న బ్యారేజి నిర్మాణం పూర్తి అయినట్లు ఆపరేషన్‌కు వచ్చిందని ధృవీకరణ చేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు 2021 మార్చి 15న మరోమారు డ్యాం నిర్మాణం పూర్తి అయినట్లు సర్టిఫికెట్ జారీచేశారు.ఐదు పనులు పెండింగ్‌లో ఉన్నాయని 28 ఏప్రిల్ 2022 ఉన్నాయని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరో లేఖ నిర్మాణ సంస్థకు లేఖ రాశారు. పెండింగ్‌లో పనులు ఉండగా 2020లో డిఫెక్ట్ లయబిలిటి ఎలా ప్రారంభం అయిందనే అంశంపై కూడా విజిలెన్స్ విచారణ చేస్తున్నది. 2021నాటికే దెబ్బతిన్నది 2023 నాటికి నష్టం భారీగా వాటిల్లింది క్యూసి ఇచ్చిన సర్టిఫికెట్‌పై కూడా విజిలెన్స్ ఆరా తీస్తున్నది.

**వారం - వర్జ్యం**

తేది : 03-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అష్టమి సా.5.22, విశాఖ పూర్తి,
వ.ఉ.11.52-1.33,
దు.ఉ.6.47-8.21, శ్రావణ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

**వార్తాఫలం**

**మేషం :** వివాదాలకు దూరంగా వుండడం మంచిది. వ్యక్తిగత గౌరవం పెంపొందుతుంది.

**వృషభం :** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. కొనుగోలు అమ్మకాలను సాగిస్తారు.

**మిథునం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. బంధువుల నుండి శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. విస్తారమైన చర్చలను సాగిస్తారు.

**సింహం :** ఋణాలు కొంతవరకు తీరుస్తారు. ఎదుటివారు చెప్పేది ఆసాంతం విని ప్రత్యుత్తరం ఇవ్వండి.

**కన్య :** వివాదాలకు ఆమడదూరంలో ఉంటారు. ఇష్టదైవాన్ని దర్శించుకుంటారు.

**తుల :** వ్యాపారంలో పురోగతికి ఉపకరించే ఒప్పందాలను చేసుకుంటారు. వాహనయోగం.

**వృశ్చికం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు.

**ధనుస్సు :** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**మకరం :** వృత్తి,ఉద్యోగాలపరంగా మీ స్థాయి యధాతధంగా ఉంటుంది. ఋణాల నుండి విముక్తి పొందుతారు.

**కుంభం :** నమ్మిన సిద్ధాంతాల కోసం కొన్ని త్యాగాలు చేయవలసి వస్తుంది. అధిక ధన వ్యయ సూచన.

**మీనం :** ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటారు. ఆశించిన ఋణాలు లభించవు. దైవదర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పల్లె నాగేశ్వరరావు

## జిపిలుగా ఐదుగురు న్యాయవాదుల నియామకం

## ఉత్తర్వులు జారీ చేసిన న్యాయశాఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** తెలంగాణ హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పిపి) గా సీనియర్ న్యాయవాది పల్లె నాగేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. మూడేళ్లపాటు ఆయన రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉంటారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పల్లె నాగేశ్వరరావు హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. న్యాయవాదిగా ఆయన ప్రతిభను గుర్తించి ప్రభుత్వం పిపిగా నియమించింది. అదే విధంగా గవర్నమెంట్ ప్లీడర్లు (జిపి) లుగా ఐదుగురు న్యాయవాదులు నియమితులయ్యారు. జిపిలుగా నియమితులైన వారిలో పొట్టిగన్ శ్రీధర్ రెడ్డి, ఐవి సిద్ధివర్ధన్, రాహుల్ రెడ్డి సొంటిరెడ్డి, రామకృష్ణ మల్లోజుల, స్వరూప్ ఊరిల్ల నియమితులయ్యారు.

**బార్ అసోసియేషన్ హర్షం**

హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్(పిపి)గా పల్లె నాగేశ్వరరావు నియామకం పట్ల హైకోర్టు బార్ అసోసియేషన్ హర్షం ప్రకటించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ హాలులో శుక్రవారం న్యాయవాదులు, కార్యాలయం సిబ్బంది నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. స్వీట్లు పంచి పెట్టారు. నగరంలోని ఇతర అసోసియేషన్ల నాయకులు కూడా నాగేశ్వరరావును కలిసి అభినందించారు.

# త్రిపుర చిన్న రాష్ట్రమైనా అభివృద్ధిలో పైపైకి..

## చిట్టగాంగ్ పోర్ట్ ప్రారంభమైతే 8 రాష్ట్రాలకు గేట్‌వే

## పచ్చని ప్రకృతి అందాల నెలవు త్రిపుర :

## గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** త్రిపుర చిన్న రాష్ట్రమైన అభివృద్ధిలో మాత్రం ముందుకు వెళ్తుందని.. త్రిపుర రాష్ట్రానికి తనను గవర్నర్‌గా నియమించడం సంతోషంగా ఉందని అ రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అయన శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. త్రిపురలో 30 నుంచి 40 శాతం ట్రైబల్స్, 18 నుంచి 19 శాతం వివిధ వర్గాలకు చెందిన వారు బెంగాలి, కక్బో,చెక్మా మిగిలిన భాషలు మాట్లాతారని అయా భాషలకు లిపి తయారీ, ప్రజలను ముందుకు తీసుకపోవడానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.

సెవన్ సిస్టర్స్‌గా పిలువబడే అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, మిజోరాం,నాగలాండ్, త్రిపుర రాష్ట్రాలకు తోడు సిక్కింను కలుపుకొని అష్టలక్ష్మీ రాష్ట్రాలుగా పిలుచుకోవడం జరుగుతుందన్నారు. అస్సాం తర్వాత నార్త్ ఈస్టెన్ రాష్ట్రాలలో త్రిపుర మైదాన ప్రాంతం రాజధాని అగర్తల బిజినెస్, మెడికల్ హాబ్, రాబోయే రోజులల్లో పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందన్నారు. త్రిపుర రాష్ట్రానికి బంగ్లాదేశ్ బాడర్ 850 కిలోమీటర్లు ఉంటుందన్నారు. త్రిపుర రాష్ట్రంలోని అగర్ ఫుడ్ అయిల్ విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందన్నారు. పచ్చని ప్రకృతి అందాల నెలవు త్రిపుర అన్నారు. చిట్టగాన్ పోర్ట్ ప్రారంభమైతే అనంతరం 8 రాష్ట్రాలకు గేట్ వేగా త్రిపుర మారుతుందన్నారు. సమావేశంలో బిజెపి నాయకులు వంగ రాంచంద్రారెడ్డి, గంగాడి మోహన్‌రెడ్డి, దూది శ్రీకాంత్‌రెడ్డి, బాసంగారి వెంకన్న, ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

# సమక్క, సారక్క 'వర్సిటీలో త్వరలో క్లాస్‌లు ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇటీవల మంజూరు చేసిన సమక్క, సారక్క గిరిజన విశ్వవిద్యాలయంలో త్వరలో క్లాసులు ప్రారంభించేందుకు గిరిజన సంక్షేమ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే 2024-25 విద్యా సంవత్సరం నుండి క్లాసులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ శరత్ ఒక ప్రకటనలో ములుగులోని గిరిజన విశ్వవిద్యాలయంలో క్లాసులు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. యూనివర్సిటీ కోసం ములుగులోని గట్టమ్మ వద్ద కేటాయించిన స్థలాన్ని బుధవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్ అభిషేక్‌కుమార్‌తో కలసి పరిశీలించినట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 337 ఎకరాల భూమిని గిరిజన సంక్షేమ శాఖకు బదిలీ చేసినట్లు వెల్లడించారు. కాగా ములుగు మండలంలోని జాకారంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో తాత్కాలిక తరగతులను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలను కూడా రూపొందించడం జరిగిందన్నారు.

# సైబర్‌క్రైం పోలీసులకు వివేకా తనయ సునీతారెడ్డి ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తనకు ప్రాణహాని వుందని దివంగత మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి తనయ సునీతా రెడ్డి సైబర్ క్రైం పోలీసులకు శుక్ర వారం నాడు ఫిర్యాదు చేశారు. ఇటీవల ఫేస్‌బుక్‌తో పాటు ఇన్‌స్టాగ్రాంలో తన గురించి వచ్చిన పోస్టింగులు, వ్యాఖ్యలను పరిశీలించిన తరువాత తన ప్రాణాలకు ప్రమా దం వుందని తాను భావించి ఈ మేరకు ఫిర్యాదు చేస్తున్నట్లు సునీతా రెడ్డి తెలిపారు. తనను చంపుతామని, లేపేస్తామని ఇందులో వుందని ఆమె తెలిపారు. సిటీ సైబర్ క్రైం డిసిపి శిల్పవల్లిని ఆమె కలిసి తన ఫిర్యాదును అందజేశారు. కాగా దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని డిసిపి శిల్పవల్లి తనకు హామీ ఇచ్చినట్లు సునీతారెడ్డి మీడియాకు తెలిపారు.

## ప్రభుత్వ కృషికి ప్రజల భాగస్వామ్యం తోడైతేనే

# పర్యావరణ పరిరక్షణ

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ప్రభుత్వ కృషికి ప్రజల భాగస్వామ్యం తోడైతేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా నెక్నంపూర్ సరస్సు వద్ద నిర్వహించిన చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు చిత్తడి నేలలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఎగ్జిబిషన్ స్టాళ్లను మంత్రి పరిశీలించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, చిత్తడి నేలల సంరక్షణకు అనుసరించాల్సిన విధానాలపై మంత్రి మాట్లాడుతూ జనాభా పెరుగుతున్న కొద్దీ ప్రజలు అవగాహన లేమితో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తుండటంతో కాలుష్యం పెరుగుతోంద న్నారు. గతంలో రసాయనాల ప్రభావం లేని ఆహారాన్ని తిన్నవారు వయసు మీద పడ్డా ఆరోగ్యంగా ఉంటే నేడు 30 ఏళ్లు దాటితే చాలు బిపి, షుగర్, కాళ్ల నొప్పులంటూ అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. ప్రజల బాధ్యతారాహిత్యమైన ప్రవర్తనతో పరిసరాలు అపరిశుభ్రమై పీల్చే గాలి, తినే తిండి, తాగే నీరు కలుషితం అవుతున్నాయన్నారు. ప్లాస్టిక్ మానవాళి పట్ల శాపంగా పరిణమించిందనీ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల స్థానంలో పేపర్ బ్యాగులను వాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో కీలకమైన చిత్తడి నేలలను కలుషితాల బారి నుంచి రక్షించినప్పుడే మానవాళి, ఇతర జీవరాశుల మనుగడకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్నారు. రామ్‌సర్ ఒప్పందంలో పేర్కొన్న ప్రమాణాలకు అనుగుణంగా దేశంలో వెట్ ల్యాండ్ స్పాట్స్ ఉండగా, ప్రస్తుతానికి తెలంగాణ అమీన్‌పూర్‌లో ఒక వెట్ ల్యాండ్ స్పాట్‌ను గుర్తించినట్లు తెలిపారు. టూరిస్టులు సేదతీరడానికి వెట్ ల్యాండ్ స్పాట్స్ ఆహ్లాదకరంగా ఉంటాయనీ, వీటిని టూరిస్ట్ డెస్టినేషన్‌లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతోందని మంత్రి సురేఖ వెల్లడించారు.




# దీపాదాస్ సమక్షంలో విద్యాస్రవంతి కాంగ్రెస్‌లో చేరిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** విద్యాస్రవంతి వంటి మేధావులు విద్యావేత్తలు కాంగ్రెస్ పార్టీలో చేరి సామాజిక సేవచేయాలను కోవడం హర్షణీయమని ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ అన్నారు.

శుక్రవారం గాంధీభవన్‌లో విద్యావేత్త విద్యాస్రవంతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దీపాదాస్‌మాట్లాడుతూ లౌకిశక్తులు ఒకే చోటికి రావాలిన దేశం ప్రమాదం అంచులో ఉందని ఆమెహెచ్చరించారు. దేశంలో సమాఖ్యస్ఫూర్తి పెరగాలన్నా దేశ సమగ్రత కాపాడబడాలన్నా రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు అత్యవసరం అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సిద్దాంతాలకు ఆకర్షితులై అనేక మంది వస్తున్నారని దీనితో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతున్నదని అన్నారు. విద్యాస్రవంతి మాట్లాడుతూ గాంధేయమార్గం దేశంకు దిక్సూచి అని అన్నారు. గాంధీ ఆలోచనలు అహింస, పరమతసహనం ఆచరిస్తేనే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

లౌకిక భారత నిర్మాణం కోసం కాంగ్రెస్‌లో ఏఐసిసి ఇంచార్జీదీపాదాస్ మున్షీసమక్షంలో చేరుతున్నానని ఆమె తెలిపారు. ఏఐసిసి నేత సోనియా, రాహుల్, ముఖ్యమంత్ర రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో పనిచేయబోతున్నందుకు ఆనందంగా ఉందని ఆమె అన్నారు.

# గచ్చిబౌలిలో డ్రగ్స్ పట్టివేత

## 10 గ్రాముల కొకైన్, 10 గ్రాముల ఎండిఎంఎ స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఐటి కారిడార్ పరిధిలో మరోసారి డ్రగ్స్ పట్టుబడడం తీవ్ర సంచలనంగా మారింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేదిత కొకైన్, ఎండిఎంఎ డ్రగ్స్‌ను విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్‌ను తెప్పించి ఐటి కారిడార్‌లో విక్రయిస్తున్నట్లుగా తెలుస్తుంది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలో నిషేదిత డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం గచ్చిబౌలి పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ మహిళలతో పాటు ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, వారి వద్ద నుంచి 10 గ్రాముల కొకైన్, 10 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నుంచి ఈ డ్రగ్స్‌ను తెప్పించి నగరంలో విక్రయిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఈ కేసులో మొత్తం 10మందిని గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లుగా సమాచారం. ఈ కేసులో కీలక సూత్రదారులుగా భావిస్తున్న మహిళ, యువకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసినట్లుగా తెలుస్తుంది. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు విచారణ చేపట్టారు. కాగా ఈ విషయమై వివరాలు వెల్లడించేందుకు పోలీసులు నిరాకరించగా, పూర్తి విచారణ అనంతరం శనివారం మొత్తం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# పోతిరెడ్డిపాడు నుంచి 34 టిఎంసిలకు మించి నీరు ఇవ్వొద్దు

## కెఆర్‌ఎంబీకి, కేంద్ర జలశక్తి శాఖలకు నీటిపారుదల కార్యదర్శి రాహుల్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా కేవలం 34 టిఎంసిల నీరు మాత్రమే తలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంను కట్టడి చేయాలని కెఆర్‌ఎంబి ముందు డిమాండ్ పెట్టామని సాగునీటిశాఖ సెక్రటరీ రాహుల్ బొజ్జ తెలిపారు. శుక్రవారం జలసౌధాలో విలేఖరులతో మాట్లాడుతూ క్రిష్ణా ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లకు 50:50శాతం నీళ్ళు పంపిణీ చేయాలని కేంద్రజలశక్తి శాఖకు లేఖ రాశామని వివరించారు. తాగునీటి కోసం 20శాతం నీటిని మాత్రమే జలాశయాలనుంచి తీసుకుంటారని అలాగే మదింపు చేయాలని కేంద్రంను కోరుతు న్నామని వివరిం చారు. విద్యుత్ కేంద్రాలు మినహా 15 ఔట్‌లెట్స్ 10 కెఆర్ ఎంబి కి అప్పగించ డానికి ప్రభుత్వ అనుమతి అవ సరమని అన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
మిషన్ భగీరథ సర్కిల్ :: ఖమ్మం
సంక్షిప్త టెండర్ ప్రకటన నం.41 నుండి 43/2023-24, తేది: 01.02.2024 "భద్రాద్రి జిల్లాలో O&M గ్రాంట్ క్రింద గోదావరి సెగ్మెంట్‌లో వివిధ ప్రదేశాలలో (3 నం.ల యొక్క పనులు) పని కొరకు అర్హులైన సివిల్ కాంట్రాక్టర్లు నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంలో బిడ్స్ కోరబడుతున్నవి. సంబంధిత షెడ్యూల్ https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో 05.02.2024 నుండి 12.02.2024 మ.3.00 గం. వరకు అందుబాటులో ఉంటుంది. బిడ్స్: 12.02.2024 సా.4.00 గం.లకు తెరువబడతాయి.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్
DIPR.No.2604-DP/CL/Advt/1/2023-24, తేది: 02.02.2024



తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం: 22/TS/EE/R&B/KGM/2023-24/694, తేది: 27.01.2024,
క్ర.సం.1. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 0/0-7/0 కిమీ నుండి నాగుపల్లి-చింతలపూడి రోడ్ కొరకు FDR (3వ పిలుపు) మొత్తం (రూ.లక్షలలో) 4.00 2) అదే జిల్లాలో కిమీ 21/0-22/6 కిమీ 25/2-28/2 & కిమీ 29/0-6 నుండి తల్లాడ-భద్రాచలం రోడ్ కొరకు ER. మొత్తం (రూ.లక్షలలో) 10.00 3) అదే జిల్లాలో కొత్తగూడెం వద్ద EVM's మరియు VVPAT's యొక్క స్టోరేజీ కొరకు సరుకుల గిడ్డంగి నిర్మాణం. ఉప పని: అదే జిల్లాలో కొత్తగూడెం వద్ద EVMs గోడౌన్‌కు నిర్వహణ నిమిత్తం స్టీల్ నిచ్చెన సెలకొల్పడం మరియు తడ్ చొచ్చుకుపోలేని కోట్ వేయుట. మొత్తం (రూ.లక్షలలో) 7.00 4) అదే జిల్లాలో ఉప పని: కొత్తగూడెంలో ప్రస్తుతం ఉన్న EVM's & VVPAT's సరుకుల గిడ్డంగి ప్రాంగణంలో టాయిలెట్ నిర్మాణం. అదే జిల్లాలో కొత్తగూడెం వద్ద EVM's & VVPAT's యొక్క స్టోరేజీ కొరకు సరుకుల గిడ్డంగి నిర్మాణం. మొత్తం (రూ.లక్షలలో) 3.00 1) బిడ్ డాక్యుమెంట్‌ల జారీ: 03.02.2024 ఉ.11.00 గం. నుండి 12.02.2024 మ.2.00 గం. వరకు. 2) బిడ్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 12.02.2024 మ.2.30 గం. 3) తెరుచు తేది: 12.02.2024 సా.4.00 గం.తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- జిల్లా (R&B) అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), స్పెషల్ డివిజన్, కొత్తగూడెం
DIPR.No.2596-DP/CL/Advt/1/2023-24, తేది: 02.02.2024



CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | LAXMIDEVIPALLI | MANDALOJU NARENDRA KUMAR | 4649566 | 1 | 168987.4 | 34.2 |
| 2 | LAXMIDEVIPALLI | MANDALOJU SRINIVASA CHARY | 4649601 | 2 | 118626.33 | 24.2 |
| 3 | LAXMIDEVIPALLI | MOHAMMED ABDUL AZIZ | 4666277 | 2 | 331977.7 | 67.6 |
| 4 | LAXMIDEVIPALLI | JARPALAVATH NAGAMANI | 7748239 | 3 | 1477250.2 | 302.56 |
| 5 | LAXMIDEVIPALLI | KAKI UDAY SANKAR | 7750395 | 5 | 1004324 | 205 |
| 6 | LAXMIDEVIPALLI | METTELA SRAVAN | 7753828 | 1 | 251695.66 | 61.2 |
| 7 | CHANDRUGONDA | KOLLI SRIHARI | 4669737 | 1 | 61257.6 | 12.5 |
| 8 | TEKULAPALLI | BODA VENKANNA | 4672424 | 1 | 147904.07 | 31.3 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

KHAMMAM | 03 February 2024


# గాంధీభవన్‌కు పోటెత్తిన లోక్‌సభ ఔత్సాహిక అభ్యర్థులు

## 140మందికి పైగా దరఖాస్తులు

## గడల శ్రీనివాస్‌రావు, బండ్ల గణేష్ దరఖాస్తులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ అతి తర్వరలో విడుదల కాబోతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సమాయత్తం అవుతోన్నది. తెలంగాణ ప్రదేశ్ ఎన్నికల కమిటీ రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో పోటీ బరిలో నిలవాలనుకుంటున్న ఔత్సాహిక అభ్యర్థులను దరఖాస్తు చేసుకోవాలని పిలుపు ఇవ్వడంతో గత మూడు రోజులుగా అభ్యర్థులు ఉత్సాంగా ముందుకు వస్తున్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఔత్సాహిక పార్లమెంట్ అభ్యర్థులతో కిక్కిరిసి సందడి ఏర్పడింది. శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ నుంచి టికెట్టు ఆశించిన కొంత మంది ఇప్పుడు గాంధీభవన్ మెట్లు ఎక్కి ఎంపి టికెట్టు ఆశించే ఆసక్తికరమైన సంఘటనలు శుక్రవారం నెలకొంది. మెడికల్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ఖమ్మం సికిందరబాద్ పార్లమెంట్ స్థానాల నుంచి పోటీ చేసేందుకు బిఫారం ఇవ్వాలని కోరుతూ 25వేల చొప్పున 50వేల ఫీజును చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. మహబూబాబాద్ ,నాగర్‌కర్నూల్, వరంగల్, పెద్దపల్లి, నియోజకవర్గాల నుంచి అధికంగా ఔత్సాహిక అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గంకు టికెట్ ఇవ్వాలని ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ కి రుద్ర సంతోష్ కుమార్ వినతి పత్రం అందజేశారు. జిల్లా నుంచి తెలంగాణ మంత్రిమండలిలో ప్రాతినిధ్యం వహిస్తున్న పొన్నం ప్రభాకర్‌ను నియోజకవర్గంలోని ఎమ్మెల్యేను ఆయన కలిసి వినతి పత్రం ఇచ్చారు. మల్కాజిగిరి నియోజకవర్గం కోసం బండ్ల గణేష్ దరఖాస్తుచేసుకున్నారు. పెద్దపల్లి నియోజక వర్గంనుంచి ఊట్ల వరప్రసాద్, పెర్కశ్యామ్ టికెట్టు ఆశిస్తూ దరఖాస్తులు చేశారు. ఖమ్మంబరిలో నిలిచేందుకు వివిసి గ్రూప్ ఎండి రాజేంద్రప్రసాద్ గాంధీభవన్‌లో దరఖాస్తు అందజేశారు. సికిందరాబాద్ ఖమ్మం పార్లమెంట్ స్థానం కోసం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ గడాల శ్రీనివాసరావు, దరఖాస్తుచేసుకున్నారు.

# ఎలక్ట్రోరల్ బాండ్ల విక్రయంలో ఫస్ట్ ప్లేస్‌లో కోల్‌కత్తా

## రెండో స్థానంలో హైదరాబాద్ .. ఎస్‌బిఐ వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఎలక్ట్రోరల్ బాండ్ల విక్రయంలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. హైదరాబాద్ బ్రాంచ్‌లో 133.2 కోట్ల రూపాయల విలువైన 153 బాండ్ల విక్రయం జరిగింది. మొత్తం బాండ్ల విలువలో ఇది 23.29 శాతంగా ఉంది. ఎలక్ట్రోరల్ బాండ్లను సంవత్సరానికి నాలుగు సార్లు విక్రయిస్తారు.

జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబరుతో పాటు, సాధారణ ఎన్నికలు జరిగే సంవత్సరంలో మరో 30 రోజులు విక్రయించేందుకు అవకాశం ఉంటుంది. దాతల నుండి విరాళాల రూపంలో డబ్బును స్వీకరించేందుకు రాజకీయ పార్టీలకు ఎలక్టరల్ బాండ్ల ద్వారా రిజర్వ్ బ్యాంక్ అనుమతి ఇస్తుంది. ఈ ఎలక్ట్రోరల్ బాండ్లను జారీ చేయడానికి, ఎన్ క్యాష్ చేయడానికి ప్రభుత్వంచే అధికారం పొందిన ఏకైక బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఉంది. జనవరి 2వ తేదీ నుండి 11వ తేదీ మధ్య మొత్తం 571.8 కోట్ల రూపాయల విలువైన 897 ఎలక్టోరల్ బాండ్‌లను ఎస్‌బిఐ విక్రయించింది. కోల్‌కత్తాలో అత్యధికంగా 32.17 శాతం మేర 183.95 కోట్ల రూపాయల విలువైన 415 ఎలక్టోరల్ బాండ్‌లను విక్రయించినట్లు ఎస్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. గత నెలలో జారీ చేసిన 30వ విడత ఎలక్టోరల్ బాండ్ల విక్రయం మునుపటి కంటే 43 శాతం తగ్గుదల నమోదైంది. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలకు ముందుకు 29వ విడతగా నవంబరు 6 నుండి 20వ తేదీ మధ్య 1,006.03 కోట్ల రూపాయల విలువైన మొత్తం 1,109 ఎలక్టోరల్ బాండ్ల విక్రయాలు జరిగాయి. గత నెలలో 64.77 శాతం మేర 581 ఎలక్టోరల్ బాండ్లను డిజిటల్ చెల్లింపు సాధనాల ద్వారాను, మరో 316 చెక్కులు, డిమాండ్ డ్రాఫ్టల వంటి వాటి ద్వారా విక్రయిచబడినట్లు ఎస్‌బిఐ వెల్లడించింది.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్-I, నాగర్‌కర్నూల్ జిల్లా
Gaz No. 171/2023
సంఖ్య.G2/1530/22 తేది: 28.12.2023
భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము
నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని పంజుగుల గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.06 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్-72 (MJL-1) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.0.06 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరీ కెనాల్-72 (MJL-1) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.
షెడ్యూల్
గ్రామము : పంజుగుల మండలం : కల్వకుర్తి జిల్లా : నాగర్‌కర్నూల్
[illegible]
DIPR.RO.NO: 886/LA/PP/Advt/Pub/2023-24



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్-I, నాగర్‌కర్నూల్ జిల్లా
Gaz No. 01/2024
సంఖ్య.G2/1182/23 తేది: 05.01.2024
[illegible]
షెడ్యూల్
[illegible]
DIPR.RO.NO:882/LA/PP/Advt/Pub/2023-24

వార్త


దూరదృష్టి లేనివ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.

-ఉడ్రోవిల్సన్

# పంచాయతీలను పాడు చేయొద్దు

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలకపెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చేసరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ గ్రామీణవ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉంది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానిక సంస్థల ప్రతినిధులకు అప్పగించేందుకు పాలకపెద్దలు ఇష్టపడడం లేదు. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు ఇవే మాటలు చెప్తూనే ఉన్నారు. వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. వాటికి కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటి కప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవంగా చూస్తే గ్రామ సర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వచ్చారు. అధికారం లేని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. చివరకు స్వతంత్రంగా చీపురుకట్ట కొనలేని దురదృష్టపు పరిస్థితులు తెచ్చిపెట్టారు. ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాధాన్యత నేడు కానరావడం లేదనేది కాదనలేని వాస్తవం. ఇందుకు కారణం వారూ వీరు అనే దానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని చెప్పకతప్పదు. గ్రామ స్థాయిలో ఎన్నో కమిటీలుపెట్టి సర్పంచులను పక్కకు పెట్టారు. వారి ప్రమేయం లేకుండానే వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకు వచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఇలాంటి చర్యలతో ఉన్న ప్రాధాన్యత కూడా లేకుండాపోయింది. నేతలు వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలని నూతనోత్సాహంతో ఎందరో యువకులు ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో వ్యయప్రయాసలకులోనై సర్పంచులయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలను తీర్చేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలలో తాము ఏమీ చేయలేమనే విషయం అర్థంకావడానికి వారికి చాలా కాలం పట్టింది. అయితే తమ గ్రామప్రజలకు తాము చేసిన వాగ్దానాలు పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి కొన్ని గ్రామాల్లో పనులు పూర్తి చేశారు. అయితే ఎంతకూ ఆ బిల్లులు రాకపోవడం, ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి మరొకపక్క గ్రామప్రజల ముందు తలవంచుకోలేక డజన్ మందికిపైగా తెలంగాణరాష్ట్రంలోనే ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెందరో సర్పంచులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఈ పరిస్థితుల్లో జనవరి 31వతేదీతో వారి పదవీ కాలం గడువు పూర్తయిపోయింది. ఫిబ్రవరి ఒకటి నుంచి వారు మాజీలు అయిపోయారు. ప్రత్యేక అధికారులను నియమించారు. రికార్డులు అన్నీ స్వాధీనం చేసుకున్నారు. బిల్లులు వస్తాయోరావో తెలియదు. వస్తే ఎప్పుడు వస్తాయో చెప్పేవారు లేరు. అలాంటి వారిపరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులు అంటే ఎంతో గౌరవమర్యాదలు ఉండేవి. భారతదేశంలో స్థానికసంస్థలకు రెండువేల సంవత్సరాల కుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడికంటే ముందు నుంచే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. అప్పుడు కూడా గ్రామసభలుండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలతో ఆనాటి రాజరికం వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తి కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానికసంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు, చేర్పులు ఈ పంచాయతీ రాజ్ వ్యవస్థలో చేశారు. కానీ సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలకపెద్దలకు మనసు ఒప్పడం లేదు. రానురాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు, చేర్పులు చోటుచేసుకున్నాఎన్ని ప్రభుత్వాలుమారినా, ఎందరు నేతలు మారినా అధికార వికేంద్రీకరణలోమాత్రం ఆది నుంచి అధికారంలో ఉన్న పెద్దలు జాగ్రత్తపడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది లాంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రానికి మరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా వాయిదాలు వేసుకుంటూ ప్రత్యేక అధికారాలతో కాలం గడపడం ఏకోణంలో చూసినా సమంజసంకాదు. ప్రజాస్వామ్యానికి మూలమైన స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయొద్దు.

డబ్బులేని వారిని చట్టం శాసిస్తుంది. చట్టాన్ని ధనవంతులు శాసిస్తారు.



గోల్డ్‌స్మిత్

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### అప్రంటిస్ విధానం అన్యాయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6100 ఉపాధ్యాయ పోస్టులతో డిఎస్సీ వేయడానికి మంత్రివర్గం నిర్ణయం తీసుకొంది. అదేవిధంగా ఈడిఎస్‌సిద్వారా నియమించబడే ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాలు గౌరవ వేతనం ఇస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎన్నో ఉద్యమాల ద్వారారద్దు కాబడిన అప్రెంటిస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించడం తగదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రకాల అర్హతలతోపాటు టెట్ పరీక్షలో కూడా ఉత్తీర్ణత సాధించిన తర్వాత డిఎస్సీద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపడుతూఅప్రెంటిస్ విధానం అమలులోకి తేవడం ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తున్నది. అప్రెంటిస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. ఈ.డి.ఎస్.సి ద్వారా చేపట్టే నియామకాలన్నీ రెగ్యులర్ నియామకాలుగానే ఉండాలి. వారిని పూర్తి వేతనంతో నియమించాలి. అనేక ఉద్యమాలు, సమ్మెల ద్వారా సాధించుకున్న అప్రంటీస్ విధానం రద్దును తిరిగి తీసుకురావడం అన్యాయం.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### వీధి కుక్కల స్వైర విహారం

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారంచేస్తూ చిన్నపిల్లలను కరుస్తున్నాయి. గాయపరుస్తున్నాయి. చిన్న పిల్లల ఇంటి నుండి బయలుదేరి బడికి వెళ్లి తిరిగి ఇంటికిరావడం వీధి కుక్కలతో చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. కొన్ని కుక్కలకు చర్మంపై వెంట్రుకలు కూడా లేకుండా ఒక రకమైన వింత వ్యాధితో ఉంటున్నాయి. వీధులలోకుక్కలు గుంపులుగుంపులుగా తిరుగుతున్నాయి. బాటసారులపై కూడా దాడులు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలలో సిబ్బందితో వైద్య ఆరోగ్యశాఖ, పశుసంవర్ధకశాఖ సంయుక్త ఆధ్వర్యంలో వీధి కుక్కలకు టీకాలు వేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### చెడు అలవాట్లను మానుకోవాలి

భారత్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దక్షిణాసియాదేశాల్లో ఖైనీ, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల పెదవి, నోటికేన్సర్ కేసులు పెరుగుతున్నట్లు లాన్సెట్ అధ్యయనం వెల్లడించింది. కాబట్టి ఖైనీ, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తుల జోలికిపోకుండా జాగ్రత్తపడాలి. ఒకవేళ అలవాటు ఉంటే వెంటనే మానుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### సమాచార కమిషనర్లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధం లాంటిది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమాచార హక్కుఅమలు తీరుకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్ర సమాచార కమిషన్‌లో లక్షలాది రెండవ అప్పీలు పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలకు కావలసిన సమాచారం సకాలంలో రాకపోవడం వల్ల సమాచార హక్కు చట్టం అమలు సక్రమంగా లేదు. అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు కూడాలేవు. మూలకు పడవేసి ఉంచారు. అధికారులకు అవగాహన లేదు. కొత్త ప్రభుత్వం తక్షణమే స్పందించి సమాచార హక్కుచట్టం అమలుతీరు మెరుగుపరిచేందుకు కృషి చేస్తూ సమాచార హక్కు కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### డిఎస్సీ మెగా జగన్నాటకం

ఐదేళ్లక్రితం పాదయాత్రలో భాగంగా జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రలోని రాజాం, శ్రీకాకుళంలలో జరిగిన బహిరంగ సభలో 23వేల టీచర్ పోస్టులతో అధికారంలోనికి వస్తే భర్తీ చేస్తామని, యేటేటా డిఎస్సీ ప్రకటిస్తామని, జాబ్ క్యాలెండరన్ విడుదల చేస్తామని మెగా హామీనే ఇచ్చారు. తీరా ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్లు కావస్తున్నా మెగా కాదు కనీసం మినీ అయిన ప్రకటించకపోవడం విడ్డూరం. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో డిఎస్సీ నాటకానికి తెరతీశారు. ఐదేళ్లుగా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసి నిరుద్యోగులను నిలువునా దగా చేశారు. ఒకసారి 23వేల పోస్టులు భర్తీ అన్నారు. మరోసారి 18,250 ఖాళీలు ఉన్నట్లు అసెంబ్లీ సాక్షిగా లెక్కలు వల్లించారు. ఇంకోసారి మాటమరిచి 8,366 మాత్రమే అంటూ సర్దిచెప్పారు. పోస్టులు భర్తీ చేయకుండానే పోస్టుల సంఖ్యకు కోత పెట్టేశారు.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళం

### పిల్లలపై ఒత్తిడి పెంచొద్దు

విద్యార్థుల వార్షిక పరీక్షలు మొదలవుతున్నాయి. ఇక పిల్లలపై ఒత్తిడి పెరుగుతుంది. తల్లిదండ్రులు వారి పిల్లలను ఇతర పిల్లలతో పోల్చడం, వారికి రాబోయే మార్కులకు టార్గెట్ పెట్టడం, కాస్త తక్కువస్థాయి ఉన్న వారిని నిరుత్సాహ పరచడం పూర్తిగా మానుకోవాలి. మనపిల్లలకోసం ఇతరులతో గొప్పలు చెప్పుకోవడం మానాలి. ఉపాధ్యాయుల సూచనలను పాటించాలి.

-బోల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే

**డ్రగ్స్ వినియోగంలో కానీ, వ్యాపారంలో కానీ పట్టుబడితే జీవితకాలం జైళ్లలో మగ్గిపోవాలనే భయం నేరస్తుల్లో ఏర్పడాలి. అందుకు ముఖ్యంగా దర్యాప్తు అధికారులు తమ చదువు, అనుభవం, తెలివి, సామర్థ్యం, నైపుణ్యం అన్నీ కేసుల పరిశోధనలలో చూపించాలి. జాతి భవిష్యత్తునే తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.**

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవ జాతిని ప్రధానంగా యువతను పట్టి పీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతోసహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారి తీస్తున్నదని దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందనిఎంతోకాలంగా పాలకులు పదేపదే చెబుతున్నారు. దీనిని ఎలా నిరోధించాలో కూడా తెలియంది ఏమీకాదు. కానీ ఆ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈమత్తు రక్కసి పోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా ఈమత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. గత ఐదేళ్లుగా పరిశీలిస్తే వేలాది కోట్ల రూపాయల విలువైన మత్తుమందులు పట్టుబడుతూనే ఉన్నాయి. ఈ మత్తు వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతకంతకు పెరిగిపోతున్నది. అంతర్జాతీయ హెరాయిన్ వాడకం దాదాపు రెండు వేల టన్నులకు మించిందంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటిఎనభై లక్షల మంది మైనర్లు మత్తు పదార్థాలకు అలవాటుపడినట్లు కేంద్ర అధ్యయనంలో బయటపడింది. కోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించినట్లు దాదాపు 16కోట్ల మందికిపైగా మద్యానికి అలవాటుపడ్డారని, మూడు కోట్ల పదిలక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో రెండుకోట్ల అరవై లక్షల మందికిపైగా డ్రగ్స్‌కు అలవాటుపడ్డారని కేంద్రం నివేదికలో వెల్లడించింది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తంలో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, ఇంకొన్ని రెస్టారెంట్లు మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగరాలశివారుల్లోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. పట్టుబడిన కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లోనే వీగిపోతున్నాయి. తాజాగా హైదరాబాద్‌కు సంబంధించి వివిధ అబ్కారీ పోలీసుస్టేషన్లలో నమోదైన ఆరుకేసులను న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. వాస్తవంగా ఈ కేసుల పూర్వాపరాలు పరిశీలిస్తే అప్పట్లో తెలంగాణాలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. డ్రగ్స్‌సరఫరాలో కీలక సూత్రధారి, ఎంతోకాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకొంటున్న కెల్విన్‌ను వ్యూహాత్మకంగా వలపన్ని పట్టుకొన్నారు. అతడి సెల్‌ఫోన్, బ్యాంకుఖాతాల ఆధారంగా దాదాపు అరవైమందిని విచారించారు. ముప్పై మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొందరు ప్రముఖులను విచారణ చేసే సందర్భంగా చేసిన హడావుడి అంతాఇంతాకాదు. ఈ కేసులు దర్యాప్తుకు సీనియర్‌అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకబృందాన్ని (సిట్)ఏర్పాటుచేశారు. మాదకద్రవ్యాల వ్యాపారంలోకానీ వినియోగంలో కానీ ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించే ప్రసక్తేలేదని పెద్దపెద్ద ప్రకటనలు, హెచ్చరికలు జారీచేశారు. అప్పటి నుండి విచారణ జరుగుతూనే ఉంది. అందులో కొన్ని కేసులు గతంలోనే న్యాయస్థానం కొట్టివేయగా తాజాగా గురువారం మరో ఆరు కేసులు సరైన రుజువులు లేని కారణంగానే వీగిపోయాయి. సాక్ష్యాలు లేకపోవడమే కాదు, పాటించాల్సిన విధానాన్ని కూడా పాటించలేదని దర్యాప్తు అధికారులపై కోర్టు అసహనం వ్యక్తంచేసింది. కేసులను సమర్థవంతంగా దర్యాప్తు చేసి తిరుగులేని, సాక్ష్యాలు, రికార్డులతో న్యాయస్థానాల ముందు దర్యాప్తు అధికారులు రుజువుచేయలేక పోయారనే అధికారుల అసమర్థత మరొకసారి బయటపడింది. ప్రధాన నిందితుడు కెల్విన్‌పై నమోదైన కేసు మాత్రం ఇంకా విచారణ దశలో ఉంది. ఇక్కడేకాదు దేశవ్యాప్తంగా డ్రగ్స్‌కు సంబంధించిన చాలాకేసుల్లో దర్యాప్తు అధికారులు సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానాల ముందు రుజువుచేయడంలో విఫలమవుతున్నారు. గత అయిదేళ్లుగా డ్రగ్స్‌కు సంబంధించిన కేసులను పరిశీలిస్తే నాలుగు శాతం కేసుల్లో కూడా శిక్షలు పడలేదనే రికార్డులే వెల్లడిస్తున్నాయి. కేసులు నమోదు చేసేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులోనూ న్యాయస్థానాల ముందు రుజువు చేయడంలోనూ అధికారులలో ఉండడం లేదనేవాదన తోసిపుచ్చలేం. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో పదునైన చట్టాలతో అడుగులు ముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, థాయిలాండ్, సౌదీ అరేబియా, కంబోడియా, ఇండోనేషియా, ఉత్తరకొరియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్షలు వేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఫిలిప్పీన్స్‌లో అయితే ఒకసారి ఆ పాలకులు మరో అడుగు ముందుకువేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైన వందలాది మందిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధం చేసేందుకు యేటా వేలాది కోట్లు ఖర్చు పెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాల వ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదో నామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయలేకపోతున్నారు. ఫలితంగా ఈ మత్తువ్యాపారం అంతకంతకు పెరిగిపోతున్నది. ఇక గంజాయిసాగుఊహించని రీతిలో విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. తెలుగు రాష్ట్రాల్లోనూ అటవీ ప్రాంతాల్లో వేలాది ఎకరాల గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం. క్వింటాళ్ల కొద్దీ గంజాయి పట్టుబడుతూనే ఉంది. గంజాయి రవాణాలోనూ, వినియోగంలోనూ ఉన్నత చదువులు అభ్యసించిన విద్యార్థులు కూడా భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలు కూడా ఒకవ్యూహం ప్రకారంఎరవేసిమత్తులోకి దించుతున్నారు. ఈ వారంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గంజాయితో తయారుచేసిన చాక్లెట్లను పిల్లలకు అమ్ముతూపట్టుబడ్డారు. ఆ చాక్లెట్లు తిన్నపిల్లలు వెకిలి, వింత చేష్టలతో వ్యవహరిస్తుండడంతో ఆ ఉపాధ్యాయులు పోలీసుల దృష్టికి తీసుకుపోవడంతో ఇదిబయటపడింది. మాదకద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న అరిష్టం అంతాఇంతా కాదు. కోట్లాది మంది చితికిపోతున్నారు. అనేక ప్రమాదాలకు, నేరాలకు ఇవి కారణమవుతున్నాయని ఎన్నో నివేదికలు, అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దీనికితోడు ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసుల దర్యాప్తులోనే బయటపడింది. ఈ మత్తులో ఉన్నప్పుడు వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. ఆ మధ్య తమిళనాడులో మత్తులో ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికిన సంఘటన దిగ్భ్రాంతికి గురి చేసింది. కుటుంబం మొత్తాన్ని చంపిన తర్వాత మత్తు దిగిన తర్వాత తను చేసిన ఘోరాన్ని చూసి ఆ వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకు ముందు రోజు తండ్రినే కిరాతకంగా నరికిచంపాడు ఒక యువకుడు. ఆ యువకుడు కూడా పూర్తిగా మాదకద్రవ్యాల మత్తులో ఉన్నట్లు దర్యాప్తు అధికారులు చెప్పారు. ఇలాంటి సంఘటనలు ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివారుల్లో జరుగుతున్న రేవ్ పార్టీల్లో యువతీయువకుల్లో అధికశాతం ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులోనే బయటపడుతున్నాయి. దర్యాప్తుల్లోని డొల్లతనంలో వీగిపోతున్న కేసులే మళ్లీ మళ్లీ ఈ వ్యసనం విస్తరించడానికి దోహదపడుతున్నాయి. ఏదోరకంగా శిక్షల నుండి తప్పించుకోవచ్చనే నమ్మకం పెరిగిపోతున్నది. పాలకులు ఆలోచించాలి. డ్రగ్స్ వినియోగంలో కానీ, వ్యాపారంలో కానీ పట్టుబడితే జీవితకాలం జైళ్లలో మగ్గిపోవాలనే భయం నేరస్తుల్లో ఏర్పడాలి. అందుకు ముఖ్యంగా దర్యాప్తు అధికారులు తమ చదువు, అనుభవం, తెలివి, సామర్థ్యం, నైపుణ్యం అన్నీ కేసుల పరిశోధనలలో చూపించాలి. జాతి భవిష్యత్తునే తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు. ●

## ఒక్క మాట

# 'కలాలపై తూటాలు' యుద్ధ నేరాల వంటివే..


డి.జె.మోహన్‌రావు

ఈ వేగవంతమైన ప్రపంచంలో మనం అంతే వేగంగా ప్రపంచంలోని జరుగుతున్న వివిధ సంఘటలన్నీ తెలుసుకుంటున్నాం. వీటిని అందించడంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిది. ఇటీవల కాలంలో గాజాలో జరుగుతున్న యుద్ధాన్ని వీడియోల రూపాల్లో, వార్తల రూపంలో బాహ్య ప్రపంచానికి తెలపడానికి వందల మంది జర్నలిస్టులు రాత్రనక, పగలనక అనేక కష్టాలు పడుతున్నారు. ఈ క్రమంలో కొందరు అసువులు బాశారు. ఐక్యరాజ్యసమితి నిపుణులు గాజాలో జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలపై జరిగిన ఘోరమైన దాడులను ఖండించారు. నిపుణులు విడుదల చేసిన ఒక ప్రకటనలో గాజాపై యుద్ధాన్ని ఇటీవలి చరిత్రలో జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన సంఘర్షణగా అభివర్ణించారు. గాజాలో రిపోర్టింగ్ చేస్తున్న పాలస్తీనా జర్నలిస్టులు మారణహోమం, విధ్వంసం మధ్య తమ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బయట ప్రపంచానికి కనిపించని భయానక సంఘటనలను బహిర్గతం చేస్తున్నారు. అక్కడి జర్నలిస్టులు బాంబు పేలుళ్లలో తమ ఇళ్లు, కుటుంబ సభ్యులను కోల్పోవడమే కాకుండా పూర్తి ముట్టడి కారణంగా పరిమిత ఆహారం, నీరు, విద్యుత్‌తో భయంకరమైన జీవన పరిస్థితులను కూడా ఎదుర్కొంటున్నారు. అక్టోబర్ 7 నుండి, గాజాస్ట్రిప్‌లో 122 మంది జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది తమ నిర్వహణలో ప్రతిరోజూ తమ సొంత జీవితాలను పణంగా పెట్టి సేవలందిస్తున్నారు. జర్నలిస్టులు ముఖ్యమైన సమాచార వనరుగా అవసరమైన పాత్రను పోషిస్తారు. జర్నలిస్టుల రక్షణ కమిటీ (సి.పి.జె) అనేది జర్నలిస్టులను చంపడం, తప్పిపోవడం, నిర్బంధించడం, గాయపరచడం లేదా బెదిరించడం, మీడియా కార్యాలయాలు, జర్నలిస్టుల ఇళ్లకు నష్టం కలిగించడం వంటి అనేక ధృవీకరించని నివేదికలను కూడా పరిశీలిస్తోంది. మానవ హక్కుల మండలి నియమించిన నిపుణులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తూ ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో ముఖ్యంగా గాజాలో జర్నలిస్టులు, మీడియా ఉద్యోగులపై భయంకరమైన పరిస్థితులను ఎత్తిచూపారు. హమాస్ తీవ్రవాద దాడుల తర్వాత జర్నలిస్టులపై వేధింపులు, బెదిరింపులు, దాడులు పెరిగిన గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో డజన్ల కొద్దీ పాలస్తీనా జర్నలిస్టులను ఇజ్రాయెల్ దళాలు అదుపులోకి తీసుకున్నాయి. గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తుతున్న సైనిక కార్యకలాపాలను దానిని కవర్ చేసే పాత్రికేయులకు అత్యంత ఘోరంగా ప్రమాదకరంగా మారాయని ఐక్యరాజ్యసమితి స్వతంత్ర మానవ హక్కుల నిపుణులు ఫిబ్రవరి 1నాడు హెచ్చరించారు. గాజాలో మీడియాలపై దాడులు, ఇతర జర్నలిస్టులు గాజాలోకి ప్రవేశించకుండా ఆంక్షలు, ఇంటర్నెట్ తీవ్రమైన అంతరాయాలతో కలిపి గాజా ప్రజలతోపాటు బయటి ప్రపంచం సమాచార హక్కుకు ప్రధాన అవరోధాలు. గాజాలోకి జర్నలిస్టులను అనుమతించాలని, ఆక్రమిత పాలస్తీనా భూభాగంలోని జర్నలిస్టులందరి భద్రతను కాపాడాలని నిపుణులు ఇజ్రాయెల్ అధికారులను కోరారు. జర్నలిస్టులు అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం పౌరులుగా రక్షణ పొందేందుకు అర్హులు. జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని దాడులుచేయడం, హత్యలు చేయడం, యుద్ధ నేరాలుఅని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు జర్నలిస్టులపై జరిగే నేరాలకుసంబంధించిన, ప్రమాదకరమైన దాడులకు సంబంధించిన వారినిశిక్షించవలసిన అవసరం ఉంది. ●

# గగుర్పాటు కలిగిస్తున్న వారసుల యుద్ధం

రత్నకుమారి

ఆంధ్రప్రదేశ్‌లో అన్నా చెల్లెలు నూతన చరిత్రను సృష్టిస్తున్నారు. అయితే నిస్సందేహంగా ఈ నూతనచరిత్ర భావి తరాలు తెలుసుకొని ఉత్తేజం పొందేది మాత్రం కాదు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ షర్మిల రామలక్ష్మణులా, కృష్ణార్జునల్లా, భట్టి విక్రమార్కులా కలిసి మెలిసి రాజకీయ ప్రయాణం సాగిస్తారని వైఎస్ అనుచరులు, ఆయన అభిమానులు, ప్రజలు భావించారు. వాలి సుగ్రీవులా సుందోపసుందిడిలా జగన్ షర్మిల ప్రత్యర్థులుగా మారి ముఖాముఖి మొహరించి యుద్ధ సన్నాహాలు చేయడం వైయస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులలో కంపరాన్ని కలిగిస్తోంది. నిజమే రాజశేఖర్‌రెడ్డి సాహసం, మొండితనం, జనాకర్షణ శక్తి, అనుచరులను కాపాడుకోగల నాయకత్వ లక్షణాలు జగన్ షర్మిలకు వారసత్వంగా అబ్బినాయి. కానీ వైయస్ రాజశేఖర్‌రెడ్డిలో ఉన్న సంయమనం, సరళత, పట్టు విడుపు ధోరణి, తన మన భావం వీరిద్దరిలో పూర్తిగా లోపించినది. కాబట్టి వేర్వేరు రాజకీయ పార్టీల సారథ్యం మాటున వీరు మోగిస్తున్న యుద్ధభేరీల కాలకూట విషం ఘనమైన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసత్వాన్ని పలుచన చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల నియామకం జీవచ్ఛవంలా మారిన ఎపి కాంగ్రెస్ ప్రాణవాయువును అందించిన మాట వాస్తవమే. అందుకే కాబోలు కెవిపి రామచంద్రరావు, ఎన్ రఘువీరారెడ్డి, జెడి శీలం, పల్లెంరాజు లాంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరిగి జవసత్వాలు సమకూర్చుకొని క్రియాశీలం అవుతున్నారు. ఇదే సమయంలోనే పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల వేగం పెంచారు. జిల్లాల పర్యటనలు ప్రారంభించి చెల్లా చెదురైన కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కూడగడుతూ దూసుకువెళుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి షర్మిలకు సోదరుడు అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద విమర్శల తీవ్రతను పెంచారు. ఎపికి ప్రత్యేక హోదా సాధన వైఫల్యం మీద, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ మీద, పోలవరం జాప్యం మీద, మూడు రాజధానుల సాగతీతపైన వైఎస్ షర్మిల పిసిసి అధ్యక్షురాలి హోదాలో ఎటువంటి మొహమాటం లేకుండా ఎపి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మీద, అధికార వైసిపి నాయకుల వ్యవహారశైలి పైన డైరెక్ట్ అటాక్ చేయడం వైసిపి శ్రేణులను బిత్తరపోయేలా చేసింది. అంతేకాకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే వైవి సుబ్బారెడ్డి, సాయిరెడ్డి, రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ వర్ణించి పుండు మీద కారం చల్లింది. సోదరుడు జగన్ కారాగారంలో ఉన్నప్పుడు వైసీపీని బతికించడం కోసం తనబిడ్డల బాగోగులను చూడకుండా జగన్ కోసం సుదీర్ఘంగా 3200 కిలోమీటర్లపైన మరో ప్రజాప్రస్థానం పాదయాత్రను చేశానని వ్యక్తిగత విమర్శలు చేసింది. ఇక వైయస్ షర్మిలను ఉపేక్షిస్తే పుట్టి మునుగుతుందని అధికార వైసిపి శ్రేణులు కూడా షర్మిలనుటార్గెట్



చేస్తూ ఎదురుదాడి ప్రారంభించాయి. మరో ప్రజాప్రస్థానం పాదయాత్రకు షర్మిల తీసుకున్న అనుమతుల మీద సంశయాలను ప్రజలలో వ్యాపింపచేశాయి. షర్మిల భర్త బ్రదర్ అనిల్ వ్యాపారాలకు జగన్ సహకరించాలంటూ షర్మిలను కార్నర్ చేశారు. పనిలో పనిగా ముఖ్యమంత్రి జగన్ కూడా కాంగ్రెస్ అధిష్టానం వైఎస్ కుటుంబంలో చిచ్చుపెట్టిందని, అప్పుడు మంత్రి పదవి ఆశచూపి తమ చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డిని తన తల్లి మీద పోటీ చేయించిందని ఇప్పుడు సోదరి షర్మిలను పిసిసి పదవి ఇచ్చి తన మీదికి రెచ్చగొట్టి విభజించు పాలించు వ్యూహం అమలు చేస్తున్నారని జగన్ ఆక్రోసించాడు. వైయస్ షర్మిల ఏమాత్రం తగ్గకుండా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంలో కలతలకు జగన్ కారణమంటూ ఇందుకు తమ తల్లివిజయమ్మ సాక్ష్యంఅంటూ తన బిడ్డల మీద ఒట్టు అంటూ మరింత కాక రేపింది. ఎపి రాజకీయాల్లోకి వైఎస్ షర్మిల రంగ ప్రవేశమే వారసుల మధ్య ఇంత ఉద్రిక్తతను కలుగచేస్తే ఎన్నికల క్రతువు ముగియనున్నరోజులలో ఇద్దరి మధ్య ఎంత బీభత్సరసాన్ని చూడాల్సి వస్తుందో కదా. అయితే వైయస్ జగన్ వైయస్ షర్మిల తెలుసుకోవాల్సిన విషయం ఒకటి ఉంది. చరిత్రలో ఆధిపత్యం కోసం రాజ్యాధికారం కోసంవారసుల మధ్య చెలరేగిన యుద్ధాలన్నీ దుఃఖాంతమే అయ్యాయి. ఎదుటి పక్షాన్ని సమూలంగా తుడిచేశాయి. వారసత్వ పోరులో గొప్పగొప్ప రాజవంశాలన్నీ కూలిపోయాయి. తన సోదరులను వధించి రాజ్యాధికారం చేపట్టిన చండఅశోకుని మొదలుకొని ఢిల్లీ సుల్తానుల వంశాలలోనూ, మొగలాయి రాజకుమారుల మధ్య జరిగిన వారసత్వ యుద్ధాలు ఈ నిజాలను పదేపదే నిర్ధారించాయి. మొగల్ చక్రవర్తి షాజహాన్ చివరి సంవత్సరాలలో ఆయన మొదటి కుమారుడు, ధారాసికో, మూడవ కుమారుడు ఔరంగజేబు మధ్య జరిగిన వారసత్వ ఆధిపత్య యుద్ధం అత్యంత విషాదమైనదిగా చరిత్రలో లిఖించబడింది. ఔరంగజేబు ధారాసికో సైన్యాధిపతులను యుద్ధంలో ఓడించి మొగల్ రాజ్యాధికారాన్ని కైవసం చేసుకున్నాడు. ఔరంగజేబు మినహాయించి షాజహాన్ కుమారులందరూ వధించబడ్డారు. ఇది ఆనవాయితీగా మారి ఔరంగజేబు మరణానంతరం మొగల్ రాజకుమారుల మధ్య ప్రతి దశలోనూ చెలరేగిన వారసత్వ యుద్ధాల వల్ల మొగల్ వంశమే నిర్వీర్యమైంది. కనుక రాబోయే ముప్పును గ్రహించి జగన్, షర్మిల సంయమనం పాటించాలి. మధ్యయుగ చరిత్రనే కాక నేటి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రను కూడా పరిశీలిస్తే మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా వారసత్వ యుద్ధం జరిగింది. తెలుగుదేశంపార్టీ నాయకత్వం చంద్రబాబు నాయుడు చేతికి వచ్చాక కాలగమనంలో చంద్రబాబు నిరాదరణకు గురైన నందమూరి హరికృష్ణ అసంతృప్తితో 'ఆకర్షించు వాడుకో వదిలేయ్' అనేది మీ సిద్ధాంతం అంటూ చంద్రబాబును ఘాటుగా విమర్శించి సొంతంగా అన్నా టిడిపి (1999)నీ స్థాపించిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. అన్న టిడిపి గుర్తు గంట సింబల్. ఒకరి మోసాలను ఒకరు ఎత్తి చూపుకున్నారు. కానీ ఎన్నికల్లో గుడివాడలో పోటీ చేసిన హరికృష్ణ ఓడిపోవడంతోపాటు ఇతర ప్రాంతాలలో పోటీ చేసిన అన్న టిడిపి అభ్యర్థులు అందరూ ఓడిపోవడంతో తెలుగుదేశం పార్టీలో వారసత్వ యుద్ధం ముగిసింది. ●

# రాజకీయాల్లోకి మరో తమిళ హీరో విజయ్



## పార్టీ పేరు 'తమిళవేట్రి కజగమ్'

**చెన్నై, ఫిబ్రవరి 2:** ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. ఎన్నో ఊహాగానాలు, వార్తలకు తెర దించుతూ కొత్త పార్టీని పెడుతున్నట్లు తమిళ హీరో విజయ్ దళపతి తెలిపారు. తమిళగ వెట్రి కజగమ్, టివిపి పేరుతో పార్టీని స్థాపిస్తున్నట్లు విజయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని హీరో విజయ్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ క్రమంలో తమిళగ వెట్రి కజగమ్ పార్టీ నేతలు విజయ్‌ని పార్టీ అధినేతగా ఎన్నుకున్నారు. తమిళగ వెట్రి కజగమ్ అంటే తమిళనాడు విజయ పార్టీ అని అర్థం. అయితే తాము 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడంలేదని విజయ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ప్రకటించేది లేదని తేల్చి చెప్పారు. ఈ నిర్ణయాన్ని తమ పార్టీ జనరల్ అండ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్నట్లు విజయ్ తెలిపారు. తమిళగవెట్రి కజగమ్ పార్టీ ముఖ్య ఉద్దేశం 2026లో తమిళనాడులో జరిగే అసెంబ్లీ ఎన్నికలేనని ఆ నిర్ణయంతో స్పష్టం అవుతోంది. అయితే హీరో విజయ్ పార్టీ పెట్టనున్నట్లు గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఆ దిశగానే విజయ్ చేసిన కొన్ని ప్రకటనలు, చేసిన పనులు ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నారనే వార్తలకు బలం చేకూర్చాయి. కానీ ఆయన మాత్రం ఎక్కడా బహిరంగంగా ప్రకటన చేయలేదు. ఈ క్రమంలోనే ఇటీవల తన అభిమానులు, సన్నిహితులు, ఇతర వర్గాల వారితో విజయ్ వరుస భేటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రాజకీయాల్లోకి విజయ్ అరంగేట్రం చేస్తారనే వార్తలు జోరందుకున్నాయి. ఈ క్రమంలోనే విజయ్ తాజాగా పార్టీ పేరును ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు తాను ఒప్పుకున్న సినిమాలను పూర్తిచేయాలని తాను నిర్ణయం తీసుకున్నట్లు విజయ్ వెల్లడించారు. అలా చేసినప్పుడే పార్టీ కార్యక్రమాల కోసం తన పూర్తి సమయాన్ని వెచ్చించే అవకాశం ఉంటుందని, రాజకీయాల్లో ప్రజలకు సేవచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తమిళగ వేట్రి కజగమ్ పార్టీ పెట్టి రాజకీయాల్లోకి రావడం, తమిళనాడు ప్రజలకు కృతజ్ఞతగా భావిస్తున్నానని తెలిపారు.

# జార్ఖండ్ సిఎంగా చంపయ్ సోరెన్ ప్రమాణం



**రాంచీ, ఫిబ్రవరి 2:** జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంపయ్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్, జెఎంఎం, ఆర్జేడీ ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతు తెలిపారు. 10 రోజుల్లో బల నిరూపణ చేసుకోవాలని గవర్నర్ ఆదేశించారు. బలనిరూపణ వరకు ఉండేందుకు జెఎంఎం సంకీర్ణ ఎమ్మెల్యేలు హైదరాబాద్ చేరుకున్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో జార్ఖండ్ ఎమ్మెల్యేలు మరికాసేపట్లో రానున్నారు. మాజీ సిఎం హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారుల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. చంపయ్ సోరెన్ 1956 నవంబర్‌లో జిలింగోరా గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించారు. మెట్రిక్యులేషన్ చదివారు. తొలిసారిగా 1991లో సెరికేలా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి వరుసగా విజయం సాధిస్తూనే ఉన్నారు. జెఎంఎం అధినేత శిబూ సోరెన్‌కు విధేయుడిగా పేరుగాంచారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అయితే శిబూ సోరెన్ కుటుంబంతో చంపయ్ సోరెన్‌కు ఎలాంటి బంధుత్వం లేదు. హేమంత్ సోరెన్ కుటుంబంతో సన్నిహితంగా ఉంటారు. చంపయ్‌ను ప్రజలు జార్ఖండ్ టైగర్ అని పిలుస్తుంటారు. ఇప్పటివరకు రాష్ట్రంలో రవాణా మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు అరెస్ట్ చేశారు. రాంచీలోని ప్రత్యేక మనీలాండరింగ్ నిరోధక చట్టం కోర్టులో ప్రవేశపెట్టారు. తదుపరి విచారణ నిమిత్తం సోరెన్‌ను 10 రోజులపాటు ఆయనను తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానంతమ తీర్పును శుక్రవారానికి రిజర్వ్‌చేసింది. అలాగే సోరెన్‌ను ఒకరోజుపాటు జ్యుడిషియల్ కస్టడీకి తరలిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టును హేమంత్ సోరెన్ ఆశ్రయించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం స్పష్టం చేసింది.




# ఢిల్లీలో ఆప్, బిజెపి హోరాహోరీ నిరసనలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఆప్, బిజెపి కార్యకర్తలు హోరాహోరీ నిరసనలతో ఢిల్లీలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. చండీగఢ్ ఎన్నికల్లో మోసం చేశారని ఆరోపిస్తూ బిజెపి ప్రధాన కార్యాలయం వద్ద ఆప్ నిరసన చేపట్టింది. అటు కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఆప్ కార్యాలయం వద్ద బిజెపి కూడా ఆందోళన నిర్వహించింది. పరిస్థితుల్ని అదుపు చేయడానికి పోలీసులు భారీ భద్రతను మోహరించారు. బిజెపి ప్రధాన కార్యాలయం వద్ద నిరసనలో పాల్గొనటానికి వెళుతున్న ఆప్ వాలంటీర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆప్ ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. 25 మందికి పైగా నాయకులను సింఘు సరిహద్దు వద్ద నిర్బంధించారు. వీరిలో హర్యానా ఆప్ చీఫ్ సుశీల్‌గుప్తా కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఆప్‌కార్యాలయం వద్ద బిజెపి కార్యకర్తలు భారీ స్థాయిలో చేరారు. కేజ్రీవాల్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ ప్రభుత్వం అవినీతికి పర్యాయపదంగా మారిందని బిజెపి ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ అన్నారు. ఢిల్లీ ఆప్ సర్కార్ రోజుకో స్కామ్ బయటపడుతుందని దుయ్యబట్టారు. ఢిల్లీ జల్ బోర్డులో కుంభకోణంజరిగిందని ఆరోపించారు. ఈ నిరసనలో జనం రావడంతో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌కు వెళ్లే అనేక రహదారుల్లో పోలీసులు బారికేడ్లు వేశారు.

# జార్ఖండ్ అంశంపై పార్లమెంట్‌లో తీవ్ర చర్చ..విపక్షాల వాకౌట్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఝార్ఖండ్ అంశంపై వాడీవేడిగా చర్చ జరుగుతోంది. శుక్రవారం ఉభయ సభలు ప్రారంభమైన తర్వాత ఇండియా కూటమి నేతలు హేమంత్ సోరెన్ అరెస్టు అంశాన్ని లేవనెత్తారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ 'బీహార్‌లో నితీశ్ కుమార్ రాజీనామా చేసిన 12 గంటల్లోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. ఝార్ఖండ్‌లో మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉన్నా చంపయీ సోరెన్ ప్రమాణ స్వీకారాన్ని జాప్యం చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభు త్వ ప్రోద్బలంతోనే హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారని, రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం ముక్కలు చేస్తోంది' అని ఆరోపించారు. ఖర్గే వ్యాఖ్యలను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తోసిపుచ్చారు. 'జార్ఖండ్‌లో వెలుగుచూసిన భారీ భూ కుంభకోణం కారణంగా ఆయన సిఎం పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. పెద్దఎత్తున అవినీతికి పాల్పడిన వ్యక్తికి కాంగ్రెస్ మద్దతు తెలుపుతోంది. ఇది ఆ పార్టీ వైఖరికి నిదర్శనం' అని విమర్శించారు. మరోవైపు లోక్‌సభలోనూ ఈ అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర చర్చ జరిగింది. ఈ క్రమంలో కేంద్రం వైఖరికి నిరసనగా ఉభయ సభల నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరుగుతుందని గురువారం కాంగ్రెస్ పార్టీ బెంగళూరు గ్రామీణ ఎంపి డికే సురేష్ వ్యాఖ్యానించారు. దీనిపై ఉభయసభల్లోనూ తీవ్ర దుమారం చెలరేగింది. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని రాజ్యసభలో పీయూష్ గోయల్ డిమాండ్ చేశారు. దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్ధాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని ఖర్గే స్పష్టం చేశారు. డికె సురేష్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలని, ఆయనపై పార్టీ తక్షణం చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. మరోవైపు ఉభయసభల్లో ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు పార్లమెంట్‌లోని తన ఛాంబర్‌లో కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. దీనికి హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు ప్రహ్లాద్ జోషి, అనురాగ్ ఠాకూర్, నితిన్ గడ్కరీ, అర్జున్ రామ్ మేఘ్‌వాల్ హాజరయ్యారు.

# కెన్యాలో భారీ పేలుడు: ఇద్దరు మృతి, 300 మందికి గాయాలు

**నైరోబీ, ఫిబ్రవరి 2:** కెన్యా రాజధాని నైరోబీలో గురువారం రాత్రి భారీ పేలుడు జరిగింది. గ్యాస్ రీఫిల్లింగ్ కంపెనీలో గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. దీంతో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు మరణించగా, మరో 300 మందికి తీవ్ర గాయాలయ్యారు. నైరోబీలోని ఎంబాకాసిలోని స్కైలైన్ ఎస్టేట్ సమీపంలోని కంటైనర్ కంపెనీలో పేలుడు జరిగినట్లు కెన్యా రెడ్‌క్రాస్ వెల్లడించింది. ఆ ప్రాంతం మొత్తం మంటల్లో చిక్కుకొని చుట్టుపక్కన ప్రదేశాలకు వ్యాపించినట్లు తెలిపింది. ఒక్కసారిగా పేలుళ్ల శబ్దం రావడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రమాదం తీవ్రతకు కంపెనీకి చెందిన రెండు భవనాలు పూర్తిగా దగ్ధం అయ్యాయి.



అనేక అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లకు మంటలు వ్యాపించాయి. అక్కడే ఉన్న వాహనాలు, వ్యాపార సముదాయాలు, ఇళ్లు కాలిబూడిదయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు పరిసర భవనాల్లో చిక్కుకుపోయారని అక్కడి అధికారులు తెలిపారు. ఈ క్రమంలో భారీగా ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం. గాయపడిన వారికి స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

# భారతీయులకు వీసా ఆన్ అరైవల్ సదుపాయం

**దుబాయ్, ఫిబ్రవరి 2:** భారత్‌కు చెందిన ఎంపిక చేసిన పాస్‌పోర్టు హోల్డర్లకు దుబాయ్‌లోని ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ సంస్థ ప్రీ అప్రూవ్డ్ వీసా ఆన్ అరైవల్ సదుపాయాన్ని ప్రారంభించింది. తమ ఎయిర్‌లైన్స్‌లో విమాన ప్రయాణం కోసం బుక్ చేసుకున్నవారికి ఈ సర్వీస్ అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ ప్రకటించింది. ప్రయాణికులు ఆరు నెలల యూఎస్ వీసా, యూఎస్ గ్రీన్‌కార్డు, యూరోపియన్ యూనియన్ లేదా యుకె రెసిడెన్సీని తప్పనిసరిగా కలిగి ఉండాలి. దుబాయ్ వీసా ప్రాసెసింగ్ సెంటర్‌జారీ చేసే 14 రోజుల సింగిల్ ఎంట్రీ వీసా భారతీయులు దుబాయ్ చేరుకున్న తర్వాత వారి ప్రవేశ ప్రక్రియను సులభతరం చేసేందుకు ఉపయోగపడుతుంది. ఈ ఎయిర్‌లైన్ అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కొచ్చిన్, కోల్‌కతా, ముంబయి, తిరువనంతపురంలకు రవాణా సేవలందిస్తోంది.

# ఐదోసారీ డుమ్మా..ఇడి సమన్లను తిరస్కరించిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీల్యాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఇడి విచారణకు హాజరుకావడం లేదు. దర్యాప్తు సంస్థ ఇప్పటివరకు ఐదుసార్లు సమన్లు ఇవ్వగా, ఆయన ఒక్కసారి కూడా విచారణకు వెళ్లలేదు. ఆయన్ను అరెస్టు చేసే ఉద్దేశంతోనే ఇడి పదేపదే నోటీసులు ఇస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. 'శుక్రవారం కూడా ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇడి విచారణకు హాజరుకావడం లేదు. మేం చట్టబద్ధమైన సమన్లకు కట్టుబడి ఉంటాం. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం, ఢిల్లీ ప్రభుత్వాన్ని కూల్చడమే ప్రధాని మోడీ లక్ష్యం. మేం అలా జరగనివ్వం' అని ఆప్ వెల్లడించింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి మోసానికి పాల్పడిందంటూ శుక్రవారం ఆప్ నిరసన చేపట్టింది. ఢిల్లీలోని కమలం పార్టీ కార్యాలయం వద్ద ఆప్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ నిరసనల్లో కేజ్రీవాల్ పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ కూడా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ వ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. బస్సుల్లో వస్తోన్న తమ కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్నారని, తమ పార్టీ కార్యాలయం బయట పారామిలిటరీ బలగాలను మోహరించారని ఆప్ మంత్రి ఆతిశీ ఆరోపించారు. మేయర్ ఎన్నికల్లో జరిగిన మోసంపై తాము నిరసన చేస్తుంటే బిజెపి ఎందుకు భయపడుతోందని విమర్శించారు. దీనిపై ఢిల్లీ సిఎం ఎక్స్ వేదికగా స్పందించారు. 'మొదట వారు చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఓట్లను దోచుకున్నారు. ఇప్పుడేమో శాంతియుతంగా నిరసన చేసేందుకు వస్తోన్న ప్రజలను అడ్డుకుంటున్నారు' అని దుయ్యబట్టారు.

# ఎన్డీయే హయాంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** కేంద్రంలో ఎన్డీయే మూడోసారి హయాంలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోనుద్దేశించి ప్రధాని మాట్లాడుతూ తాము మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుందని అన్నారు. తమ ప్రభుత్వ చర్యలతో గత పదేండ్లలో దేశంలో దాదాపు 25కోట్లమంది ప్రజలు పేదరికంనుంచి బయటపడ్డారని చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా పురోగమిస్తుందని ఈలక్ష్యం దిశగా సాగుతున్నట్లు తెలిపారు. మొబిలిటీ రంగానికి ఇది స్వర్ణయుగమని అన్నారు. ప్రస్తుతం దేశ ఆర్థికవ్యవస్థ వేగంగా ఎదుగుతున్నదని అన్నారు. స్వయం ఆకాంక్షలు ఆశలతో దేశంలో నూతన మధ్య తరగతి ఎదుగుతోందని, మధ్యతరగతి ఆదాయాలు విస్తరిస్తున్నాయని గుర్తుచేసారు. ఇవన్నీ మొబిలిటీరంగం నూతన శిఖరాలకు చేరుకునేందుకు తోడ్పడతాయన్నారు. 2014కు ముందు భారత్‌లో 12కోట్ల కార్లు విక్రయిస్తే 2014నుంచి 21 కోట్లకుపైగా కార్లు అమ్ముడయ్యాయని అన్నారు. రవాణారంగం మరింత విస్తరిస్తే మౌలికవనరులు పెరుగుతాయని వనరులు పెరుగుదలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

# క్రూయిజ్ మిస్సైళ్లను పరీక్షించిన ఉత్తర కొరియా

**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 2:** ఉత్తర కొరియా శుక్రవారం క్రూయిజ్ మిస్సైళ్లను పరీక్షించింది. రెండు వారాల వ్యవధిలోనే ఆ పరీక్షలు నిర్వహించడం వరుసగా ఇది నాలుగోసారి. ఇటీవల ఓ నేవీ షిప్‌యార్డ్‌ను ఆయన సందర్శించారు. యుద్ధ సన్నాహాలు చేసుకోవాలని అక్కడ ఆయన




పిలుపునిచ్చారు. అయితే ఆ ఘటన జరిగిన కొన్ని రోజుల్లోనే మరోసారి ఉత్తర కొరియా పలు క్రూయిజ్ క్షిపణులను పరీక్షించింది. ఉత్తర కొరియా పశ్చిమ తీరం దిశగా ఉదయం 11 గంటల సమయంలో ఆ పరీక్షలు చేసినట్లు తెలుస్తోంది. రిపోర్టర్లకు ఇచ్చిన సమాచారంలో దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఈ విషయాన్ని తెలిపారు. నంపూ డాక్‌యార్డ్‌లో నిర్మిస్తున్న యుద్ధనౌకల స్థావరాన్ని ఇటీవల ఉత్తర కొరియా నేత కిమ్ సందర్శించారు. సబ్‌మెరైన్ నుంచి కొత్తంగా తయారుచేసిన క్రూయిజ్ మిస్సైల్‌ను పరీక్షించే సమయంలో ఆయన అక్కడే ఉన్నారు. కొత్తగా నిర్మిస్తున్న న్యూక్లియర్ పవర్ సబ్‌మెరైన్ పనులను కూడా ఆయన సమీక్షించారు.

# జ్ఞానవాపిపై అప్పీలును తిరస్కరించిన హైకోర్టు

**అలహాబాద్, ఫిబ్రవరి 2:** జ్ఞానవాపి మసీదులో హిందువుల పూజలకు అనుమతివ్వడంపై సవాల చేస్తూ అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ దాఖలుచేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరసనకరించింది. గత జనవరి 17వ తేదీ జారీచేసిన ఉత్తర్వులను సవాల్‌చేసేందుకు ప్రాథమిక ఆధారాలు ఏమీ కనిపించడంలేదని పిటిషనర్ శైలేంద్ర పాఠక్ తరపున న్యాయ వాదులు వాదించారు. వారణాసిలోని జిల్లాకోర్టు ఆజిల్లాకు చెందిన మేజిస్ట్రేట్ అంటే కలెక్టర్‌ను జ్ఞానవాపి మసీదులోని దక్షిణప్రాంత సెల్లార్‌ను స్వాధీనం చేసుకునేందుకు రిసీవర్‌గా ప్రకటించింది. ఆచార్య వేదవ్యాస్‌పీఠ్ మందిరానికి చెందిన ప్రధాన పూజారి శైలేంద్రపాఠక్ ఈకేసును దాఖలుచేసిన సంగతి తెలిసిందే. దీనితో మరోసారి సవరణల పిటిషన్ దాఖలుచేస్తామని, జనవరి 17వ తేదీ జారీచేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తామని ప్రతివాదులు స్పష్టం చేసినా కూడా న్యాయమూర్తి అందుకు సమ్మతించలేదు. పూజలకు అనుమతించిన అంశానికి సంబంధించి వ్యతిరేక ఉత్తర్వులిచ్చేందుకు తమకు ఎలాంటి ఆధారాలు కనిపించడంలేదని బెంచ్‌పై జడ్జి వెల్లడించారు.

అంతేకాకుండా వారణాసి జిల్లామేజిస్ట్రేట్ శాంతిభద్రతల నిర్వహణకు ఆటంకాలు లేకుండా చూడాలని యుపి అడ్వకేట్ జనరల్‌కు సూచించింది. జస్టిస్ రోహిత్‌రంజన్ అగర్వాల్ శుక్రవారం ఈ ఉత్తర్వులు జారీ చేసారు. ఆ తర్వాత ఈనెల ఆరవ తేదీకి ఈ పిటిషన్‌పై విచారణ వాయిదావేసారు. జ్ఞానవాపి మసీదు కమిటీ జిల్లా జడ్జి ఎకె విశ్వేషా ఇచ్చిన ఉత్తర్వులను సవాల్‌చేస్తూ హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేసింది.

మసీదులోని దక్షిణ సెల్లార్‌లో పూజలు నిర్వహించేందుకు అనుమతించడంపై మసీదు కమిటీ తీవ్ర అభ్యంతరాలు తెలిపింది. వాస్తవానికి బుధవారం రాత్రినుంచే పూజలు ప్రారంభించారు పండిట్‌సోమనాథ్ వ్యాస్ కుటుం బీకులు ఈపూజలు నిర్వహించారు.

వారి ముం దుతరం కుటుంబీకులే ఈ ఆలయంలో ప్రధాన పూజారులుగా ఉన్నట్లు వ్యాస్ కుటుం బీకులు మసీదుప్రాంగణంలో వెల్లడించారు.

# మిలింద్, హిమంతవంటివారు కాంగ్రెస్‌కు అవసరంలేదు..!

## బెంగాల్‌లో రాహుల్ మీడియాతో చిట్‌చాట్



**కోల్‌కత్తా, ఫిబ్రవరి 2:** కాంగ్రెస్‌సిద్ధాంతాలను వ్యతిరేకిం చేవారు తమ పార్టీలోనుంచి వెళ్లిపోయినా తమకు ఎలాంటి ఇబ్బందులు రావని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో న్యాయ్ యాత్రలోభాగంగా బెంగాల్‌లో డిజిటల్‌మీడియా వారియర్స్ కార్యక్రమంలో పాల్గొనిమాట్లాడారు. అస్సాంలో కాంగ్రెస్ పార్టీ పతనం, ఆరాష్ట్ర సీఎం హిమంతబిశ్వశర్మ గురించి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ హిమింతబిశ్వశర్మ, మిలింద్ దేవ్‌రా వంటి వ్యక్తులు కాంగ్రెస్‌ను విడిచి పెట్టాలనుకున్నారని వారు పార్టీనీ వీడటం వల్ల ఇబ్బందులు ఏమీ లేవన్నారు. వారి పార్టీ మార్పు సరైనదేనని తెలిపారు. హిమంత విచిత్రమైన రాజకీయ నాయకుడని, ఆతని వంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు సరిపోడన్నారు. ఆతని వ్యాఖ్యలు చాలా వ్యతిరేకమని, ఆతడు ముస్లింలపై చేసిన వ్యాఖ్యలు అందుకు నిదర్శనమని తెలిపారు. తాను రక్షించాలనుకుంటున్న విలువలకు ఆతని వ్యాఖ్యలు వ్యతిరేకం అన్నారు. ఇటీవలే అస్సాం సిఎం హిమంత రాహుల్ గాంధీ తీవ్రమైన విమర్శ, ప్రతివిమర్శలకు దిగిన సంగతి తెలిసిందే. రాహుల్ జోడో న్యాయ్‌యాత్రద్వారా అస్సాంలో అలజడి సృష్టించాలనిచూసారని విమర్శించారు. దీనితో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంతబిశ్వశర్మ అని రాహుల్ విమర్శలు పెంచిన సంగతి తెలిసిందే. ఇటీవల మహారాష్ట్రలో కీలకనేత అయిన మిలింద్ దేవ్‌రా కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన సంగతి తెలిసిందే. ముంబై సౌత్ నియోజకవర్గానికి సంబంధించి ఇండియా కూటమి సీట్ల పంపకాల్లో అసంతృప్తికి గురై పార్టీ మారిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన విలువలులేని అటువంటి నేతలు వెళ్లిపోవడం అనేది ప్రతిపక్ష ఇండియా కూటమిపైకూడా ఎలాంటి ప్రభావం చూపించదని రాహుల్ తెలిపారు.

# సిఐఎ చరిత్రలోనే అతిపెద్ద డేటా లీక్ దోషికి 40యేళ్ల జైలు



**న్యూయర్క్, ఫిబ్రవరి 2:** అమెరికా చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్‌ఎజెన్సీ చరిత్రలోనే అతి పెద్ద 'డేటా లీకే'కు పాల్పడిన అమెరికా సీఐఏ మాజీ ఉద్యోగి జోష్ వాస్కుట్లేకికి అక్కడి న్యాయస్థానం 40ఏళ్ల జైలు శిక్ష విధించింది. సీఐఏ చరిత్రలోనే దీనిని అతిపెద్ద డేటా లీక్‌గా అభివర్ణించింది. ఈ మేరకు అమెరికా అటార్నీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. సంస్థ కంప్యూటర్లలో నిక్షిప్తం చేసిన కీలక సమాచారాఇన్న తస్కరించి 'వికీలీక్స్'కు చేరవేశాడని రుజువు కావడంతో అతడికి శిక్ష కరారు చేసినట్లు పేర్కొంది. 2016లోవివిధ ప్రకటనలకు సంబంధించి సమాచారాన్ని వీక్‌లీక్స్‌కు అందజేశాడన్నది ఆరోపణ దీనిపై పలు మార్లు విచారణ చేపట్టిన న్యాయస్థానం 2022లో అతడిని దోషిగా తేల్చి తాజాగా తీర్పు వెలువరించింది. దేశానికి తీరని ద్రోహాన్ని చేశాడని ఆక్షేపించింది. ప్రతీకారం తీర్చుకునేందుకు జాతీయ భద్రతను పణంగా పెట్టాడని తెలిపింది. జోష్‌వస్కుట్లే సీఐఏ కార్యాయంలో సైబర్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ఇంజనీర్‌గా పని చేసేవాడు. సొంతంగా కొన్ని సైబర్ టూల్స్ అభి వృద్ధి చేసి వాటి సాయంతో సంస్థ కం ప్యూటర్లలోని కీలక సమాచారాన్ని సేకరిం చేవాడు. ఈవిషయం వెలువడడంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వ్యక్తిగత లాభం కోసం వేలాది వీడియోలు, ఫోటోలు, కీలక సమాచారాన్ని తస్కరించడమే కాక, చిన్నారు అశ్లీల చిత్రాలన సేకరించి పలు ప్రాంతాలకు పంపినట్లు విచారణలో అంగీకరించాడు. తాజా తీర్పుపై జేమ్స్ స్మిత్ హర్షం వ్యక్తం చేస్తూ సరైన శిక్షపడిందన్నారు. తనపై ఆరోపణలు రావడంతో 2016లో దీనిపైఐఏగా తప్పుకున్నానని తెలిపాడు. 2017లో వీక్‌లీక్స్ తొలిసారి కథనాన్ని ప్రచురించింది.

# దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం తప్పదు

## కర్ణాటక ఎంపి డికెసురేష్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** నిధుల కేటాయింపుల్లో దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఇదే వ్యవస్థ, ఇదే విధానం ఇదే తీరు ఇలాగే కొనసాగితే దక్షిణాదిని మొత్తంగా ప్రత్యేక దేశంగా ప్రకటించాలన్న డిమాండ్ తెరపైకి రాక తప్పదని కర్ణాటక ఎంపి డికె సురేష్ పేర్కొన్నారు. దక్షిణాదినుంచే ఖజానాకు ఎక్కువ నిధులు వెళుతున్నాయని, అయితే కేంద్రం మాత్రం ఆనిధులన్నింటినీ ఉత్తరాది రాష్ట్రాలకు బదలాయిస్తోందని ఆయన ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌పై సురేష్ స్పందిస్తూ కేంద్రంలోని బిజెపి ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసారు. కర్ణాటక కింగ్ మేకర్ డికెశివకుమార్ సోదరుడే డికె సురేష్. హిందీభాషను దక్షిణాదిపై బలవంతంగా రుద్దుతున్నారని, నిధుల్లో కోతపెడుతున్నారని, ఇదేజరిగితే దక్షిణాది మొత్తంగా ప్రత్యేక దేశంగా డిమాండ్‌చేస్తామని సురేష్ వెల్లడించారు. ఎంపి వ్యాఖ్యలపై బిజెపి ఎంపి తేజస్వీసూర్య స్పందించారు. కాంగ్రెస్ పార్టీ విభజించు పాలించు అన్న సూత్రంతో ఉందని, అదే ట్రిక్కును ఎంపి సురేష్ మళ్లీ తెరపైకి తెస్తున్నారని అన్నారు. ఇపుడు కొత్తగా ఉత్తర దక్షిణ దేశాలుగా విభజిస్తున్నారని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వ పరిధిలో పన్నుల కేటాయింపులు కర్ణాటకకు ఎలా పెరిగాయో గుర్తుంచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విభజన సిద్ధాంతాలు ఆనాటి బ్రిటిష్ పాలనకంటే అధ్వాన్నంగా ఉందన్నారు. కన్నడిగులు ఈ ప్రతిపాదనలకు ఎన్నడూ అంగీకరించరని లోక్‌సభ ఎన్నికల్లో వీరికి సరైన గుణపాఠం చెపుతామని అన్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్‌గా ఎన్నికలు నిలుస్తాయన్నారు. అనంతరం తన వ్యాఖ్యలపై సురేష్ వివరణ ట్వీట్‌చేసారు. ఒక కన్నడిగుడిగా, భారతీయుడిగా నిధుల పంపిణీలో కర్ణాటకకు అన్యాయం జరుగుతున్నదన్నారు. జిఎస్టీపరంగా రెండో అతిపెద్ద రాష్ట్రంగా కర్ణాటక నిలుస్తోందని, గుజరాత్ తరహాలో ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. పన్నువసూళ్లు అంతగా లేకపోయినా గుజరాత్‌కు 51శాతం నిధులుపెంచారని ఇది అన్యాయం కాకపోతే మరేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ భరతగడ్డ ముద్దుబిడ్డలం మేమని, మా అభివృద్ధి కార్యకలాపాలకు నిధులు అవసరం అవుతాయని ఇందుకోసం కేంద్రానికి అనేకసార్లు విజ్ఞప్తులు పంపించామని, కరువు నివారణకు నిధులు కూడా ఇప్పటికీ సమృద్ధిగా విడుదల చేయలేదన్నారు.

# ఫ్లోరిడాలో ఇళ్లపై విమానం కూలి పలువురు మృతి

**వాషింగ్టన్, ఫిబ్రవరి2:** అమెరికాలోని ఫ్లోరిడా మొబల్ పార్క్ వద్ద ఒక చిన్నపాటి మిమానం కూలింది. ఈ దుర్ఘటనలో పలువురి ప్రాణాలు కోల్పోయారు. ఇంజన్‌లో సాంకేతి సమస్య వచ్చినట్లు పైలట్ తెలిపారు. ఈ ప్లేన్ కూలడానికి ముందు ఈ విషయాన్ని చెప్పారు. ఇది క్లీన్ వాట్ ప్రాంతంలో మొబైల్ పార్క్ వద్ద ఒక ఇంటిని ఢీకొని కూలింది. దాని పక్కన ఉన్న ఇంటికి నిప్పు అంటుకొనింది. ఇంట్లో ఉన్న వ్యక్తులు, విమానంలో ఉన్న వ్యక్తులు మరణించినట్లు అధికారులు చెప్పారు. రన్‌వేకు ఐదుకి.మీ.తర్వాత రేడార్ స్నిగ్నల్స్ మాయమయ్యాయి.





తూప్రాన్ రెసిడెన్సియల్ స్కూల్ సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## తూప్రాన్ రెసిడెన్సియల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ

### సమస్యల పరిష్కారానికి తక్షణమే చొరవ

### రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**రామాయంపేట మున్సిపాలిటీ (తూప్రాన్), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా తూప్రాన్ రెసిడెన్సియల్ స్కూల్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ ఉన్న సమస్యలపై స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 640 మంది విద్యార్థులు చదువుతున్న రెసిడెన్సియల్ పాఠశాల ఆవరణ శుభ్రంగా లేకపోవడం, విద్యార్థుల హాస్టల్ వసతి, క్లాస్‌రూం గదులు ఒకే రూంలో ఉండడంతో అధికారులను పిలిపించి మాట్లాడారు. అంతే కాకుండా అప్పటికప్పుడు ఆర్డీవో జయ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఖాజా మొయినుద్దిన్, తహశీల్దార్ విజయలక్ష్మిని పిలిపించి స్కూల్ సమస్యలపై ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తాగునీటి సమస్య ఉందని విద్యార్థులు మంత్రి దృష్టికి తేగా వెంటనే స్కూల్‌లో వాటర్‌ప్లాంట్ మరమత్తుల కోసం స్వయంగా 50 వేల రూపాయలను పాఠశాల సిబ్బందికి అందించారు. స్కూల్‌కు ప్రహరిగోడ లేకపోవడంతో కుక్కలు వస్తున్నాయని సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కాగా విద్యార్థులు కొంతమంది చెట్లకింద చదువుతుండడంపై ఆరాతీసిన మంత్రి పొన్నం వెంటనే అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంతోపాటు రెసిడెన్సియల్ స్కూల్స్ కమీషనర్ రమణబాబు, మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషాలతో ఫోన్‌లో మాట్లాడారు. స్కూల్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు బెడ్స్ ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న ఆర్డీవోను ఆదేశించారు. తాగునీటి సౌకర్యంతోపాటు వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంపై మున్సిపల్ కమీషనర్ దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. స్కూల్‌లో ప్రతి తరగతి గది తిరుగుతూ విద్యార్థులతో ముచ్చటించారు. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున చక్కగా చదువుకొని మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల సిబ్బంది సైతం విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ అదనపు తరగతులు, హాస్టల్‌కి కుక్కలు రావడం, బెడ్స్ డర్మిటరీ లేకపోవడం, డ్రింకింగ్ వాటర్ సమస్య, కాంపౌండ్ కూలిపోయిన సమస్యలు ఉన్నాయన్నారు.

## బల్దియా సర్వసభ్య సమావేశం పెట్టాలని ఆదేశించండి

### హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (జిహెచ్ఎంసి) సర్వసభ్య సమావేశం నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. మల్కాజిగిరి బిజెపి కార్పోరేటర్ శ్రవణ్ ఊరపల్లి ఈ పిటిషన్ దాఖలు చేశారు. కౌన్సిల్ ఏర్పాటై మూడు సంవత్సరాలు కావస్తోందని, చట్ట ప్రకారం మూడు నెలలకు ఒక సారి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా 6 నెలలకు ఒకసారి కూడా నిర్వహించడం లేదని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఇప్పటి వరకు 7 సార్లు మాత్రమే పాలక మండలి సమావేశాలు జరిగాయని, అవి కూడా నామమాత్రంగా జరిగాయని, ప్రజా సమస్యలు చర్చకు రాకుండా అధికార పక్షం అడ్డుకుందని నివేదించారు. అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదని, సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేదని విన్నవించారు. నిబంధనల మేరకు సమావేశాలు నిర్వహించాలని మేయర్, కమీషనర్‌కు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ పట్టించుకోవడం లేదని శ్రవణ్ నివేదించారు. సమావేశాలు క్రమబద్ధంగా జరిగేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు.

## యువతను మళ్లీ మోసం చేసిన మోడీ సర్కారు

### భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం యువతను మరోసారి మోసం చేసిందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ మండిపడింది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ లక్షలాది భారతీయ యువకులను మోసం చేసేవిధంగా ఉందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్‌లు విమర్శించారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పొడవునా ఉద్యోగాల సృష్టి అనే పదం పదే పదే ప్రస్తావించినా, వాస్తవంగా ఎన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించారో అస్పష్టంగానే ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీతో నిండిపోయాయని, మంత్రి వాగ్ధానాలు కేవలం ఎన్నికల ముందు వాక్చాతుర్యంలా కనిపిస్తున్నాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వం గతంలో ఇలాంటి నెరవేర్చని వాగ్ధానాలను ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించకుండా మోసిం చేసిందని గుర్తు చేశారు. అదేవిధంగా 2023 గ్లోబల్ హంటర్ ఇండెక్స్ 125 దేశాల్లో భారతదేశానికి 111వ ర్యాంక్ ఇచ్చిందని.. ఇది దేశానికి తీవ్రమైన ఆకలి తీవ్రతను సూచిస్తుందన్నారు. గత సంవత్సరం ర్యాంక్ 107 నుంచి ఇంకా పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక శాఖ మంత్రి తన ప్రసంగంలో ఆహారం గురించి ఆందోళనలు తొలగిపోయాయని పేర్కొనడం సరైంది కాదన్నారు. బడ్జెట్ మొత్తం వాస్తవానికి దూరంగా ఉందని అన్నారు. యువతను ప్రజలను విస్మరించిన మోడీ ప్రభుత్వం బడ్జెట్‌ను నిరసిస్తూ నేడు(శనివారం) రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయనున్నట్లు వారు తెలిపారు.

## రేపు జరిగే పాలస్తీనా సంఘీభావసభకు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### పాలస్తీనా రాయబారి అద్నాన్ మహమ్మద్ జబెర్ అబోల్ హాయిజా

### సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఈ నెల 4న హైదరాబాద్‌లో నిర్వ హిస్తున్న పాలస్తీనా సంఘీభావ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6 గంటలకు జరిగే సభకు సీఎంని ఆహ్వానించగా అందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా పాల్గొంటారని వెల్లడించారు. పాలస్తీనాలో ఇజ్రాయోల్ మారణ హోమం సాగిస్తున్నదని.. ఈ నేపథ్యంలో పాలస్తీనా పౌరులకు ప్రపంచమంతా అండగా ఉన్నదని తెలిపారు. ఈ సభకు పాలస్తీనా రాయబారి అద్నాన్ మహమ్మద్ జబెర్ అబోల్ హాయిజా పాల్గొంటారని కూనంనేని సాంబశివరావు తెలిపారు.

## జిఓ నం. 55 రద్దు కోరుతూ వ్యవసాయ వర్సిటీలో విద్యార్థుల నిరసన

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో శుక్రవారం విద్యార్దులు నిరసన చేపట్టారు. హైకోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 55ను రద్దు చేయాలని గత 25 రోజులుగా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్దులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కాగా విద్యార్దులు శుక్రవారం వ్యవసాయ విశ్వ విద్యాలయం బంద్‌కు పిలుపు నిచ్చారు. రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్దులు పరీక్షలు రాస్తుండగా ఆంధోళన కారులు వెళ్లి అడ్డుకున్నారు. ఉద్యోగులు విధులకు హాజరు కాకుండ గేట్లను మూసివేశారు. విద్యార్దులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్దులు మాట్లాడుతూ జీవో నెంబరు 55ను రద్దు చేయాలని గత ఇరవై ఐదు రోజుల నుంచి నిరసన వ్యక్తం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించటం లేదని తెలిపారు. ఇక్కడకాకుండ వేరే ప్రాంతంలో హైకోర్టు భవనాన్ని నిర్మించాలని విద్యార్దులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్దులు నిర్వహించిన ర్యాలీలో రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

# సైబర్ నేరాలపై అందరు అప్రమత్తంగా ఉండాలి

### డిజిపి రవి గుప్తా

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పెచ్చరిల్లుతున్న సైబర్ నేరాల విషయంలో అందరు నిరంతరం అప్రమత్తంగా వుండాలని డిజిపి రవి గుప్తా అన్నారు. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదని, తమ వరకు రాదులే అనుకోవడం సరికాదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సైబర్ నేరాల నివారణ అనే అంశంపై విస్తృతస్థాయి వర్క్‌షాప్ జరిగింది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ గల ఆడిటోరియంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌కు డిజిపి రవి గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు అనేది ఏ ఒక్క రంగానికో పరిమితం కాలేదని, అన్ని రంగాలకు వ్యాపించిందని అన్నారు. సైబర్ నేరగాళ్లు బరితెగించిన తీరు ఆందోళనకరంగా వున్న తరుణంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్ల దాడికి అన్ని రంగాల వారు బాధితులుగా వున్నారని, తమ వరకు వచ్చినపుడు చూద్దాంలే...అనే ధీమా ఎంతమాత్రం సరికాదని ఆయన తెలిపారు. బహుమతులు, లాటరీలు, వీడియోలకు లైక్‌లు చెప్పమనడం, ఆఖరుకు కరెంటు బిల్లు కట్టలేదని, మున్సిపల్ టాక్స్ కట్టలేదని వెంటనే చెల్లించి ఓటిపి చెప్పాలని లేకుంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, తీవ్ర చర్యలుంటాయని హెచ్చరికలు చేస్తూ సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్న తీరుపై నిరంతరం అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వు ందని ఆయన అన్నారు. ఇలా అనేక రూపాల్లో సైబర్ నేరగాళ్లు అన్ని వర్గాల వారిని దోపిడి చేస్తున్నారని డిజిపి తెలిపారు. ఈ తరహా నేరాల నివారణకు గుర్తు తెలియ ని వ్యక్తులు చేసే ఫోన్లకు స్పందించకూడదని, అపరిచితులు ఫోన్‌చేసి మేము ప్రభుత్వ విభాగాలకు చెందిన వారిమని, ఏదైనా విషయంలో ఓటిపి చెప్పాలని అడిగితే చెపకూడదని డిజిపి వెల్లడించారు. బ్యాంకుల ఖాతాల వివరాలు ఎవరికీ చెప్పకూడదని రవి గుప్తా తెలిపారు. సైబర్ నేరాల నివారణకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూ రో చేస్తున్న కృషిని డిజిపి కొనియాడారు. ఈ విభాగం దేశంలోనే అత్యుత్తమ విభాగమని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పటిష్టమైన వ్యవస్థ లేదని ఆయన అన్నా రు. సైబర్ నేరాలపై రాష్ట్రంలో నమోదవుతున్న కేసులు, పట్టుబడుతున్న నేరగాళ్లు ఏ రాష్ట్రంలోనూ లేరని ఆయన అన్నారు. ఇదంతా సైబర్ సెక్యూరిటీ విభాగం కృషి వల్లే సాధ్యమయ్యిందని ఆయన తెలిపారు. ఇందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన వెల్లడించారు. సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నమోదవుతున్న సైబర్ నేరాలలో ఎక్కువగా హైద రాబాద్ పరిధిలోనే వుంటున్నాయని అన్నారు. సైబర్ నేరాలలో రికవరీ అనేది బాధితులు ఫిర్యాదు చేసే స మయాన్ని బట్టి వుంటుందని ఆయన తెలిపారు. సైబర్ నేరాలకు సంబంధించి బాధితులంతా ఉన్నత చదువులు చదువుకున్న వారు, మధ్య తరగతి వారే వుంటున్నారని ఆయన తెలిపారు. సైబర్ నేరాలలో కొరియర్ నేరాలు కూడా వుంటున్నాయని ఆయన వెల్లడించారు. నేరాలు జరిగినపుడు స్పదించడం కంటే ముందుగానే అవగాహన పెంచుకోవడం ఉత్తమమని ఆయన చెప్పారు. ఈ విషయంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు చేస్తున్న కృషి ఆమోఘంగా వుందని ఆయన కొనియాడారు. ఈ వర్క్‌షాప్‌కు అధ్యక్షత వహించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్ మాట్లాడుతూ దేశంలో సైబర్ నేరాల నివారణకు తెలంగాణలో వునటువంటి వ్యవస్థ ఎక్కడా లేదని అన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటారని, ఈ తరహా యంత్రాంగం కూడా దేశం లో మరే రాష్ట్రంలో లేదని ఆమె తెలిపారు. సైబర్ నేరాలపై అత్యధికంగా కేసులు నమోదు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, ఇదే సమయంలో నేరగాళ్లను పట్టుకునేందు కు ఎక్కువ సంఖ్యలో పిటి వారంట్లు జారీ చేసేది కూడా తెలంగాణలోనేనని, దీంతో పాటు తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, గోవ, ఝార్ఖండ్, రాజస్తాన్ రాష్ట్రాలతో కూడిన జెసిసిటి వున్నది కూడా మన దగ్గరేనని ఆమె తెలిపారు. కాగా అంతకు ముందు సైబర్ నేరాల నివారణ, నేరగాళ్లు ఏ ఏ తరహాలో నేరాలకు పాల్పడుతున్నార నే దానిపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారి సునీల్‌తో పాటు ఇతర అధికారులు వివరించిన తీరు ఆహుతులను ఆకట్టుకుంది. ఈ వర్క్‌షాప్‌లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిసిపి విశ్వజిత్ కంపాటి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో హామీలు నెరవేర్చకుంటే పోరాటం

### కృష్ణానది జలాల వాటా తేల్చడంలో కేంద్రం నిర్లక్ష్యం

### పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపునకు కలిసి పనిచేయాలి:

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలంలో జరిగిన బిఆర్ఎస్ విజయోత్సవసభలో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెటిఆర్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వంద రోజుల్లో నెరవేర్చకుంటే ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని సిరిసిల్ల ఎమ్మెల్యే–బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం కొర్రెములలోని సీబీఎస్ కన్వెన్షన్‌హాలులో శుక్రవార ం మేడ్చల్ నియోజకవర్గం ఉమ్మడి ఘట్‌కేసర్ మండలం బీఆర్ఎస్ పార్టీ విజయోత్సవ సభ నిర్వహించారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రేవంత్‌రెడ్డి మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కృష్ణానది జలాల వాటాలను తేల్చడంలో పది సంవత్సరాలుగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని కాంగ్రెస్, బిజెపి ఎంపీలు పార్లమెంట్‌లో ప్రశ్నించడం లేదని బీఆర్ఎస్ ఎంపీలు గెలిస్తే కృష్ణాజలాల వాటాపై నిలదీస్తారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి కేఆర్ఎంబి విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ వైఖరి వల్ల ఇండియా కూటమి నుంచి నితిష్‌కుమార్, కేజ్రీవాల్, సీపీఎం, అఖిలేష్‌యాదవ్‌లు వైదొలిగారని జాతీయ పార్టీలను ఎదుర్కొనే సత్తా కేవలం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. రేవంత్‌రెడ్డి ఆచరణసాధ్యం కాని 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కారని లంకెబిందెలు ఉన్నాయని వస్తే ఖాళీ కుండలు ఇచ్చారంటూ ఆయన వ్యాఖ్యలు చేయడం దొంగనైజాన్ని బహిర్గతం చేస్తుందన్నారు.

14 సంవత్సరాలపాటు పోరాటం చేసి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం సాధించి అభివృద్ధి చేయగా ఆయనను బొందపెడుతామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇచ్చినా మల్కాజ్‌గిరిలో బీఆర్ఎస్ గెలుపుకోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మంత్రిగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని దాదాపు 70 కోట్ల రుపాయలతో సిసి రోడ్లు, దేవాలయాలు, కులసంఘాల భవనాలను నిర్మాణం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, కార్పొరేషన్ల మేయర్లు జక్కా వెంకట్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, డిప్యూటి మేయర్లు కుర్ర శివకుమార్‌గౌడ్, కొత్త శ్రీలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షబ్ ఎ మెరాజ్ పండుగకు 8న ప్రభుత్వ సెలవు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ మరో సెలవును ప్రకటించింది. ఈ నెల 8న ప్రభుత్వ సెలవును ప్రకటించింది. ముస్లింల పండుగ షబ్ ఎ మెరాజ్ పండుగ నేపథ్యంలో ఈ సెలవును ప్రకటించింది.

## ఫాస్టాగ్ 'ఇ-కెవైసి' నవీకరణ గడువు పొడిగింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఫాస్టాగ్‌ల 'ఇ–కెవైసి' నవీకిరణ పూర్తి చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ గడువును ఫిబ్రవరి 29 వరకు పెంచింది. నెలరోజులలో ఇ–కెవైసి చేయని ఫాస్ట్‌ట్యాగ్‌లను నిష్క్రియం చేస్తామని ఎన్‌హెచ్‌ఏఐ పేర్కొంది. ఫాస్ట్‌ట్యాగ్ వెబ్‌సైట్‌తో పాటు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ ఎన్ఇటిసి వెబ్‌సైట్ ద్వారా కెవైసి చేసుకోవచ్చని తెలిపింది. జనవరి 31తో తొలిసారి విధించిన కెవైసి గడువు ముగిసిపోయింది. ఫాస్ట్‌ట్యాగ్ కెవైసి స్టేటస్ తెలుసుకొనేందుకు వెబ్‌సైట్‌ల లింక్‌పై క్లిక్ చేయాలి. మొబైల్ నెంబర్ పాస్‌వర్డ్, ఓటిపి ఎంటర్ చేసి లాగిన్ కావాలి. డ్యాష్ బోర్డులోకి వెళ్లి 'మై ప్రొఫైల్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అక్కడే మీ కెవైసి స్టేటస్ అక్కడ కనిపిస్తుంది. కెవైసి పూర్తి కాకపోతే అడిగిన వివరాలు సమర్పించాలి. ఒక వేళ మోబైల్ నెంబర్ ఎన్‌హెచ్‌ఏఐ వద్ద రిజిస్టర్ కాకుంటే "మై ఫాస్ట్‌ట్యాగ్" యాప్ డౌన్‌లోడ్ చేసుకొని అందులో రిజిస్టర్ చేసుకోవాలి.

# విద్య, వైద్యంపై సర్కారు ప్రత్యేక దృష్టి

### వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ



ధర్మపురిలోని బ్రాహ్మణ సంఘం భవనంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి దృశ్యం

**ధర్మపురి,ప్రభాతవార్త :** సామాన్య ప్రజలు తమకు మెరుగైన విద్య,వైద్యం లభించాలని కోరుకుంటారని వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విద్య,వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసిశుక్రవారం దర్శించుకున్నారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో నిర్వహించిన హోమం, స్వామి వారి కళ్యాణ కార్యక్రమంలో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక బ్రాహ్మణ సంఘం భవనంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రమని,లక్ష్మినరసింహస్వామి తమ ఇంటి దైవమని,స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

ధర్మపురిలో వైద్య సేవలు ఏర్పాటు కోసం ప్రభుత్వం విప్,స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. పేద సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళిక ద్వారా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు.సిఎస్ఆర్ నిదులు విద్య,వైద్యానికి అందాలని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది విషయంలో సరైన క్యాడర్‌తో పాటు అవసరమైన పరికరాలు ఉన్నప్పుడే మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు.

గత ప్రభుత్వం సరైన సిబ్బందిని నియమించే విషయంలో తగిన చర్యలు తీసుకోలేదని,కేవలం భవనాలు నిర్మిస్తే వైద్య సేవలు అందించినట్లు కాదని అన్నారు.బారాస ప్రభుత్వం పదేళ్ల పాలించి నియంతృత్వ పోకడతో వ్యవహరించిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 60 రోజులు పూర్తి కాకముందే తమ ప్రభుత్వాన్ని భరోసా నాయకులు విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అందించినప్పటికీ నియంతృత్వ ధోరణిని తెలంగాణ ప్రజలు ఆమోదించరని,పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలు నిర్భందంలో ఉన్నారని,నియంతృత్వ పాలనకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పిస్వేచ్ఛ ప్రపంచంలోకి వచ్చారని అన్నారు.

అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉందని,ఎవరికీ చెందాల్సిన హక్కులు వారికి చెందినప్పుడే న్యాయం జరుగుతుందని అన్నారు.ధర్మపురిలో వైద్య పరంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ,మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రమని పుణ్యక్షేత్రంలో ధర్మపురితోపాటు చుట్టుప్రక్కన ఉన్న మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్, గోపాల్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, రామగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన కాంగ్రెస్ సభ్యులు

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణ మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ సభ్యులు కైవసం చేసుకున్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యులు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా పని చేశారు. నారాయణఖేడ్ పట్టణ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల కొరకు బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ కౌన్సిలర్లు శుక్రవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు గెలుపొందారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అవిశ్వాస తీర్మాన సమావేశం నిర్వహించారు. కలెక్టరు ఆదేశాను సారం ప్రిసెడింగ్ అధికారి నారాయణఖేడ్ ఆర్డీఓ వెంకటేష్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలో 15 మంది కౌన్సిలర్లు, ముగ్గురు ఎక్స్ అఫిసియో సభ్యులుగా ఉన్నారు. కోరానికి 12 మంది సభ్యులు హాజరైతే కోరం ఉన్నట్లు లెక్క. కోరానికి అవసరమైన సభ్యులు 13 మంది సభ్యులు హాజరయ్యారు.

మొత్తం కోరానికి 13 మంది కాంగ్రెస్ సభ్యులు చేతులు ఎత్తడంతో కాంగ్రెస్ సభ్యులు తీర్మానంలో నెగ్గినట్లు ప్రిసిడింగ్ అధికారి ఆర్డీఓ వెంకటేష్ ప్రకటించారు. మొత్తం మీద నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి, కౌన్సిలర్ 1వ వార్డు పుటాల కవిత, దారం శంకర్‌సేట్ మూడవ వార్డు, నాల్గవ వార్డు కర్ర రాజేష్, ఆరవ వార్డు ఆనంద్ స్వరూప్‌శెట్కార్, ఏడవ వార్డు సంధ్యారాణి, 8వ వార్డు నర్సింలు, తొమ్మిదవ వార్డు సవిత, పదవ వార్డు పర్వీనా బేగం, 11వ వార్డు లక్ష్మిదేవి, 12వ వార్డు మాజీద్, 13వ వార్డు వివేకానంద, అధికారులు డీఎస్పీ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, నారాయణఖేడ్ సి.ఐ. శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఐ. విద్యచరణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఛైర్‌పర్సన్ అవిశ్వాస తీర్మాన సమావేశంలో గెలుపొందిన కాంగ్రెస్ సభ్యులు



సారలమ్మ గుడి

# ముస్తాబవుతున్న మేడారం

## సమీపిస్తున్న దేవతల పండుగలు

### 7న గద్దెల శుద్ధిచేసి ప్రత్యేక పూజలు నిర్వహణ

### గుట్టగడ్డితో నాలుగు ఊర్లల్లో గుడుల అలంకరణ

### 14న అమ్మవార్ల గద్దెలను శుద్ధిచేసి పండుగ నిర్వహణ

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర సమీపిస్తుందని భక్తుల రద్దీ పెరుగుతున్నందున సమ్మక్క దేవతల పండుగ ఆరంభం అవుతుంది. ఈ క్రమంలో పూజార్లంతా పండుగకు సమీపిస్తున్నారు. ఈ నెల 7న గద్దెల శుద్ధి చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహణ ఉంటుంది. గుట్ట గడ్డితో నాలుగు ఊర్లలో గుడుల అలంకరణను సిద్దబోయిన వంశస్తులు ఐదుగురు వెళ్లి ఉదయాన్నే అడవిలోని గుట్ట గడ్డి తెస్తారు. 14న అమ్మవార్ల గద్దెలను శుద్ధి చేసి పండుగ చేస్తారు. ఇదేరోజు గ్రామ దేవతలకు పండుగ నిర్వహణ చేశారు. దీంతో మాఘశుద్ధ పౌర్ణమి ప్రారంభం అవుతుంది. మహాజాతర సందర్భంగా పండుగ ప్రారంభం అవుతుందని పూజార్లు కూడా సన్నద్ధం అవుతున్నారు.

ఈ క్రమంలోనే సమ్మక్క సారలమ్మ పండుగకు 15 రోజుల ముందుగానే మేడారంలోని సమ్మక్క పూజార్లు కన్నెపెల్లిలోని సారలమ్మ పూజారులు దేవతల పండుగను అట్టహాసంగా చేసేందుకు అంగరంగవైభవంగా జరపాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 7న ఆలయాలు శుద్ధి చేయాలని ఇటు సమ్మక్క పూజారులు, అటు సారలమ్మ పూజారులు ఈ పండుగను వైభవంగా చేసేందుకు పూజార్లు పూజాలు చేస్తున్నారు. గుట్ట గట్టితో నాలుగు ఊర్లలోని సమ్మక్క పూజార్లు, సారలమ్మ పూజార్లు, పగిడిద్దరాజు పూజారులు, గోవిందరాజు పూజార్లు ఉదయాన్నే వెళ్ళి గుట్ట గట్టి తీసుకుని ఊరిలోని గుడి సమీపంలో చేరుస్తారు. 10 గంటలకు గుడికి చేర్చి ఆ గుట్టగట్టిని డప్పు చప్పుళ్ళతో గుడిపైన పెట్టడం ఆనవాయితీగా నడుస్తుంది. సిద్దబోయిన వంశస్తులు ఐదుగురు వెళ్ళి ఈ గుట్టగడ్డిని తీసుకు రావడం ఆనవాయితీగా వస్తుంది. 14వ తేదీన అమ్మవార్ల గుడిని శుద్ధి చేయడం, పూజలు చేయడం నడుస్తుంది. ఈ కార్యక్రమాన్నే మండెమెలిగే పండుగగా నిర్వహించడం చేస్తారు. ఇదే రోజు గ్రామదేవతలకు డోలు వాయిద్యాలతో ఊరిలోకి వెళ్ళి గ్రామదేవతల ఐదుగురికి దేవత వస్త్రాలను సమర్పిస్తారు. దీంతో మహాజాతర ఘట్టం ప్రారంభం అవుతుంది. మేడారంలోని సమ్మక్క సారలమ్మ కొండాయి, గోవిందరాజు, పూనుకొండ్లలోని పగిడిద్దరాజులకు పండుగ ప్రారంభం అవుతుందని పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ పూజారులు పగిడిద్దరాజు పూజారులు గోవిందరాజు పూజార్లు స్థానికంగా ఉన్నటువంటి అభ్యుదయ సంఘం సభ్యులు పాల్గొంటారు.

# నేవీ విఎల్ఎఫ్ రాడార్ ఏర్పాటులో ఈ ప్రభుత్వానిది పాత సర్కారు బాటే

## పర్యావరణవేత్తలు కినుక

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** నేవి వీఎల్ఎఫ్ రాడర్ ఏర్పాటులో గత ప్రభుత్వం చేసిన విధంగానే ఈ ప్రభుత్వం కూడా చేస్తుందని పర్యావరణవేత్త బీవీ సుబ్బారావు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం సోమాజీ గూడలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాడర్ సెంటర్‌ను ఇక్కడే ఎందుకు ఏర్పాటు చేస్తున్నారో అర్థం కావడంలేదన్నారు. ఈ సెంటర్ ఏర్పాటు చేయడమనేది 2700 హెక్టార్ల భూమికి సంబందించిన అంశం కాదని, నీరు, నేల, జంటజలాశయాలకు సంబంధించిన విషయమన్నారు. వికారాబాద్‌లోని అనంతగిరి కొండల్లో పుట్టిన మూసీనదిపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. మరి మూసీని ఎందుకు కాపాడలేదన్నారు. అనంతరం ప్రొ. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ వీఎల్ఎఫ్ రాడర్ సెంటర్‌ని పచ్చని అడవుల్లో పెట్టడం మంచిది కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో ప్రకృతికి చాలా హాని జరిగిందన్నారు. ఇప్పటికైనా ఇది ఆగకపోతే రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవన్నారు. రాడార్ విషయంలో ప్రభుత్వం వెన్కి తగ్గాలన్నారు. పర్యావరణ వేత్త దొంతి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ నేవి రాడర్ సెంటర్‌కి మే వ్యతిరేకం కాదని కాకపోతే ఈ సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల అడవులు అన్యాక్రాంతం అవుతాయని దాని వల్ల ఏర్పడే ఇబ్బందులను గుర్తు చేస్తున్నామన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చర్చరుపాలని సూచించారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ విజయేందర్ సింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి2:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ (బాక్సింగ్) విజయేందర్ సింగ్ శుక్రవారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా ఎఐసిసి సెక్రటరీ రోహిత్ చౌదరి కూడా పాల్గొన్నారు.



# విఆర్ఎస్ యోచనలో ఉన్నత విద్యామండలి మాజీ కార్యదర్శి శ్రీనివాసరావు!

## నేడో, రేపో ప్రభుత్వానికి దరఖాస్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** సుదీర్ఘకాలం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా కొనసాగి, వారం రోజుల క్రితం నక్రేకల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్‌గా వెళ్లిన ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు స్వచ్ఛద పదవీ విరమణ(వీఆర్ఎస్) తీసుకోనున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏర్పాటైన తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా 2014 అక్టోబర్‌లో డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి మొన్నటి వరకు సుమారు తొమ్మిన్నరేళ్లుగా ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా కొనసాగారు. ఆయన నిజామాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా కొనసాగుతుండగా.. ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. అప్పటి నుంచి వారం క్రితం వరకు కూడా ఆయన ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా.. శ్రీనివాసరావు ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా కొనసాగారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా శ్రీనివాసరావును తొలగించి ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్న ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో శ్రీరామ్ వెంకటేష్ గురువారం ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. నక్రేకల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఎన్ శ్రీనివాసరావును బదలీ చేయడంతో వారం క్రితమే వెళ్లి కాలేజీలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే ఆయన పదవీ కాలం మరో ఏడాది పాటు కొనసాగనుంది. 2025 ఫిబ్రవరి వరకు ఆయన 61 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ఏడాది ముందుగానే తాను వీఆర్ఎస్ తీసుకోవాలనే యోచనలో శ్రీనివాసరావు ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రభుత్వానికి ఒకటి, రెండు రోజుల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.14,232.84 కోట్ల బడ్జెట్

## దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** బడ్జెట్ కేటాయింపులో 2024..25 సంవత్సరానికి రైల్వే ప్రాజెక్టుల కోసం మునుపెన్నడు లేని విధంగా గరిష్ట స్థాయిలో రూ.14,232.84 కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేసిందని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం బడ్జెట్ ముఖ్యాంశాలను జీఎం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో వెల్లడించారు. మునుపెన్నడు లేని విదంగా గరిష్ట స్థాయి బడ్జెట్ వ్యయం రూ. 2,52,000 కోట్లు కేటాయించిందన్నారు. మూడు ప్రధాన ఆర్థిక రైల్వే నడవాల కార్యక్రమాల అమలుకు ప్రణాళిక చేయబడిందన్నారు. ముఖ్యంగా ఎనర్జీ, మినరల్, సిమెంట్ నడవాలు, పోర్ట్ కనెక్టివిటి నడవాలు, ఎహైట్రాఫిక్ డెన్సిటీ నడవాలు అన్నారు. గత సంవత్సరం పింక్ బుక్‌తో పోలిస్తే రెండు నూతన డబ్లింగ్ ప్రాజెక్టులు, వివిధ స్టేషన్లకు బైపాస్ లైన్‌లు మంజూరు చేయబడ్డాయని చెప్పారు.

రూ. 770.12 కోట్ల అంచనా వ్యయంతో భద్రాచలం రోడ్డు....డోర్నకల్ మధ్య 54.65వ కిమీటర్ల మేర డబ్లింగ్ ప్రాజెక్టు మంజూరైందన్నారు. ఔరంగాబాద్...అంకై మధ్య రూ.960.64 కోట్ల అంచనా వ్యయంతో 98.25 కిమీ మేర డబ్లింగ్ ప్రాజెక్టు పనులు మంజూరయ్యాయి. రూ. 46.95 కోట్లతో లాతూర్ రోడ్ వద్ద బైపాస్ లైన్ మంజూరు అయ్యింది.

**ప్రధాన పద్దుల కేటాయింపు పరంగా బడ్జెట్ కేటాయింపులు వివరాలు**

నూతన రైల్వే లైన్ ప్రాజెక్టుల కోసం రూ.1,184.14 కోట్ల కేటాయింపు. డబ్లింగ్ మూడవ రైల్వే లైన్లు, బైపాస్ లైన్ పనుల కోసం క్యాపిటల్ అవుట్ లే మొత్తం కేటాయింపు రూ. 2,905.91 కోట్లు. విద్యుదీకరించని విభాగాలను పూర్తి చేయడానికి బడ్జెట్ గ్రాంట్ రూ. 224.59 కోట్లు. వినియోదదారుల సౌకర్యం కోసం బడ్జెట్ గ్రాంట్ రూ. 790 కోట్లు కేటాయించబడింది. సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ పనుల కోసం రూ.302.68 కోట్లు కెటాయించారు.

**భద్రతకు కీలకమైన పనుల బడ్జెట్ కేటాయింపులు**

రోడ్డు భద్రత పనుల కోసం...రూ. 891.4 కోట్లు. ట్రాక్ పునరుద్ధరణ పనులకు రూ. 1,530 కోట్లు. కవచ్ వ్యవస్థ అమలు కోసం రూ. 41.94 కోట్లు. నడికుడి....శ్రీకాళహస్తి నూతన లైన్ ప్రాజెక్టు కోసం రూ.450 కోట్లు కేటాయింపు. నరోహరాబాద్.. .కొత్తపల్లి కొత్త లైన్ ప్రాజెక్టు కోసం రూ.350 కోట్ల కేటాయింపు. కోటిపల్లి....నర్సాపూర్ నూతన లైన్ ప్రాజెక్టుకు రూ.300 కోట్లు కేటాయింపు. విజయవాడ....దూదూరు మూడవ రైల్వే లైఫ్ కోసం రూ. 500 కోట్లు కెటాయింపు. కాజీపేట...విజయవాడ 3వ లైల్ ప్రాజెక్ట్ కోసం.రూ.310 కోట్ల కెటాయింపులు. కాజీపేట...బల్హార్షా మూడవ రైల్వే లైన్ కోసం...300 కోట్లు. గుంటూరు...గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టు కోసం...రూ. 283.50 కోట్లు కెటాయింపు. ముద్ఖేడ్ ....సికింద్రాబాద్ మీదుగా డబ్లింగ్ ప్రాజెక్టు కోసం రూ.220 కోట్లు.ఔరంగాబాద్...అంకై డబ్లింగ్ కోసం... రూ.214 కోట్లు. గుంటూరు...బీబీనగర్ డబ్లింగ్ ప్రాజెక్టు కోసం రూ. 200 కోట్లు. గుత్తి...పెండదేకల్లు డబ్లింగ్ కోసం రూ. 150 కోట్ల కెటాయింపు. పర్భానీ....పర్లీ డబ్లింగ్‌త కోసం రూ.100 కోట్లు. భద్రాచలం రోడ్డు....డోర్నకల్ డబ్లింగ్ కోసం.రూ100 కోట్లు. ఎంఎంటీఎస్ రెండవ దశ యాదాద్రి వరకు విస్తరణ ప్రాజెక్టు కోసం రూ. 50 కోట్ల కెటాయింపు.బైపాస్ లైన్ల కోసం రూ. 209 కోట్ల కెటాయింపు. విద్యుదీకరణలో భాగంగా బ్రాడ్ గేజ్ లైన్ల కోసం రూ.224.59 కోట్ల కెటాయింపులు. కాజీపేటలో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ కోసం...150 కోట్లు. కర్నూల్ రిహాబిలిటేషన్ ఫ్యాక్టరీ కోసం.115.54 కోట్లు. సోలార్ పవర్ పనుల కోసం...రూ.93 కోట్లు. చర్లపల్లి స్టేషన్‌లలోని శాటి లైట్ టెర్మినల్ అభివృద్ధి కోసం.రూ.46 కోట్లు. గుంటూరు యార్డ్ కోసం...50 కోట్లు. రాజమండ్రిలో మూడో గోదావరి వంతెన నిర్వాహణ కోసం 30 కోట్లు. వందే భారత్ రైళ్ల నిర్వాహణ కోసం రూ.10 కోట్లు కేటాయించారు. బడ్జెట్ గత ఏడాది చేసిన కేటాయింపుల కంటే 8.7 శాతం ఎక్కువ అని జీఎం పేర్కొన్నారు. ప్రస్తుత సంవత్సరం కెటాయింపులు దాదాపు పది రెట్లు ఎక్కువ అన్నారు.

# 15 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నా కనికరించరా?

## వారి కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

## సిఎంకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి2:** ఆటోలకు గిరాకీ లేకపోవడంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక ఇటీవలి కాలంలో ఏకంగా 15 మంది ఆటో డ్రైవర్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకున్నారంటే... పరిస్థితి ఎంత చేజారిపోయిందో అర్థమైపోతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ సోదరులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ రాశారు. ఆటో డ్రైవర్ల సమస్యపై తన లేఖలో ప్రస్తావించారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు వెంటనే అడ్డుకట్ట వేయాలని పేర్కొన్నారు. ఆటోలు ఎక్కేవాళ్లు లేకపోవడంతో తమ కుటుంబం గడవని పరిస్థితి వారు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నా స్పందించరా? అని ప్రశ్నించారు. గురువారం ఒక గిరిజన ఆటో డ్రైవర్ సోదరుడు ఏకంగా బేగంపేటలోని ప్రజాభవన్ ముందు తనకు ఇంతకాలం బువ్వపెట్టిన ఆటోను చేతులారా తగలబెట్టుకున్న సంఘటన చూసి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి గుండె బరువెక్కిందన్నారు. ఉపాధి లేక ప్రజాభవన్ ముందే ఆటోను తగలబెట్టుకున్నా కనికరించరా? అని మండిపడ్డారు. అన్నం పెట్టిన ఆటో ఆకలి మంటల్లో కాలిపోయిన ఉదంతాన్ని చూసిన తర్వాతనైనా... పరిస్థితి తీవ్రతను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, రాష్ట్రంలోని 6.50లక్షల మంది ఆటో డ్రైవర్ల పక్షాన కోరుతున్నానని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న ఆరున్నర లక్షల మంది డ్రైవర్లకు ప్రతినెలా 10వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. 15 మంది ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు కారణమైన ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఒక్కో కుటుంబానికి రూ.10లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# కేరళ అవసరాలను తీర్చే అవకాశాలను అన్వేషించండి

## అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన కేరళ మంత్రి అనిల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేరళ రాష్ట్ర అవసరాలను తీర్చిదిద్దేందుకు అవకాశాలను అన్వేశించాలని పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కేరళ ఆహార, పౌరసరఫరాల మంత్రి జి.ఆర్.అనిల్ సచివాలయంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సమావేశంలో రెండు, రాష్ట్రాల మద్య సాధ్యమయ్యే, పరస్పర ప్రయోజనకరమైన వివిధ సహకారాలు, ఎంఓయు అవకాశాలపై చర్చించారు. ప్రధానంగా కేరళ రాష్ట్రానికి అవసరమైన కొన్ని రకాల వరి, తెలంగాణలో పండించడం గురించి చర్చించారు. తెలంగాణ రాష్ట్రం ఖచ్చితంగా పోటీ ధరతో తమ రాష్ట్రం ఖచ్చితంగా పోటీ ధరతో తమ రాష్ట్రంలోని బియ్యం అవసరాలను తీర్చగలదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కేరళ మంత్రికి హామి ఇచ్చారు. అదేవిధంగా బియ్యానికి సంబందించిన అవకాశాలను అన్వేషించాలని కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్ సూచించారు. ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. అదేవిధంగా కేరళ అధికారులు సుజిత్‌బాబుతో రాష్ట్రానికి సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన అధికారులు ఒప్పంద అంశాలపై కూడా చర్చించారు. ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే రెండు రాష్ట్రాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేరళలో పండించే ఇతర ఆహార వస్తువుల అవసరాలను గురించి చర్చించారు.



# 'పాలమూరు'తో రాని నీరు

**గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికైనా నీళ్లు లేవు**

**పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో తెలంగాణ సర్వనాశనం**


**పాలమూరు న్యాయ్ యాత్రలో మంత్రి ఉత్తమ్**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.27వేల కోట్ల ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వలేదని, రూ.94 వేల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి కనీసం లక్ష ఎకరాలకు కూడా నీళ్లందనలేదని ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచందర్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేండ్లలో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ సర్వనాశనం అయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం సక్రమంగా పూర్తి చేయలేదని చెప్పారు. ఖమ్మ జిల్లాలోనూ సీతారామ ప్రాజెక్టుకు 7500కోట్లు ఖర్చు చేసినా ఏమాత్రం ఫలితం దక్కలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వందశాతం పూర్తి చేస్తామని చెప్పారు. అతి త్వరలోనే కొడంగల్ -నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సీఎం చేతుల మీదుగా శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. లక్షన్నర ఎకరాలకు నీళ్లందేలా ప్రాజెక్టు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలోనే 25వేల ఎకరాలకు నీళ్లందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గతంలో తాను 7సార్లు గెలిచినా ఇంత ఆనందం ఎప్పుడు కలుగలేదని, కాంగ్రెస్ ఓటేసినావేయని ప్రజలు కూడా చాలా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం నుంచి వంశీచందర్‌రెడ్డి పోటీలో ఉంటాడని తామంతా మద్దతు తెలుపుతామని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని 14 అసెంబ్లీ స్థానాలకు 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలువడం గొప్ప శుభపరిణామమని , పార్టీ కార్యకర్తలు, నాయకులు నిరంతర శ్రమ వల్లే సాధ్యమైందన్నారు.

# అడ్వర్టయిజ్‌మెంట్ల పేరిట ఆర్టీసికి రూ. 21.72 కోట్ల టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన నిందితుడు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** అడ్వర్టయిజ్‌మెంట్ల పేరిట తెలంగాణ ఆర్టీసీకి 21.72 కోట్ల రూపాయలకు పైగా టోకరా వేసిన ఘరానా కేడీ బాగోతం ఇది. ఈ నేరగాడిని సిసిఎస్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వివరాలు ఇలావున్నాయి. తెలంగాణ ఆర్టీసీ ఐదేళ్ల క్రితం బస్సులతో పాటు బస్టాండ్లలో అడ్వర్టయిజ్‌మెంట్ల కోస ం టెండర్లు పిలవగా గో రూరల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ దీనిని దక్కించుకుంది. ఈ సంస్థ ప్రైవేటు సంస్థలు, కంపె నీలు, బడా వ్యక్తుల తరపున ఆర్టీసీ బస్సులతో పాటు బస్టాండ్లలో అడ్వర్టయిజ్‌మెంట్లను వేసేది. ఇందుకుగానూ ఆర్టీసీకి ప్రతీయేట భారీగా చెల్లించాల్సి వుంది. అయితే గో రూరల్ ఇండియా ప్రైవేట్ లిమిటె డ్ సంస్థ హైదరాబాద్ రీజన్‌కు 10 కోట్ల 74 లక్షల 89 వేల ఆరు రూపాయలు, సికింద్రాబాద్ రీజన్‌కు 10 కోట్ల 97 లక్షల 38 వేల 389 రూపాయలు బాకీ పడింది . రెండు రీజన్లకు కలిపి 21 కోట్ల 72 లక్షల 27 వేల 395 రూపాయలు చెల్లించాల్సి వుండగా గో రూరల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అదిగో...ఇదిగో...అంటూ కాలాయాపన చేసి చివరకు చేతులెత్తేసింది. ఆర్టీసికి చెల్లించాల్సిన ఈ నగదును ఆ సంస్థ అధిపతి సునీల్ సొంతానికి వాడుకుని తన వద్ద నయాపైసా లేదని బుకాయిం చాడు. ఈ గోల్‌మాల్‌లో అతని సతీమణి మృదుల పాత్ర కూడా వుంది. దీంతో గో రూరల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై ఆర్టీసీ అధికారులు గత ఏడాది సిటీ పో లీసు లకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన సిసిఎస్ పోలీసులు గో రూరల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై 406, 420 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అనంతరం సునీల్ దంపతుల కోసం గాలించగా వారు ఉడా యించారు. ఈ కేసులో భాగంగా శుక్రవారం నాడు గో రూరల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధిపతి సునీల్‌ను అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు.



# కల్తీ కల్లు నియంత్రణపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పండి

## ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

## విచారణ రెండు వారాలు వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 , ప్రభాతవార్త :** రాష్ట్రంలో కల్తీ కల్లు నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారో నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆబ్కారి శాఖ ముఖ్య కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలు వాయిదా వేసింది. కల్తీ కల్లును ఆరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఈ వ్యవహారంలో తగు ఆదేశాలు జారీ చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు విన్న హైకోర్టు రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# కాంగ్రెస్ పాలనలో సమస్యలు తీరుతాయనే విశ్వాసం ప్రజల్లో లేదు

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలో సమస్యలు పరిష్కారం అవుతాయనే విశ్వాసం ప్రజలకు లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు అంకిరెడ్డి సుధీర్‌రెడ్డి, బొల్లపు సురేందర్‌రెడ్డిలు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి సమక్షంలో చేరారు. 2024 నూతన సంవత్సరం డైరిని ఆవిష్కరించి పార్టీ పిఆర్ఓ పరమేశ్వర్‌కు అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెలల గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బిజెపిలో చేరకల కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రతిపోలింగ్ బూతుస్థాయి యువకులు, రైతులు, రైతు కూలీలు, మహిళలకు పార్టీలోచేర్పించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ సందర్భంగా బిజెపికి చెందిన ప్రతి నాయకుడు 24గంటల పాటు గ్రామ స్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ చేరేందుకు ఆహ్వానిస్తారు. తెలంగాణలో పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన చూశామన్నారు. బిఆర్ఎస్‌ను ఓడించాలనే పట్టుదలతో ప్రజలు తీర్పునిచ్చారన్నారు. అంతేకాని కాంగ్రెస్‌ని గెలిపించాలని కాదన్నారు. కాంగ్రెస్ పాలనలో సమస్యలు పరిష్కారం అవుతానే విశ్వాసం ప్రజలకు లేదన్నారు. అధికారంలోకి రాకముందు కెసిఆర్ కుటుంబం అవినీతి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అవినీతిపై ఊరిఊరికి వెళ్లి నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆనాడు మాట్లాడారన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుపుతామని ప్రచారం చేశారు, కానీ అధికారంలోకి వచ్చాక తూతూ మంత్రంగా దూప్ ఫైటింగ్ చేస్తున్నారన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అత్యధిక సీట్లు సాధిస్తుందన్నారు.

**సిఎం హామి ప్రకారం గ్రూప్ 1 నోటిఫికేషన్ రాలేదు:**

ప్రజలను మోసం చేయడంలో ఘనమైన చరిత్ర కలిసిన కాంగ్రెస్ పార్టీ మరోసారి తెలంగాణ యువతను మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఫిబ్రవరి 1వ తేదిన తెలంగాణ నిరుద్యోగ యువత కోసం గ్రూప్ 1 నోటిఫికేషన్ వేస్తామంటూ అట్టహాసంగా ప్రకటించిందని, ఫిబ్రవరి 1వ తేది ముగిసిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన సమయం సైతం దాటిపోయిందన్నారు. ఇంత వరకు నోటిఫికేషన్ రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి తన నిజ స్వరూపాన్ని బయటపెట్టిందన్నారు. నమ్మి ఓటేసిన తెలంగాణ యువతను నిట్టనిలువునా మోసం చేసిందని, యువతను మోసం చేసినట్లే ఇతర వాగ్దానాలను వ్యూహాత్మకంగా దాటవేసే ప్రయత్నం జరుగుతుందన్నారు.

# ‘విశ్వంభర’ ప్రపంచంలోకి ‘మెగా’అడుగు..

మెగాస్టార్ చిరంజీవి మాగ్నమ్ ఓపస్ ‘విశ్వంభర’ టైటిల్ టీజర్‌తో తన అభిమానులను, ప్రేక్షకులను అలరించారు.. టైటిల్‌టీజర్ దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది.. యూనిట్ 13 మ్యాసీవ్‌సెట్‌లను నిర్మించి న్యూ వరల్డ్‌ను క్రియేట్ చేసింది. నవంబర్ చివరి వారంలో ఈసినిమా షూటిగ్‌స్టార్ట్ అయ్యింది..



తాజాగా శుక్రవారం చిరంజీవి విశ్వంభర ప్రపంచంలోకి అడుగుపెట్టారు. శుక్రవారం షూటింగ్‌లో మెగాస్టార్ జాయినన అయ్యారు. హైదరాబాద్‌లో వేసిన భారీ సెంట్‌లోప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి.టీం విడుదల చేసిన క్రియేటివ్‌లో చిరంజీవి విశ్వంభర ప్రపంచంలోకి అడుగుపెడుతున్నట్టు చూపిస్తుంది.. ఇది చాలా క్రియేటివ్, మెస్మరైజింగ్‌గా ఉంది.. బింబిసార ఫేమ్ వశిష్ట ఈ మెగా ఫాంటసీ అడ్వెంచర్‌కు దర్శకత్వం వహిస్తున్నార. యువి క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటి వరకు మెగాస్టార్ చిరంజీవికి కాస్లియస్ట్ చిత్రంగా రాబోతోంది.. ఆస్కార్‌గ్రహీత కీరవాణి సంగీతం అందిస్తున్నారు.. సంక్రాంతి కానుకగా 2025 జనవరి 10న ఈచిత్రాన్ని విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు.

**మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టిజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తునాననరు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్లు.. ఫిబ్రవరి 9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో సంగీత దర్శకుడు దేవ్ జాంద్ మీడియాతో మాట్లాడారు.**



**మీ నేపథ్యం? ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

నేను సెల్ఫ్ ఫ్రీ లాన్స్ మ్యూజీషియన్‌ను.. హీరో శ్రీవిష్ణు, నేను గతం కాలేజ్‌లో క్లాస్‌మేట్స్.. శ్రీవిష్ణుగారిని కలవటం, అపుడే కార్తీక్‌గారికి నా ట్యూన్స్ విన్పించేవాడిని. అయన రాసుకన్న ప్రతి స్క్రిప్ట్‌కు ముందు నుంచే మ్యూజిక్ కంపోజ్ చేయటం , అలా కార్తీక్‌గారితో జర్నీ సాగింది.. రవితేజగారితో ఈగల్ సినిమా ఓకే అయిన తర్వాత ఆయన్ని ఒప్పించి నిన్ను ప్రాజెక్టులోకితీసుకురాలేను. అని కార్తిక్ ముందే చాలా స్పష్టంగా చెప్పారు. రవితేజగారి సినిమాకు సహజంగానే వండర్‌ఫుల్ బిగ్‌కంపోజర్స్ పనిచేస్తారు.. అయితే నా ప్రయత్నంగా మూడు ట్రాక్స్ కంపోజ్ చేసి కార్తీక్‌కుఇచ్చాను.. ఈమూడు ట్రాక్స్ రవితేజగారు విన్నారు. ఆయనకు చాలా నచ్చాయి.. అలా ఈ ప్రాజెక్టులోకి రావటం జరిగింది.

**రవితేజ లాంటి హీరో మీకు అవకాశం ఇవ్వటానికి గల కారణం ఏమై ఉంటుందని భావిస్తున్నారు?**

పదో తరగతి నుంచి నా మ్యూజిక్ జర్నీ మొదలైంది.. పియానో, గిటార్, డ్రమ్స్, ప్రోగ్రామింగ్ చేసేవాడిని.. సోని ఇంటర్నేషనల్ గేమ్స్‌కు మ్యూజిక్ చేసేవాడిని . మొదటి నుంచి ఫిల్మ్‌స్ట్రక్చర్‌పై ఒక అవగాహన ఉంది.. స్క్రీన్‌ప్లే లోని షిఫ్ట్స్‌ను అర్ధంచేసుకునేవాడిని..అలాగే కారినతక్ కూడ చాలా సపోర్టివ్.. చాలా విషయాలు చెప్పేవాడు.. అలాగే ఏఆర్ రెహమాన్, అనిరుధ్, దేవిశ్రీ ప్రసాద్‌న, తమన్ ఇలా అందరి సంగీతంపై లోతైన పరిశీలన ఉంది. ఇవన్నీ కూడా సినిమా సంగీతంపై పూర్తిఅవగాహన వచ్చేలా చేశాయి.. ఈగల్‌లో నేపథ్య సంగీతం విని అద్భుతంగా చేశానని రవితేజగారు ప్రశంసించారు.. అది చాలా సంతృప్తినిచ్చింది.. రవితేజగారితో మాట్లాడినపుడు చాలాస్ఫూర్తిదాయకంగా ఉంటుంది.

**ఈ చిత్రం మ్యూజిక్‌లో ఎలాంటి కొత్తదనం చూపటానికి ప్రయత్నించారు?**

ఈగల్‌లో చాలా కొత్త తరహా సంగీతం చేశాం.. ఈగల్ అన్ హిన్‌వే అనేది కంప్లీట్ ఇంగ్లీష్‌ట్రాక్.. రవితేజగారికి ప్రోపర్ ఇంగ్లీష్ ట్రాక్ చేసే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నాను. ఈగల్ సినిమాలో స్క్రీన్‌ప్లే, యాక్షన్, దర్శకుడు తీసిన విధానం చాలా యూనిక్‌గా ఉంటుంది. ఇందులో చాలా గూస్ బంప్స్ మూమెంట్స్ ఉన్నాయి.. ఆడు మచ్చా పాట మాస్‌ను మెస్మరైజ్ చేస్తుంది.. గల్లంతు పాట మనసుని హత్తుకునే మెలొడీ , రాబోతున్న నాలుగోట్రాక్ గూస్ బంప్స్ తెప్పిస్తుంది.. ఈగల్ మ్యూజిక్ కీలకపాత్ర పోషిస్తుంది.. సౌండ్ డిజైన్ చాలా కేర్‌ఫుల్‌గా చేశాం..

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**

పీపుల్ మీడియా సంస్థ చాలా సపోర్టివ్ ప్రొడ్యూసర్స్.. విశ్వప్రసాద్‌గారు చాలా ప్రోత్సహించారు. సినిమాకు కావాల్సిన ప్రతిదీ ఎక్కడా రాజీపడకుండా సమకూర్చారు. వారితోమరిన్ని సినిమాలు చేయాలని ఉంది.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**

కార్తీక్ గారితోనే మరో సినిమా చేస్తున్నా. త్రినాధ్‌గారి ప్రొడక్షన్‌లో ఒక సినిమా చేస్తున్నాను.. మరో రెండు ప్రాజెక్టులు చర్చల్లో ఉన్నాయి.

# ‘తిరగబడరసామీ’ సెలబ్రేషన్ సాంగ్

హీరో రాజ్‌తరుణ్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం ‘తిరగబడరసామీ’.. మాల్వీమల్హోత్రా హీరోయిన్‌గా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచిస్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి సెలబ్రేషన్‌సాంగ్‌ను విడుదల చేశారు. జేబీ ఈపాటను పర్ఫెక్ట్ సెలబ్రేషన్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. లిప్సికా బాష్యం, అధితి బావరాజు, చైతు సత్సంగి వీనులవిందుగా ఆలపించారు.. సుద్దాలఅశోక్ తేజ్ లిరిక్స్ అందించారు. విజువల్స్ కనులపండువగా ఉన్నాయి.. యువతను ఆకట్టుకునే రొమాన్స్‌తోపాటు ఫామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ను అలరించే హై ఓల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఈచిత్రాన్ని రూపొందించారు. హిందీ బిగ్‌బాస్‌తో యావత్ భారతాన్ని అలరించిన మనరా చోప్రా ఈచిత్రంలోవిబిన్న పాత్రతోపాటు ప్రత్యేక గీతంతో అలరించబోతున్నారు. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాకూర్,పృధ్వీ ప్రగతి, రాజా రవీంద్ర , బిత్తిరి సత్తి నటించారు. ఫిబ్రవరి 23న ఈచిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



# బాలీవుడ్ ప్రముఖ నటి పూనమ్‌పాండే మృతి

బాలీవుడ్ ప్రముఖ హాట్ నటి పూనమ్‌పాండే(32) మృతి అభిమానులతోపాటుచ బాలీవుడ్ సినీ వర్గాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. కొన్నాళ్లుగా సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ సంబంధిత) వ్యాధితో బాధపడినట్టు తెలిసింది. దీంతో ఆమె ట్రీట్‌మెంట్‌తీసుకున్నప్పటికీ ఆమె మృతి చెందినట్టు కన్ఫర్మ్ అయినయంది. పూనమ్ పాండే మేనేజర్ ఈ విషయాన్ని కన్నర్మ్ చేయటంతో అందరూ షాక్‌కు లోనయ్యారు. నెటిజన్లు అయితే సంతాపం వ్యక్తంచేస్తూ పోస్టులు పెడుతున్నారు. ‘ఈ ఉదయం మాకెంతో కష్టమైంది.. మా ప్రియమైన పూనమ్‌పాండేను కోల్పోయాం. ఆమెతో పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి పట్ల స్వచ్ఛమైన ప్రేమ, ఆప్యాయతలను పంచింది. ఈ దుఖ: సమయంలో ఈ విషయాన్నిమేం షేర్ చేసేందుకు బాధపడుతున్నాం.. ఆమె ప్రేమను ఎప్పటికీ గుర్తుచేసుకుంటూ ఉంటాం.. అంటూ పూనమ్ సన్నిహితులు పోస్ట్‌లో తెలిపారు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ 2013లో నాషాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచినచంది. అంతేకాదు పలు హిందీ చిత్రాల్లో నటించింది.. నటి కంగనా రనౌత్ హోస్ట్‌గా వ్యవహరించిన ‘లాకప్’ తొలి సజీన్‌లో పాల్గొంది. 2011 వన్డే ప్రపంచ కప్ టోర్నీ సందర్భంగా ఆమె చేసి ఓ ప్రకటనతో పూనమ్‌పాండే చాలా పాపులర్ అయ్యింది. ప్రపంచ కప్‌ను భారత్ గెలిస్తే తాను నగ్నంగా స్టేడియంలోకి వస్తానని ప్రకటించి సంచలనం రేపింది. ఇక ఆమె వైవాహిక జీవితం కూడ వివాదాస్పదమైంది.. భర్త తనను శారీరకంగా చిత్రహింసలకు గురిచేస్తున్నాడంటూ అప్పట్లో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.. ఆపై వారిద్దరూ విడాకులు తీసుకున్నారు.



## కాంట్రవర్సీలకు కేరాఫ్:

పూనమ్ పాండే ఎపుడూ కాంట్రవర్సీలకు కేరాఫ్‌గా నిలిచారు. ఆమె చేసే ఫొటో షూట్లు,షేర్ చేసే వీడియోలు గురించి అందరికీ తెలిసిందే. ఎక్కువగా అడల్ట్ కంటెంట్‌ను చేసేందుకు మొగ్గు చూపించినట్టుగా ఉండేవి. ఆమె ఎపుడూ 18 ప్లస్ కంటెంట్‌ను మాత్రమే ప్రమోట్ చేస్తూ ఉండేది.. నెట్టింట్లో చేసే హంగామానే ఓ రేంజ్‌లో చర్చలకు దారి తీస్తుండేది..



# విజయ్ దేవరకొండ ‘ఫ్యామిలీ స్టార్’ రిలీజ్ డేట్

స్టార్ హీరోవిజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిటీ స్టార్‌సినిమా రిలీజ్ డేట్‌ను శుక్రవారం మేకర్స్ అనౌన్స్‌చేశారు. ఏప్రిల్ 5న ఈసినిమాను గ్రాండ్‌గా థియట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నట్టు అధికారంగా ప్రకటించారు. ఈసినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర



క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు,శిరీష్ నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు పరశురామ్ పెట్ల రూపొందిస్తునాననరు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఫ్యామిలీస్టార్ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈసందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్‌చేశారు.. ఈచిత్రం కోసం అన్నివర్గాల ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

# సెన్సార్‌కు ‘రేవ్ పార్టీ’ రెడీ

సినిమా అంటే ప్యాషన్‌తో పరిశ్రమలోకి వచ్చారు హీరో క్రిష్ సిద్ధిపల్లి.. అవకాశాల కోసం ప్రయత్నాలు చేస్తూనే అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. క్షణం సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నుంచి హీరోగా ఆయన జర్నీ ఎంతో స్ఫూర్తిదాయకం.. గూడాచారి, టైగర్ నాగేశ్వరరావు చినరతాలకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు. 2021లో నేను లేని నా ప్రేమ కథ చిత్రంతో వెండితెరకు హీరోగా పరిచయంఅయ్యారు. ప్రస్తుతం క్రిష్ సిద్ధిపల్లి హీరోగా తెరకెక్కుతున్న చిత్రం రేవ్ పార్టీ.. సెన్సార్‌కు రెడీ అయ్యింది.. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఫిబ్రవరి 3న హీరో క్రిష్ సిద్ధిపల్లి పుట్టిన రోజు సందర్భంగా యూనిట్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసింది..ఈచిత్రానికి రాజు బొనగాని దర్శకత్వం వహిస్తు న్నారు. ఇనవర్స్ సినిమా ఫ్యాక్టరీ, సూరం మూవీస్ బ్యానర్‌పై నిర్మితమవుతోంది.. ఐశ్వర్యగౌడ, తారక్ పొన్నప్ప తదితరులు నటిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. రితిక చక్రవర్తి హీరోయిన్‌గా నటిస్తోంది. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నామని మేకర్స్ తెలిపారు.



**లావణ్య త్రిపాటి హీరోయిన్‌గా నటించిన ఆసక్తికరమైన వెబ్‌సిరీస్ మిస్ పర్ఫెక్ట్.. ఈ వెబ్‌సిరీస్‌లో బిగ్‌బాస్ ఫేమ్ అభిజీత్ హీరోగా నటించారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. శుక్రవారం నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మిస్ పర్ఫెక్ట్ స్ట్రీమింగ్ అవుతోంది. ఈసందర్భంగా హీరోయిన్ లావణ్య త్రిపాఠి మీడియాతో మాట్లాడింది.. ఆమె మాటల్లోనే..**

# రిఫ్రెషింగ్ ఫీల్ ఇచ్చింది..



ఇందులో మంచి యాక్టర్స్ ఉన్నారు. అయితే నేను ఈసిరీస్ మాట్లాడాలంటే ముందు స్క్రిప్ట్ గురించి చెప్పాలి.. రొమాంటిక్, కామెడీ ఎలిమెంట్స్ బ్లెండ్ చేసిన గుడ్ స్క్రిప్ట్ ఇంది.. ఇలాంటి స్రినకప్ట నాకు రావటం హ్యాపీగా ఉంది.. ఇందులో రెగ్యులర్‌గా చూసే కామెడీ ఉండదు.. డిఫరెంట్ క్యారెక్టర్లు ఉంటాయి.. ఈ వెబ్‌సిరీస్‌లో నేను మిస్ లావణ్య లక్ష్మీ అనే క్యారెక్టర్‌లో నటించాను.. ఆమె ఒక పర్ఫెక్షనిస్ట్.. అలా ప్రతి పనిలో పర్ఫెక్ట్‌గా ఉండాలనుకోవటం కొనిన ఇబ్బందులు తీసుకొస్తుంది.. ఈ క్యారెక్టర్స్‌లోఅన్ని ఎమోషన్స్ ఉంటాయి. ఒక నటిగా నేనుభిన్నమైన రోల్స్ చేయాలని కోరుకుంటాను.. ఆ క్రమంలో నాకు మిస్ పర్ఫెక్ట్ లో చేసే చాన్స్ వచ్చింది. నేను నటించిన మిస్ లావణ్య, లక్ష్మీక్యారెక్టర్స్ నా పర్సనల్ లైఫ్‌కు దగ్గరగా ఉంటాయి.. నేను రియల్ లైఫ్‌లో కొద్దిగా ఈ క్యారెక్టర్స్‌తో రిలేట్ చేసుకోగలను. ఇంట్లో ఉన్నపుడు లక్ష్మీలా ఉంటాను. సెట్‌లో లావణ్య క్యారెక్టర్‌గా పర్ఫెక్షన్ కోరుకుంటాను.. నేను అడిగి మరీ టేక్స్ చేస్తుంటాను.. సినిమాలకు, వెబ్ సిరీస్‌కు పెద్ద తేడా ఏం కన్పించలేదు.. మిస్ పర్ఫెక్ట్ షూటింగ్ ఒక సినిమాకు జరిగినట్టే అన్పించింది.. అయితే ఇక్కడ 30 డేస్ షూట్‌తోకంప్లీట్ చేశాను. సినిమాకు అయితే ఏడాది పాటు వర్క్ చేయాల్సి వస్తుంది. వరుణ్‌తేజ్‌తో పెళ్లి తర్వాత కెరీర్ పరంగా ఏమీ మార లేదు.. మెగా కుటుంబంలోకి వచ్చాక నువ్వు ఇలా చేయాలి. అలా చేయాలి అని నాకు ఎవరూ చెప్పటం లేదు. కెరీర్ పరంగా నాకు కావాల్సినంత స్వేఛ్ఛ ఉంది.. వరుణ్ లాంటి అర్థం చేసుకునే లైఫ్ పార్ట్‌నర్ ఉన్నాడు.. మిగతా వాళ్లు నన్ను చూసే విధానంలో తేడా ఉందేమో.. మా వరకు గతంలో లాగే ఉన్నాం. ఒక పెద్ద ఫ్యామిలీలోకి అడుగుపెట్టటం గుడ్ ఫీలింగ్ ఇచ్చింది.. మిస్ పర్ఫెక్ట్ సిరీస్‌ను వరుణ్ చూసి మంచి క్వాలిటీతో బాగుందని చెప్పాడు.. తనకు సిరీస్ మొత్తం నచ్చింది.. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్‌కూడా చేశాడు. వరుణ్, నేను ఎవరి ప్రొఫెషనల్ వర్క్ వాళ్లం ముందుకు వెళ్తాం.. నేను చేసే ప్రాజెక్టుల్లో తను ఇన్వాల్వ్ కాడు. నేను ఎపుడైనా సెలెక్ట్ చేసుకున్నస్క్రిప్ట గురించి చెబితే వింటాడు. ఈ సిరీస్ స్క్రిప్ట వరుణ్‌కు తెలుసు. చదివి బాగుందని చెప్పాడు. కొత్త డైరెక్టర్స్‌తోవర్క్ ఎపుడూ రిఫ్రెషింగ్‌గానే ఉంటుంది.. విశ్వక్ ఖండేరావ్ రైటింగ్ యూనిక్‌గా ఉంటుంది.. అతనితో వర్క్ చేయటం హ్యాపీగా ఫీలయ్యా.. సెట్‌లో ఎవరి ఒపీనియన్ అయినా తీసుకునేవారు.. నేను చెప్పే సజెషన్స్ వినేనవారు.. పర్ఫెక్షనిస్ట్‌గా ఉండటం ఎలా ప్రాబ్లమ్ అయ్యింది అనేది మీరు ఈ సిరీస్‌లో చూస్తారు. తమిళంలోఒక డార్క్ థ్రిల్లర్‌లో నటించాను. ఇలా యాక్షన్, థ్రిల్లర్స్ తర్వాత ఇలాంటి రోమ్‌కామ్ చేయటం చాలా ఈజీగా అన్పించింది.. డైరెక్టర్ విశ్వక్ డైలాగ్ డెలివరీ క్యాచ్ చేయటం ఒక్కటే ఇబ్బందిగా ఉండేది.. నేను సినిమాల ఎంపికలో ఎపుడూ సెలెక్టివ్ ఉంటూ వచ్చాను.. ఎక్కువ సినిమాల్లో నటించాలని ఆరాటపడలేదు.. ఒకేసారి రెండు, మూడు ప్రాజెక్టులు ఎపుడూ ఎంచుకోలేదు.. చేసినవి తక్కువ మూవీస్ అయినా నటిగా పేరు తెచ్చుకోవాలనే ప్రయత్నించా. లక్కీగా నేను ఇప్పటిదాకా మంచి ప్రొడక్షన్ కంపెనీస్‌లోనే వర్క్ చేశా.. హాట్‌స్టార్‌లో వర్క్ కూడ ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగింది.. అలాగే అన్నపూర్ణ సంస్థ చేసింది. సుప్రియ నాకు మంచి స్నేహితురాలు.. ఈ సిరీస్‌ను కంఫర్ట్‌గా చేశాను. నా నేటివ్ ప్లేస్ అయోధ్య.. అక్కడ శ్రీరామ మందిరం కట్టటం గొప్ప విషయంగా చూస్తాను.. శ్రీరాముడు అయోధ్య మందిరానికి తిరిగి వచ్చినందుకు సంతోషంగా ఉంది. కొత్త హీరోతో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలో ఓ సినిమా ఫినిష్ చేశాను. అందులో పోలీస్ ఆఫీసర్‌గా కన్పిస్తా..ప్రస్తుతం ఒక తమిళ్ మూవీ చేస్తున్నా.



**వరుణ్‌తేజ్‌తో పెళ్లి తర్వాత కెరీర్ పరంగా ఏమీ మారలేదు.. మెగా కుటుంబంలోకి వచ్చాక నువ్వు ఇలా చేయాలి. అలా చేయాలి అని నాకు ఎవరూ చెప్పటం లేదు. కెరీర్ పరంగా నాకు కావాల్సినంత స్వేచ్ఛ ఉంది.. వరుణ్ లాంటి అర్థం చేసుకునే లైఫ్ పార్ట్‌నర్ ఉన్నాడు..**



**ఒక పెద్ద ఫ్యామిలీలోకి అడుగుపెట్టటం గుడ్ ఫీలింగ్ ఇచ్చింది.. మిస్ పర్ఫెక్ట్ సిరీస్‌ను వరుణ్ చూసి మంచి క్వాలిటీతో బాగుందని చెప్పాడు.. తనకు సిరీస్ మొత్తం నచ్చింది.. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్‌కూడా చేశాడు. వరుణ్, నేను ఎవరి ప్రొఫెషనల్ వర్క్ వాళ్లం . ముందుకు వెళ్తాం.. నేను చేసే ప్రాజెక్టుల్లో తను ఇన్వాల్వ్ కాడు. నేను ఎపుడైనా సెలెక్ట్ చేసుకున్నస్క్రిప్ట గురించి చెబితే వింటాడు.**




# ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో సత్తా చాటిన ‘చీర్స్ టు త్రీ ఆఫ్ అస్’

ఉత్తమ నటిగా (క్రిటిక్స్’ పెఫాలీ షా మరియు ఉత్తమ సినిమాటోగ్రాఫర్‌గా అవినాష్ అరుణ్ ధావేర్‌లకు ఫిల్మ్‌ఫేర్ పురస్కారాలుజైదఈప్ అహ్లావత్ , స్వానంద్ కిర్కిరే, కాదంబరి కథమ్ , పాయల్ జాదవ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం చీర్స్ టు త్రీ ఆఫ్అస్... అవినాష్ అరుణ్–హెల్మ్ డ్రామా ఫిల్మ్.. మొదటిసారిగా నవంబర్ 24, 2022న ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో ప్రదర్శితమైంది.. దాదాపు ఏడాది తర్వాత నవంబర్ 3, 2023న భారతీయ థియేటర్లలో విడుదలైంది.. ఈచిత్రం ఆకట్టుకుంది. ఈచిత్రంఇటీవలే ఓటిటిలో విడుదలైందఇ.. ఈచిత్రం తాజాగా 69వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో తన అద్భుత నటనకు పెషాలీ షా ఉత్తమ నటి ట్రోఫీని గెలుచుకోవటంతోపాటు పలు విభాల్లో అనేక అవార్డులకు ఎంపికైంది.ఈచిత్రం అల్లు ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో మ్యాచ్ బాక్స్ షాట్స్ అండ్ అల్లు ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాణం జరుపుకుంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈసినిమా స్ట్రీమింగ్ అవుతోంది..

# రసాయనాలున్నాయేమో !

**ముఖాన్ని శుభ్రపరిచే క్లెన్సర్స్, లిక్విడ్ సోప్స్ సహా మాయిశ్చరైజర్లు పలురకాల సౌందర్యోత్పత్తుల్లో రసాయనాల వినియోగమెక్కువ ఉంటుంది. ఈ ఉత్పత్తులను కొనేటప్పుడు రసాయనాల శాతాన్ని గుర్తించడం మంచిదంటున్నారు నిపుణులు.**

లేదంటే చర్మసంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. సౌందర్య, చర్మ సంరక్షణ ఉత్పత్తులు ఎక్కువ కాలం నిల్వ ఉండటానికి పారాబెన్స్ వినియోగిస్తారు. ఇవి హార్మోన్ల పని తీరును భంగపరిచి పలురకాల అనారోగ్యాలను తెచ్చిపెడతాయి. సింథటిక్ సెంట్స్‌లోని రసాయానాలు చర్మంపై ఇరిటేషన్ కలిస్తాయి. ఆ పరిమళాలు వెనుక అలర్జీలు పొంచి ఉంటాయి. అందుకే ఆర్గానిక్ లేదా రసాయనాల శాతం తక్కువగా ఉండే పరిమళం ఎంపిక సరైనది. అలాగే పలురకాల క్రీములు, లిప్‌స్టిక్ ఫ్లేవర్లలో రసాయనాలుంటాయి. వీటి ఎంపిక రసాయనరహితంగా ఉండాలి. కొన్ని ఉత్పత్తులపై ఆ తయారీలో వినియోగించిన పదార్థాలు లేదా రసాయనాల వివరాలు పూర్తిగా ఉండవు. అలాంటి వాటికి దూరంగా ఉండటం మంచిది. ఏదైనా కొత్త ఉత్పత్తిని వినియోగించాలంటే ముందుగా చెవి వెనుక రాసి చెక్ చేసుకోవాలి. ఎలర్జీ కలగడం లేదని తెలిసిన తర్వాతే వాడటం మంచిది.

✦ క్లెన్సర్, షాంపూ, సబ్బుల వంటివాటిలో సోడియం లారిల్ సల్ఫేట్ ఎక్కువగా ఉంటుంది. కొనేముందు దీని వివరాలను పరిశీలించి ఎంచుకోవాలి. లేదంటే చర్మంలోని సహజనూనెలను ఈ రసాయనం దూరం చేస్తుంది. చర్మం పొడారి, ఇరిటేషన్‌కు దారి తీస్తుంది.

✦ సన్ స్క్రీన్, ఫేస్ పౌడర్లకు మృదుత్వాన్ని అందించి, ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు థాలేట్స్ రసాయనాన్ని వినియోగిస్తారు. ఇది ఇన్ఫెక్షన్లకు కారణమవ్వడంతో పాటు హార్మోన్ల పనితీరుపై ప్రతికూల ప్రభావాన్నీ చూపిస్తుంది.

✦. చర్మసంరక్షణ క్రీములూ, మాయిశ్చరైజర్ల తయారీలో ఫార్మాల్డిహైడ్ వినియోగం ఎక్కువ. ఇది మంచి బ్యాక్టీరియాను నియంత్రించి, రాషెస్, అలర్జీలు వచ్చేలా చేస్తుంది.

✦ చర్మసంరక్షణ క్రీములూ, మాయిశ్చరైజర్ల తయారీలో



ఫార్మాల్డిహైడ్

వినియోగం ఎక్కువ. ఇది మంచి బ్యాక్టీరియాను నియంత్రించి, రాషెస్, అలర్జీలు వచ్చేలా చేస్తుంది.

✦ చర్మ సంరక్షణ క్రీముల తయారీలో ఎక్కువగా వాడే మినరల్ నూనెల వల్ల చర్మరంధ్రాలు పూడుకుపోయి మచ్చలు, మొటిమలొస్తాయి. ముఖానికి రాసే క్రీములు, మాయిశ్చరైజర్లలో ఐసోప్రొపైల్ ఆల్కహాల్ వంటివి లేకుండా చూసుకోవాలి. లేదంటే చర్మాన్ని సంరక్షించే పొర దెబ్బతింటుంది. ❑

# చక్రాల కుర్చీ నుంచి కలెక్టర్ సీట్లోకి..



**కష్టాలు మన ఓర్పును, సహనాన్ని పరీక్షించడానికే వస్తాయేమో అనిపిస్తుంటుంది. మరి, ఇలాంటి అవరోధాల్ని ధైర్యంగా, చాకచక్యంగా ఎదుర్కొన్నప్పుడే జీవితాన్ని గెలవగలం అని తన విజయంతో నిరూపిస్తోంది. రాజస్థాన్‌కు చెందిన ఉమ్ముల్ ఖేర్. తన చదువుకు అడ్డుపడాలనుకున్న ఆర్థిక పరిస్థితుల్ని, లక్ష్యానికి అవరోధంగా మారిన ఆరోగ్య సమస్యల్ని జయించి మరీ తన జీవిత గమ్యాన్ని చేరుకుందామె. చిన్న తనం నుంచి ఐఎఎస్ చదవాలని కలలు కన్న ఉమ్ముల్.. తొలి ప్రయత్నంలోనే తన కలను నెరవేర్చుకోవడం విశేషం. తనకున్న అరుదైన ఆరోగ్య సమస్యను ఎదిరించి ఈ కలెక్టరమ్మ తన జీవితాన్ని గెలిచిన వైనం ఎంతోమంది మహిళలకు స్ఫూర్తిదాయకం!**

ఉమ్ముల్ సొంతూరు రాజస్థాన్.. కానీ ఢిల్లీలోని నిజాముద్దీన్ అనే మురికివాడలో పుట్టి పెరిగిందామె. ఆమె తల్లిదంనరడులిద్దరూ వీధి వర్తకులు. ఆమెకు చిన్న వయసు నుంచే ఎముక విరుపు వ్యాధి ఉంది. దాంతో ఆటలాడినా, ఏ మాత్రం బరువులెత్తినా శరీరంలోని ఎముకలు విరుపు వ్యాధి ఉంది. దాంతో ఆటలాడినా, ఏ మాత్రం బరువులెత్తినా శరీరంలోని ఎముకలు విరిగిపోయేవి. దీంతో తీవ్రమైన నొప్పితో విలవిల్లాడిపోయేదామె. ఈ క్రమంలోనే పలుమార్లు ఆమెకు శస్త్రచికిత్సలు కూడా జరిగాయి. వీటి కారణంగా ఒకానొక సమయంలో చక్రాల కుర్చీకే పరిమితమైన ఆమె.. ఆపై నెమ్మదిగా కోలుకుంది.

**చదువుల తల్లి !.....** ఇలా ఉమ్ముల్ అరుదైన ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నప్పటికీ.. చదువంటే ప్రాణం పెట్టేది. అలాగని కార్పొరేట్ స్కూళ్లలో చదివించే ఆర్థిక పరిస్థితి ఆమె తల్లిదండ్రులకు లేదు. దాంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుందామె. ఆపై తన టీచర్ సహాయంతో 9వ తరగతి కోసం ప్రైవేట్ స్కూల్ల్ చేరిన ఉమ్ముల్. పదో తరగతి పరీక్షల్లో మంచి మెరిట్ సంపాదించింది. ఓ వైపు పిల్లలకు ట్యూషన్లు చెబుతూనే.. ఆ వచ్చిన డబ్బుతో ఇంటర్మీడియట్ పూర్తిచేసింది. ఉమ్ముల్. ఇంటర్‌లో 91 శాతం మెరిట్ సంపాదించిన ఆమె.. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన గార్గి కాలేజీలో డిగ్రీ పూర్తిచేసింది. ఆపై జెఎన్‌యూలో 'అంతర్జాతీయ వ్యవహారాలు' సబ్జెక్టులో మాస్టర్స్ చేసిన ఆమెకు.. ఇదే విశ్వవిద్యాలయంలో 'జూనియర్ రీసెర్చ్ ఫెలో'గా అవకాశమొచ్చింది. ఇందులో భాగంగా నెలనెలా పాతిక వేల రూపాయలు స్టైపెండ్‌గా అందుకోవడంతో ఆమె ఆర్థిక కష్టాలు కాస్త గట్టెక్కాయి. ఇక 2014లో జపాన్ ఇంటర్నేషనల్ లీడర్‌షిప్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు ఎంపికైన ఆమె. ఈ ఘనత సాధించిన నాలుగో భారతీయురాలిగా కీర్తి గడించింది. టెనింగ్ పూర్తిచేసుకొని భారత్‌కి తిరిగొచ్చాక. జెఎన్‌యూలో పిహెచ్‌డి కోర్సుకు అప్లై చేసుకుంది ఉమ్ముల్. మరోవైపు యూపిఎస్సీ పరీక్షలకూ సన్నద్ధమవ్వాలనుకుంది.

**తొలి ప్రయత్నంలోనే ! ...**

పట్టుదల, కష్టపడేతత్వం ఉంటే ఎంత కఠినమైన లక్ష్యమైనా సునాయాసంగా చేరుకోవచ్చంటారు. ఇందుకు ఉమ్ముల్‌ని ప్రత్యక్ష ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఓ వైపు పిహెచ్‌డి చేస్తూనే.. మరోవైపు సివిల్స్‌కు ప్రిపరేషన్ ప్రారంభించిన ఆమె. గంటల తరబడి చదువుకు సమయం కేటాయించేది. రోజూ ఆయ సబ్జెక్టుల్లోని ప్రధానాంశాల్ని నోట్ చేసుకుంటూ.. మరుసటి రోజు వాటిని పునశ్చరణ చేసుకుంటూ.. ఇంకొన్ని అంశాల్ని నేర్చుకుంటూ.. ఇలా తన ప్రిపరేషన్ కొనసాగించిందామె. ఈ కృషే 2017లో యూపిఎస్సీ పరీక్షల్లో 420వ ర్యాంకు సాధించేలా చేసింది. ఇలా తొలి ప్రయత్నంలోనే ఐఎస్ కావాలన్న తన చిన్ననాటి కలను నెరవేర్చుకుంది కలెక్టరమ్మ. జీవితంలో ఎదగాలంటే చదువే ముఖ్యమనుకున్నా. అదే చదువుతో నా కుటుంబ ఆర్థిక స్థితిని చక్కదిద్దుతూనే ప్రజల జీవితాల్నీ మార్చాలని సంకల్పించుకున్నా.. ఐఎస్‌తో నా కల నెరవేరింది. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు సహజం. వాటినే తలుచుకుంటే అక్కడే ఆగిపోతాం. అదే వాటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకుంటే మనమేంటో నిరూపించుకోగలుగుతాం. అంటోన్న ఉమ్ముల్.. ప్రస్తుతం 'కేంద్ర ఆర్థిక శాఖ', ఇండియన్ రెవెన్యూ సర్వీస్'లో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. ఉమ్ముల్ స్ఫూర్తిదాయక వక్త కూడా! మహిళలు సంబంధించిన ప్రత్యేక సందర్భాల్లో ఆయా వేదికలపై ప్రసంగిస్తూ ఎంతో మందిలో ప్రేరణ కలిగిస్తోంది. ❑




# అందమైన దేశీయ కాటన్స్



చలి ప్రభావం తగ్గుతూ ఎండ ప్రతాపం చూపడానికి రెడీ అవుతున్నట్టుగా ఉంది ప్రస్తుత వాతావరణం. మనం కూడా అందుకు రెడీగా ఉండకతప్పదు. ఫాస్ట్ ఫ్యాషన్‌ను వదిలేసి మనవైన దేశీయ కాటన్ దుస్తులతో వార్డ్‌రోబ్‌ను సిద్దం చేసుకుంటే రాబోయే వేసవి రోజులను ఫ్యాషనబుల్‌గానూ హాయి హాయిగా, కులాసాగానూ గడిపేయచ్చు. మనవైన చేనేతలు కాటన్ అనగానే మనకు ముందుగా ఖాదీ గుర్తుకు వస్తుంది. ఖాదీ చీరలు, షర్ట్‌లే కాదు ఇండో వెస్ట్రన్ స్టైల్స్ కూడా ఇందులో వస్తున్నాయి. దీనితో పాటు నారాయణ్‌పేట్, ఇక్కత్, గద్వాల, వంటి చేనేతలు సంప్రదాయ వేడుకల సందర్భాల్లోనూ ధరించడానికి బాగుంటాయి.









# ములక్కాడల ఆవకూర



ములక్కాడ రుచే సూపర్ ! టొమాటో, వంకాయ, చిక్కుడు.. ఇలా దేనితో కలిపి వండినా అద్భుతమే. పప్పుచారుకి ప్రత్యేకత తెచ్చేస్తుంది. దోసకాయ కూర రుచి పెంచేస్తుంది. ములక్కాడలతో ఆవకూర రుచికరమో. తయారీ అంత సులువు. ఎలా చేయాలంటే.. ములక్కాడలను వేలెడంత ముక్కలుగా కోసి.. నీళ్లలో వేయాలి. బంగాళదుంపలు చెక్కు తీసి అంగుళమంత ముక్కలు కోసుకోవాలి. ఉల్లి, టొమాటో కూడా చిన్న ముక్కలుగా కట్ చేయాలి. కడాయిలో నూనె వేసి.. ఆవాలు, మినపప్పు, జీలకర్ర, వెల్లుల్లి, ఇంగువలు వేయాలి. అవి వేగాక.. ఉల్లి తరుగును దోరగా వేయించాలి. అందులో బంగాళదుంప, టొమాటో, ములక్కాడ ముక్కలు ఉప్పు, పసుపు, ధనియాల పొడి, మిరియాల పొడి, ఆవాల పొడి, అల్లం పచ్చిమిర్చి ముద్ద.. అన్నీ వేసి కలియ తిప్పి ఉడికించాలి. దగ్గరపడిన తర్వాత కొత్తిమీర తరుగు వేయాలి. దించే ముందు కాస్త నిమ్మరసం కూడా వేస్తే సరిపోతుంది. ఈ ములక్కాడల ఆవకూర రుచిగానూ ఉంటుంది. ఆరోగ్యానికీ మంచిది. ముఖ్యంగా మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. నచ్చితే. మీరూ ఒకసారి చేసి చూడండి. ❑

# పిల్లల్లో కండ్ల కలక

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**కంటి తెల్లగుడ్డు, కనురెప్పల** లోపలి భాగాన్ని కప్పి ఉంచే పల్చటి పొరని కంజెక్టయివా అంటారు. ఈ కంజెక్టయివాకి వచ్చే వాపునే కండ్లకలక అంటారు. దీన్నే కంజెక్టవైటిస్, పింక్ ఐ, మద్రాస్ ఐ అని అంటారు. ఇది ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా కాని ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అంటువ్యాధి. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 6 మిలియన్ల పిల్లలు కండ్ల కలకతో బాధపడుతున్నారని అంచనా. ఇది 5 మిలియన్ల పిల్లలు కండ్ల కలకతో బాధపడుతున్నారని అంచనా. ఇది 5 మిలియన్లపిల్లలు కండ్ల కలకతో బాధపడుతున్నారని అంచనా. ఇది 5 సంవత్సరాల లోపు పిల్లల్లో ముఖ్యంగా మగ పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**కారణాలు :** రోగి వయస్సు, కారణాల్ని బట్టి కండ్లకలక రెండు విధాలుగా వస్తుంది.

**న్యూబర్న్ కంజెక్టివైటిస్ :** ఇది చంటి పిల్లలు, సంవత్సరంలోపు పిల్లల్లో వచ్చే కండ్లకలక ఇది 3 రకాలుగా వస్తుంది.

**ఎ. కెమికల్ కంజెక్టివైటిస్ :** ఇది అరుదుగా వచ్చేస్తుంది. ఐనరడాప్స్ వాడిన కొన్ని గంటలకి కళ్ళ వాపు వచ్చి 2-4 రోజుల్లో అదే తగ్గిపోతుంది.

**బి.గోనోకాకల్ కంజెక్టివైటిస్ :** తల్లికి గనేరియా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు, కాన్పు సమయంలో జననేంద్రియ స్రావాల వల్ల పుట్టిన 2-5 రోజులు కళ్ళు ఎర్రబడి వాపుతో చిక్కటి స్రావంతో కన్పించి 1-2 వారాలకి తగ్గుతుంది.

**సి. ఇన్‌క్లూజన్ కంజెక్టివైటిస్ :** క్లామెడియా ట్రాకోమాటిస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల కళ్ళు ఎర్రబడి నీళ్ళు కారుతాయి. ఇది 5-14 రోజులకి తగ్గిపోతుంది.

**చైల్డ్‌హుడ్ కంజెక్టివైటిస్ :** ఇది స్కూల్‌కి పోయే పిల్లల్లో కన్పిస్తుంది. ఇది 3 రకాలుగా వస్తుంది.

**ఇన్ఫెక్షువస్ కంజెఇక్టవైటిస్ :** ఇది బాక్టీరియా మరియు వైరస్ వంటి పిల్లల్లో స్టఫలోకాకస్. స్ట్రెప్టోకాకస్, నౌసీరియా గోనోకాక్కై, క్లామిడియా, హీమోఫిలియ వంటి బాక్టీరియా ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చేదాన్ని బాక్టీరియల్ కంజెక్టివైటిస్ అంటారు. 13% మంది పిల్లల్లో ఎడినో వైరస్, హెర్పిస్, ఎంటరో వైరస్,ఇన్ఫెక్షన్స్ వల్ల, వచ్చే దాన్ని వైరల్ కంజెక్టివైటిస్ అంటారు. ఇది బ్రారికైటిస్, న్యూమోనియా చికెన్‌పాక్స్, కోవిడ్ ఎ, మీజల్స్, ఇన్‌ఫుయెంజా, మొలస్కామ్ కంటెజియమ్ వ్యాధుల వల్ల కూడా కంజెక్టివైటిస్ వస్తుంది.

**బి. అలెర్జిక్ కంజెక్టివైటిస్ :** దుమ్ము, ధూళి, పూల పుప్పొడి, సుగంధ ద్రవ్యాలు, గడ్డి, జంతువుల చెత్త, వెంట్రుకాలు, పక్షుల ఈకలు, హే ఫీవర్ మొదలైన వాటి వల్ల వచ్చే కండ్ల కలకనే అలెర్జిక్ కంజెక్టివైటిస్ అంటారు.

**సి. టాక్సిక్ లేదా ఇరిటెంట్ కంజెక్టివైటిస్ :** వాతావరణ కాలుష్యం, సిమ్మింగ్ పూల్స్‌లోని క్లోరిన్, కెమికల్ ఎఫెక్ట్ వల్ల పొగ, మంచు కమికల్స్, కాంటాక్ట్ లెన్స్ వాడేవారిలో, ఎక్కువ రోజులు ఐ నరడాప్స్, మందులు, నదులు, బావులు, మురికి గుంటలలో ఈత కొట్టడం వల్ల, సరిపడని ఇరిటెంట్స్ వల్ల వచ్చే దీన్ని ఇరిటెంట్ కంజెక్టివైటిస్ లేదా టాక్సిక్ లేదా కెమికల్ కంజెక్టివిఐటిస్ అంటారు. ❑

# ఎలా ఉండాలో చెప్పారా?

**ఎదిగే చిన్నారుల్ని అనుక్షణం కాపలా కాచుకోవాలంటే కష్టమే అలాగని వారి భద్రతను పట్టించుకోకుండానూ ఉండలేం. పిల్లలు ఇంటా, బయటా ఎలా ఉండాలో తెలియజేయాలి. ఆపదలు ముంచుకొచ్చినప్పుడు తమని తాము ఎలా రక్షించుకోవాలో చెప్పాలి. అదెలాగంటారా?**

◦. అమ్మ కొంగు చాటున పెరిగే చిన్నారులకు.. బయట విషయాల గురించి పెద్దగా తెలియకపోవచ్చు. అందరూ మనవాళ్లే అనుకుని ప్రమాదాల్లో పడొచ్చు. అందుకే, కొత్త వారితో ఎలా మెలగాలో నేర్పించాలి. తెలిసినవారే అయినా.. అసహజ ప్రవర్తనతో తమను ఇబ్బంది పెడుతుంటే దాచి పెట్టకూడదు అన్న విషయాన్ని ఆ చిన్న బుర్రలకు అర్థమయ్యేలా చెప్పాలి. అంతేకాదు, చిన్నారులపై దాడుల్ని అరికట్టాలంటే.. వారు మీతో ప్రతి విషయానీ పంచుకునే స్వేచ్ఛ ఇవ్వాలి. సమస్యలను చెప్పినప్పుడు ఒపిగ్గా విని.. ధైర ం చెప్పగలగాలి. అప్పుడే ఆపద ముంచుకొచ్చినప్పుడు మీకు చెబుతారు.

◦ ఒక్కోసారి అనుకోని ఆపదలు ఎదురుకావొచ్చు. ఇటాంటప్పుడు ఎక్కడ ఉన్నా.. తిరిగి ఇంటికి చేరుకునేలా వారికి కొన్ని సూచనలు చేయాలి. గుర్తులు చెప్పాలి. అంతేకాదు, స్కూలు నుంచి ప్రైవేట్ ఆటో, క్యాబుల్లో ప్రయాణించాల్సి వచ్చినప్పుడు.. ఇంటి రూటు జ్ఞాపకం ఉంచుకునేలా, దారి మారితే గుర్తించేలా చేయాలి. అత్యవర నంబర్లనూ మరిచిపోనివ్వొద్దు. వీలైతే వారి షర్ట్ కాలర్ వెనకాలో, ఖర్చీఫ్‌లోనో చిన్న ఎంబ్రాయిడరీతో ఫోన్‌నంబర్ కుట్టించండి. ఆపత్కాలంలో ఉపయోగపడుతుంది.



◦ పిల్లల పనులను ప్రతి క్షణం కనిపెట్టుకుని ఉండటం కష్టం కావొచ్చు. అలాగని వారికి ప్రాథమిక అవసరాలు, నియమాలు..తెలియకపోతే ఎలా? అందుకే సామాజిక పరిస్థితులూ అర్థమయ్యేలా చేయాలి. నలుగురిలో ఎలా నడుచుకోవాలో తెలియాలి. అంటే, రోడ్లు దాటడం, బస్సులు ఎక్కడం, దిగడం, పోస్టాఫీసుని వినియోగించుకోవడం, వస్తువుల కొనుగోలు వంటివన్నీ నేర్పించండి. భవిష్యత్తులో వారు స్వతంత్రంగా అన్ని పనులూ చేయగలుగుతారు. మంచి వ్యక్తిత్వమూ అలవడుతుంది. ❑

# అనంత జ్ఞానప్రదాత



**దత్తాత్రేయుని రూపం అపురూపమైంది.** అది సచ్చిదానంద రూపం. జడలు కట్టడం, పులిచర్మాన్ని ధరించటం వైరాగ్యం, తపస్సు, ధ్యానాలకు గుర్తు, భూమాతకు, ధర్మానికి ప్రతీక అయిన గోవు ఆయనను వెన్నంటే ఉంటుంది. అటే దత్తాత్రేయుడు ధర్మరక్షకుడని, గోరక్షకుడని తేటతెల్లమవుతుంది. వారి వెంట ఉండే నాలుగు శునాకాలు చతర్వేదాలకు నిదర్శనం.అలాగే స్వామి భస్మధారణ నిరాడంబరత్వానికి, అక్షమాల జప ప్రాధాన్యానికి చిహ్నాలు. అందుకే ఆ దివ్యమూర్తిని మన మహర్షులు, భక్తులు. సకల ధర్మాలూ అడుగంటిపోయి, ఏం చేయాలో తెలియని అయోమయ స్థితి ఆవరించిన కలియుగంలో దత్తాత్రేయుని ఆశ్రయించి శరణు వేడటమే కర్తవ్యమని గ్రహిస్తారు. పురాణ కథను అనుసరించి ఒకసారి చతుర్ముఖ బ్రహ్మ వేదాలను మర్చిపోతే దత్తాత్రేయుడే ఆయనకు వేదదానం చేశాడు. మరొకప్పుడు జంభాసురుడనే రాక్షసుడి బాధ నుంచి దేవతలను ఆ స్వామే రక్షించాడు. కార్త వీర్యార్జునుడు దత్తుడి కోసం తపస్సు చేసి వెయ్యి చేతులు, నిత్యయౌవనం వరాలుగా పొందాడు. అదే విధంగా ప్రహ్లాదుడికి ముని రూపంలో ప్రత్యక్షమై ఆత్మజ్ఞానాన్ని బోధించాడు. ఇలా అనంత కరుణాసముద్రడై భక్తులకు జ్ఞానం, ఆనందం ప్రసాదించిందే దత్తాత్రేయ అవతారం. అందుకే అన్నమయ్య కూడా తిరుమల కొండపై ఏడుకొండల స్వామిలో దత్తాత్రేయుని దర్శంచుకుని కీర్తనలతో స్తుతించాడు. దత్తాత్రేయుని రెండో అవతారం శ్రీనరసింహ సరస్వతి. అంబ అనే భక్తురాలికి కుమారుడిగా ఆవిర్భవించిన రూపమిది. ఆ మహానుభావుడి మూడో అవతారం మాణిక్‌ప్రభు. దత్తుడి మరో రెండు అవతారాలు అక్కల్‌కోట మహారాజు, శిరిడీ సాయిబాబా. ఈ రెండు అవతారాల నుంచే దత్తావతారులు అవధూత మార్గాన్ని అనుసరించటం ఆరంభమైంది. అవధూత అంటే శరీరం మీద ఆచ్ఛాదనతో సహా లౌకిక బంధాలన్నీ వదిలిన సన్యాసి. అందుకే వీరి తల్లిదండ్రుల వివరాలు, పుట్టిన తేదీ, ప్రదేశం తదితర వివరాలు అలభ్యం. ఇది దత్తాత్రేయస్వామి అవతార లీల. ❑

ఆధ్యాత్మికం

# పాత్రల్ని మెరిపిద్దామిలా..

**ఉదయాన్నే ఓ పక్క వంట, ఇంకోపక్క పిల్లలను రెడీ** చేస్తుంటాం. రెండూ ఏకకాలంలో చేయడంతో ఒక్కోసారి పాలు, అన్నం, కూరలు అడుగంటడం, మాడిపోవడం వంటివి తరచూ జరుగుతాయి. వీటిని మామూలుగా వదిలించాలంటే కష్టమే.కానీ ఈ చిట్కాలను ఉపయోగిస్తే సులభంగా కొత్తవాటిలా మెరిపించవచ్చు.

◦ పాత్రలో మాడు ఉన్నంత వరకు నీటిని నింపి, పావు కప్పు వెనిగర్ కలపాలి. తర్వాత స్టౌ మీద పెట్టి మీడియం మంటపై మరిగించాలి. ఇలా మరుగుతున్నప్పుడు పాత్రకు పట్టి ఉన్న ఆహారపదార్థాలు, మొడిమరకలు నెమ్మదిగా పాత్ర నుంచి వేరవుతాయి. తర్వాత స్క్రబ్బర్ లేదా పీచుతో శుభ్రం చేస్తే సులభంగా తొలగిపోతాయి.

◦ నిమ్మకాయలను ముక్కలుగా కోసి పాత్రని సగం నీటితో నింపి, మరిగించి పీచుతో శుభ్రం చేయాలి. నిమ్మలో ఉండే యాసిడ్ గుణాలు పాత్రకు అంటుకున్న మొండి మరకలు, వాసనను తొలగిస్తాయి.

◦ పాత్రలో నీటిని నింపి తగినంత బేకింగ్ సోడా వేసి పదినిమిషాలు మరిగించాలి. లేదా బేకింగ్ సోడాలో వెనిగర్‌ను కలిపి పేస్టులా తయారు చేసి, ఈ మిశ్రమంతో పాత్రలను శుభ్రపరిచినా మంచిదే.

◦. మాడు మరకలను వదిలించడానికి మరకలున్న పాత్రలో ఉల్లితొక్కలను నీటిలో వేసి పావుగంట వేడిచేయాలి. తర్వాత రోజూ ఉపయోగించే సబ్బుతో శుభ్రపరిస్తే సిరి. కొత్తవాటిలా మెరుస్తాయి. ❑



# రెండోటెస్ట్ తొలిరోజు చెలరేగిన జైస్వాల్



## 179 పరుగులతో జట్టును ఆదుకున్న యువ క్రికెటర్

### తొలిరోజు ఆరువికెట్ల నష్టానికి 336 పరుగులు

**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో భారత్ జట్టు ఢీకొన్న తొలిరోజు రెండో టెస్టుమ్యాచ్‌లో యువ క్రికెటర్ యశస్విజైస్వాల్ చెలరేగిపోయాడు. అద్భుతమైన సెంచరీ సాధించి జట్టుకు స్కోరు పెంచాడు. విశాఖ వేదికగా ప్రారంభం అయిన రెండో టెస్టులో మొత్తం బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. భారత్‌ను ఓపెనర్ జైస్వాల్ ఆదుకున్నాడు. ఇతర బ్యాటర్లు త్వరగానే ఔట్ అవుతున్నా నిలబడి జట్టుస్కోరును 300 దాటించాడు. ఇతర బ్యాటర్లు కనీసం 35 పరుగులు కూడా చేయలేకపోయినా 22 ఏళ్ల జైస్వాల్ ఇదే పిచ్‌పై 179 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. తొలిరోజు ఆటముగిసే సరికి భారత్ ఆరువికెట్ల నష్టానికి 336 పరుగులుచేసింది. ఈమ్యాచ్ కోసం భారత్ తుదిజట్టులో మూడు మార్పులతో బరిలోకి దిగింది. కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, మహమ్మద్ సిరాజ్‌స్థానాల్లో రజత్‌పటీదార్, ముకేష్‌కుమార్, కుల్దీప్ యాదవ్‌లు సైతం జట్టులోకి వచ్చారు. ఓపెనర్లు రాణించడంతో డ్రింక్స్ సమయానికి భారత్ 40/0తో నిలిచింది. ఆ తర్వాత వెంటనే రోహిత్‌శర్మ 14 పరుగులకే ఔట్ అయ్యాడు. ఇతర బ్యాటర్లు సైతం ఇన్నింగ్స్‌ను షురూచేసినా భారీ స్కోర్లు చేయలేకపోయారు. శుభమన్‌గిల్ 34, శ్రేయస్ అయ్యర్ 27, రజత్‌పటీదార్ 32, అక్షర్‌పటేల్ 27, శ్రీకర్‌భరత్ 17పరుగులుచేసి త్వరత్వరగా ఔట్ అయిపోయారు. భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. ఇతర బ్యాటర్లు విఫలం అవుతున్నా యశస్వి మాత్రం బాధ్యతాయుతంగా బ్యాటింగ్‌చేసాడు. 151 బంతుల్లోనే మూడంకెల స్కోరుచేసిన జైస్వాల్ చివరకు అదేజోరు కొనసాగించాడు. మొత్తంగా తొలిరోజు మొత్తం ఈ యంగ్‌ప్లేయర్ క్రీజులోనే ఉన్నాడు.

257 బంతులు ఎదుర్కొని సుమారు 70కిపైగా స్ట్రైక్‌రేటుతో 179 పరుగులుచేసాడు. తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆరువికెట్ల నష్టానికి భారత్ 336 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్‌తోపాటు రవిచంద్రన్ అశ్విన్ ఐదు పరుగులతోక్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్‌బషీర్ రెండు, రెహాన్ అహ్మద్ రెండు జేమ్స్ ఆండర్సన్ ఒకటి, టామ్ హర్ట్లీ ఒక వికెట్‌తీసారు.



## అండర్19లో టీమిండియా క్రికెటర్ల జోరు!

**బ్లూఫోంటీన్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్ టీమ్‌లో భారత్ ఆటగాళ్లు జోరు చూపిస్తున్నారు. మెగా టోర్నీలో ఇప్పటివరకూ అజేయంగా కొనసాగుతున్న భారత్‌నేపాల్‌తో శుక్రవారం జరిగిన సూపర్‌సిక్స్ మ్యాచ్‌లో కూడా చెలరేగింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ కెప్టెన్ ఉదయ్ సహారన్ 100, సచిన్‌దాస్ 116 సెంచరీలతో కదం తొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 297 పరుగులుచేసింది. భారత ఇన్నింగ్స్‌లో ఆదర్శసింగ్ 21, అర్షిన్‌కులకర్ణి 18, ప్రియాన్ష మోలియా 19 పరుగులుచేసి ఔట్‌కాగా ఈ టోర్నీలో రెండు సెంచరీలు ఒకఅర్థసెంచరీచేసి లీడింగ్‌రన్ స్కోరర్‌గా కొనసాగుతున్న చిచ్చరపిడుగు ముషీర్‌ఖాన్ తొమ్మిది పరుగులతో అజేయంగా నిలిచాడు. నేపాల్ బౌలర్లలో గుల్షన్‌షా మూడు వికెట్లు తీయగా ఆకాశ్‌చాంద్ ఒక వికెట్‌తీసాడు. ఈమ్యాచ్‌లోగెలిస్తే యువభారత్ దర్జాగా సెమీస్‌కు చేరుతుంది. మరో రెండు సూపర్‌సిక్స్ మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఆస్ట్రేలియా వెస్టిండీస్‌జట్లు తలపడుతున్నాయి. శ్రీలంకతో జరుగుతునన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 232 పరుగులుచేసింది. ప్రిటోరియస్ 71, రీలే నార్టన్ 41 నాటౌట్‌గా రాణించారు. లంక బౌలర్లలో విశ్వలాహిరు, తిరుపతి, వడుగే తలోరెండు వికెట్లు తీసారు. విండీస్‌తో జరుగుతున్న మరో సూపర్‌సిక్స్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 227 పరుగులుచేసింది. సామ్ కొన్‌స్టాస్ 108తో కదం తొక్కాడు. విండీస్ బౌలర్లలో ఎడ్వర్డ్స్ 3, థోర్న్ రెండు వికెట్లుతీసారు.



## ఇద్దరు దిగ్గజ ఫుట్‌బాలర్ల జట్లమధ్య ఫ్రెండ్లీ మ్యాచ్

**రియాద్:** ఫుట్‌బాల్‌లో ఇద్దరుదిగ్గజాలు ప్రాతినిధ్యం వహిస్తున్న క్లబ్‌లమధ్య నిన్న ఫ్రెండ్లీమ్యాచ్ జరిగింది. రియాద్‌లోజరిగిన ఈమ్యాచ్‌లో అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ, పోర్చుగల్ ఐకాన్ క్రిస్టియానో రొనాల్డోప్రాతినిధ్యం వహిస్తున్న ఇంటర్‌మయామీ(అమెరికా) అల్‌నస్రన్(సౌదీ అరేబియా) జట్లు పోటీపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రొనాల్డోజట్టు ఆల్‌నస్ర్ మెస్సీ జట్టు ఇంటర్ మయామీపై 6-0 గోల్స్‌తేడాతో విజయం సాధించింది. గాయం కారణంగా క్రిస్టియానో రొనాల్డో ఈమ్యాచ్ మొత్తంలో పాల్గొనలేదు. మెస్సీ మాత్రం కాసేపు అభిమానులను అలరించాడు. సమయపరిమితి నిబంధన కారణంగా మెస్సీగేమ్ చివరిలో కొద్దినిమిషాలు మైదానంలో కనిపించాడు.

రొనాలోనడమెస్సీ ఆడకపోయినా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫుట్‌బాల్‌ఫ్యాన్స్ ఈమ్యాచ్‌ను ఎంతో ఆసక్తితో తిలకించారు. రొనాల్డో స్టాండ్స్‌లో కూర్చుని మ్యాచ్‌వీక్షించాడు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో రొనాల్డో మెస్సీ ముఖాల్లోని హావభావాలకు సంబంధించిన విడియోలు ఫోటోలు నెట్‌లో హల్‌చల్‌చేసాయి. ఈమ్యాచ్‌లో అల్‌నస్ర్ ఆటగాడు బ్రెజిల్‌కు చెందిన టలిస్క హ్యాట్రిక్‌గోల్స్ సాధించగా టెల్లెస్ ఆక్టేవియో, లాపోర్టే తలో గోల్ కొట్టారు.

## ఒలింపిక్స్ టార్చ్‌బేరర్‌గా అభినవ్‌బింద్రా



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్‌లో బంగారు పతకంతో చరిత్రసృష్టించిన షూటర్ అభినవ్‌బింద్రాకు అరుదైన గౌరవం దక్కింది. ఈఏడాది పారిస్ విశ్వ క్రీడల్లో బింద్రా భారత టార్చ్ బేరర్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం అథ్లెట్స్ కమిషన్ ఆఫ్‌ది ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ సభ్యుడిగా ఉన్న బింద్రా ఒలింపిక్‌జ్యోతిని వెలిగించనున్నాడు. ఈ గౌరవం దక్కడంతో ఈ మాజీ షూటర్ పట్టలేనంత సంతోషంలో ఉన్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో టార్చ్ బేరర్‌గా ఎంపికయినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఒలింపిక్ జ్యోతి శాంతి పట్టుదలకు ప్రతీక. ఈ కాగడా మనందరి ఐక్యత, కలలకు ప్రతిరూపంగా ఉంటుంది.

ఈ గౌరవం నిజంగా చాలా గొప్పది అని బింద్రా తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై పోస్టుపెట్టాడు. ఈజ్యోతిని ఒలింపియాలో మొదట వెలిగిసానతరు. తర్వాత ఆదేశంలో ముగిసాక ఆజ్యోతిని సముద్ర మార్గం గుండా పెద్ద ఓడలో ఫ్రాన్స్‌కు తరలిసానతరు. ఏప్రిల్ 16 నుంచి జులై 26 వరకూ ఒలింపిక్ టార్చ్ రిలే జరగనుంది. ఈ రిలేలో బింద్రా ఒలింపిక్ కాగడానున వెలిగించనున్నాడు. 68 రోజులపాటు జరిగే ఈ రిలే వివిధ దేశాలకు చెందిన పదివేలమంది అథ్లెట్లు పాల్గొంటారు. 2018 బీజింగ్ ఒలింపిక్స్‌లో బింద్రా రికార్డుసాధించాడు. 10 మీటర్లఎయిర్‌పిస్టల్ విభాగంలో స్వర్ణపతకంతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు. వెండిపతకంతో రాజ్యవర్ధన్‌సింగ్‌రాతోడ్ నెలకొల్పిన రికార్డునుబ్రేక్‌చేసాడు. జులై 26వ తేదీన పారిస్‌లో ఒలింపిక్స్ షురూ అవుతున్నాయి. ఆగస్టు 11వ తేదీ ఈ మెగా టోర్నీ ముగుస్తుంది.

## ఆమూడు టెస్టులకూ కోహ్లీ అనుమానమే!



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు వ్యక్తిగత కారణాలతో దూరమైన టీమిండియా స్టార్ బానయటర్ విరాట్‌కోహ్లీ మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడా అన్నది సందేహంగానే ఉంది. కోహ్లీప్రస్తుతం భారత్‌లో లేదని,చివరి మూడు టెస్టుల్లో ఆడేది అనుమానమేనని ఫ్యాన్స్ చెపుతున్నారు. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో ఓటమి, మరోవైపు గాయాల బెడద టీమిండియాను కలవర పెడుతున్నాయి. ఇప్పటికే కెఎల్‌రాహుల్, జడేజాలు జట్టుకు దూరం అయ్యారు. కోహ్లీ మిగతా మ్యాచ్‌లకు అందుబాటులోకి రాకపోతే టీమిండియాకు పెద్ద లోటే. తొలిరెండు టెస్టులకు గాయం వల్లఎంపికకాని షమీ ఎప్పుడూ అందుబాటులోకి వచ్చేదీ తెలియడంలేదు. మిగిలిన సిరీస్‌కోసం జడేజా తిరిగి జట్టులోకి రావడం కూడా అనుమానమే అని అంటున్నారు. ఇంగ్లండ్‌తో రెండో టెస్టు విశాఖలోనరపారంభం అయింది. తుదిజట్టులో సర్ఫరాజ్‌కు అవకాశం దక్కలేదు. రజత్‌పటీదార్ అరంగేట్రంచేసాడు. యశస్వి సెంచరీతో ఆకట్టుకున్నాడు. తొలిటెస్టులో ఓటమి పాలయిన టీమిండియా సిరీస్‌లో వెనకబడి పోకుండా ఉండాలంటే ఈ టెస్టులో గెలిచి తీరాలి.

## వాణిజ్యం

## ఈక్విటీల్లో ఒక్కనెలలోనే 3.01 బిలియన్ డాలర్లు విత్‌డ్రా

**ముంబై, , ఫిబ్రవరి 2:** స్టాక్ మార్కెట్లలో జనవరి నెలలోనే 301 కోట్ల డాలర్ల ఈక్విటీ వాటాలను విక్రయించడం వల్ల మార్కెట్లలో ఒత్తిడిపెరిగింది. ఇన్వెస్టర్లు జాగ్రత్తగా ట్రేడింగ్ చేస్తూ లాభాల స్వీకరణకే మొగ్గుచూపిస్తున్నారు. మొత్తంగా చూస్తే ఇన్వెస్టర్లు 2023లో 21.4 బిలియన్ డాలర్ల విలువైన వాటాలకు పెట్టుబడులు పెట్టారు. గడచిన మూడేళ్లలో అత్యంత ఎక్కువ మొత్తం ఈక్విటీ మార్కెట్లలోకి వచ్చింది. దీన్నిబట్టి చూస్తే 40శాతం విదేశీ పెట్టుబడులు చివరి రెండునెలల్లోనే వచ్చినట్లు తెలుస్తోంది. బెంచ్‌మార్క్ సెన్సెక్స్ కూడా 19శాతానికిపైగా లాభాలబాటన పడింది. వరుసగా ఎనిమిదో సారి మార్కెట్లు భారీ ఎతున లాభాలు చవిచూసాయి. చైనాకు విదేశీ నిధుల రాక తగ్గడం ఆ ప్రభావం కాస్తా భారత్ మార్కెట్లకు వరంగా మారడంతోజనవరిలో పెట్టుబడులు కొన్ని విత్‌డ్రా అయినా ఏడాది మొత్తంగా చూసుకుంటే విదేశీ పెట్టుబడులు భారీగా సమకూరాయి. విదేశీ ఇన్వె స్టర్లు ఒక్క జనవరి నెలలో మాత్ర మే అమ్మకాలు జరిపారు. ఎందుకంటే అమెరికా ట్రెజరీ రాబడులు పెరుగుతున్నాయి. అందు లోనూ యుఎస్ ఫెడ్ రిజర్వు మార్చిలో వడ్డీరేట్ల కోత ఉండవచ్చన్న అంచనా లతో పెట్టుబడులన్నింటినీ ఇతర విభాగాలకు మళ్లించారు. వీటికితోడు భౌగోళిక ఉద్రిక్తతలు కూడా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ట్రేడింగ్ జరిపేందుకు కారణం అవు తున్నాయి. డిసెంబరులో కొంత మేర పెట్టుబడులు తగ్గినా విదేశీ ఇన్వెస్టర్లు 66,135 కోట్లవరకూ పెట్టుబడులు ఏడాది మొత్తంగా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టడంతో కొంతమేర రికవరీ అయింది. సంస్థాగత విదేశీ ఇన్వెస్టర్లు 25,744 కోట్లరూపాయలు జనవరిలో విత్‌డ్రా చేసారు. ఒక ఏడాదిలో ఇంత పెద్దభారీ మొత్తం విత్‌డ్రాచేయడం ఇదే మొదటి సారని జాతీయ సెక్యూరిటీ డిపాజిటరీ నివేదికలు చెపుతున్నాయి. విదేశీ ఇన్వెస్ట ర్లు గడచిన రెండేళ్లుగా ఒక్క జనవరిలో నే పెట్టుబడులను విత్‌డ్రా చేస్తున్నారు. ఎఫ్‌పిఐలు 28,252 కోట్ల రూపాయల వరకూ గత ఏడాది జనవరిలో విత్‌డ్రా చేసారు. అదే ధోరణి 2022లో కూడా కొనసాగింది. ఆ ఏడాది 33,303 కోట్లు ఈక్విటీ మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసా రు. ఇతరవర్ధమాన మార్కెట్లతో పోలిస్తే భారత్‌లోనే జనవరిలో ఎక్కువ పెట్టు బడులను విత్‌డ్రా చేసుకున్నారు. ఒక్కనెలలోనే 3.14 బిలియన్ డాలర్లవరకూ విత్‌డ్రా అయినట్లు మార్కెట్ నిపుణులు అంచనావేసారు. వాస్తవానికి భారత్‌కు విదేశీపోర్టుఫోలియో పెట్టుబడులు భారీమొత్తంలో వస్తుంటాయి. థాయిలాండ్, ఫిలిప్పైన్స్, ఇండోనేసియా, మలేసియా, వియత్నాం దేశాల్లో విదేశీ ఇన్వె స్టర్లు ఎక్కువశాతంవాటాలు విక్రయిస్తుంటారు. కరెన్సీమార్కెట్లలో ఎఫ్‌పిఐలు ఎక్కువ విక్రయిస్తున్నారు. ఆటోమొబైల్, ఆటో విడిభాగాలు, మీడియా వినోదరంగం, ఐటి రంగాల్లోనే ఎక్కువ విత్‌డ్రాచేసుకుంటున్నారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 440 పాయింట్లు పెరిగి 72,085 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 156పాయింట్లు పెరిగి 21,853 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్‌ఇ 30 ఇండెక్స్‌లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐఎన్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐసిఐసిఐ బాంకు,మారుతి సుజుకి, టైటాన్ కంపెనీ, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అలాగే వాహనాల ధరలను కూడా పెంచింది. టాటా మోటార్స్ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో నికరలాభం, ఆదా యంలో బలమైన వృద్ధిని చూసే అవకాశం ఉండడంతో టాటా మోటార్స్ షేర్లు పెరిగాయి. అక్టోబరు-డిసెంబరు కాలానికి ఎంఫాసిస్ ఏకీకృత నికర లాభం రూ.373.6 కోట్ల రూపాయలుగా నమోదు చేసింది. బలహీనమై ఆపరేటింగ్ నంబర్ల కారణంగా గత త్రైమాసికంతో పోలిస్తే 4.7శాతం పడిపోయింది. ఈ త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం వరుసగా 1.9శాతం పెరిగి 3,338 కోట్ల రూపాయలకు చేరుకుంది. పేటిఎం షేర్లు శుక్రవారం కూడా భారీగా పడిపోయాయి.




స్టాక్ 20శాతం పడిపోయి లోయర్ సర్క్యూట్‌కు చేరింది. జెఎస్‌డబ్ల్యూ, విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్ ఫార్మా, డాలర్, ట్రెజరీ దిగుబడులు తిరోగమించడంతో శుక్రవారం బంగారం ధరలు పెరిగాయి. స్పాట్ బంగారం 0.1 శాతం పెరిగి ఔన్స్‌కు 2,056కి చేరుకుంది. బులియన్ ఈ వారంలో ఇప్పటి వరకు దాదాపు రెండు శాతం పెరిగింది.

## కేంద్రానికి ఆర్‌బిఐ రూ.87వేల కోట్ల డివిడెండ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** కేంద్ర ప్రభుత్వానికి యేటా భారీ డివిడెండ్ చెల్లించేందుకు ఆర్‌బిఐ బ్యాంకు ఆఫ్ ఇండియా ముందుకొస్తునే ఉంటుంది. తమ వద్ద ఉన్న మిగులు నిధుల నుంచి రూ.87,416 కోట్లు డివిడెండ్‌గా చెల్లించేందుకు ఆర్‌బిఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ బృందం గతేడాది మే నెలలో ఆమోదం తెలిపింది. 2022తో పోలిస్తే ఈ మొత్తం మూడింతలు అధికం కావడం విశేషం. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ ఆర్‌బిఐ, ప్రభుత్వ ఫైనాన్షియల్ సంస్థలనుంచి రూ.1.02 లక్షల కోట్ల డివిడెండ్ రానుందని బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రూ.1.04 లక్షల కోట్ల డివిడెండ్ ఆదా యాన్ని ప్రభుత్వం పొందే అవకాశం ఉంది. ఇది కిందటేడాది బడ్జెట్‌లో వేసిన అంచనా రూ.48వేల కోట్ల కంటే చాలాఎక్కువ. సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ (సిపిఎస్‌ఇ)ల నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.43 వేల కోట్ల డివిడెండ్ ఆదాయం వస్తుందని బడ్జెట్ అంచనా వేసింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ, ప్రభుత్వ ఫైనాన్షియల్ సంస్థల నుంచి రూ.39,961 కోట్ల డివిడెండ్‌ను కేంద్రం అందుకుంది. మొత్తంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్‌బిఐ, ప్రభుత్వ బ్యాంకులు, ఇతర గవర్నమెంట్ కంపెనీల నుంచి కేంద్రానికి రూ.1,54,407 కోట్ల డివిడెండ్ ఆదాయం రాబో తుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25లో ఈ మొత్తం డివిడెండ్ రూ.1.50 లక్షల కోట్లు అందుతుందని తెలిసింది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.